PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 45 సంచిక : 2 | విజయవాడ, శనివారం 2 ఆగస్టు 2025 | 10 + 8 పేజీలు వెల : 5. 50

Vol No | Vijayawada, Saturday 2 August 2025 | Rs

బదిలీలు కోరుతూ 18న ధర్నా

- డిగ్రీ కళాశాల అధ్యాపకుల జెఎసి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో అధ్యాపకులకు బదిలీలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 18న ధర్నా చేపట్టాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుల జెఎసి పిలుపునిచ్చింది. ఈ మేరకు జెఎసి నాయకులు ఎం శ్యామ్‌బాబు, (జిసిటిఎ ఎపి ప్రధాన కార్యదర్శి), ఎం శ్రీనివాసరెడ్డి (జిసిజిటిఎ ఎపి ప్రధాన కార్యదర్శి) శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అన్ని ప్రభుత్వ విభాగాల్లో బదిలీల ప్రక్రియ జరిగిందని, తమకు మాత్రం నిర్వహించలేదని పేర్కొన్నారు. బదిలీలు లేకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా అధ్యాపకులందరూ తీవ్రమైన ఆందోళనలో ఉన్నారని వెల్లడించారు. గత ప్రభుత్వం ఎయిడెడ్ అధ్యాపకులను ప్రభుత్వ కళాశాలల్లోని లెక్చరర్ల పోస్టుల్లో నియమించారని తెలిపారు. వీరిని తిరిగి ఎయిడెడ్ కళాశాలలకు పంపించకపోవడంతో ప్రభుత్వ అధ్యాపకులకు తీరని నష్టంగా ఉందని పేర్కొన్నారు. డిగ్రీ కళాశాల అధ్యాపకులను 26 రాష్ట్రాల్లో అసిస్టెంట్, అసోసియేట్, ప్రొఫెసర్ అనే హోదాల్లో పిలుస్తున్నారని, రాష్ట్రంలో కూడా ఈ హోదాలు ఇవ్వాలని కోరారు. ఈ సమస్యలు పరిష్కారం కోసం ఆందోళనలకు పిలుపునిచ్చామని వెల్లడించారు. ఈ నెల 7న కళాశాలల్లో నల్ల బ్యాడ్జీలు ధరించాలని, 11న భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమాలు జరపాలని పిలుపునిచ్చారు. ఈ నెల 18న విజయవాడలోని అలంకార్ సెంటర్‌లోని ధర్నాచౌక్‌లో ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు.

నేటినుండి గ్రామీణ విలేకర్లకు పునశ్చరణ తరగతులు

- ప్రెస్ అకాడమీ చైర్మన్ సురేష్ కుమార్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గుంటూరు జిల్లా గ్రామీణ విలేకర్లకు నేటి నుంచి రెండు రోజుల పాటు పునశ్చరణ తరగతులను సి.ఆర్ మీడియా అకాడమీ నిర్వహించనున్నట్లు చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ తెలిపారు. ఈ పునశ్చరణ తరగతులు తెనాలిలోని రామకృష్ణ కవి కళాక్షేత్రంలో జరుగుతాయని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రెండు రోజుల పునశ్చరణ తరగతుల్లో మొదటి రోజు 'సోషల్ మీఇయా యుగంలో మీడియా పాత్ర', 'జర్నలిజంలో నైతిక నిష్ట', 'మీడియాలో నూతన ధోరణులు' అనే అంశంపైన, రెండవ రోజు 'విలేకరుల నుంచి డెస్క్ ఏం కోరుకుంటుంది', 'గ్రామీణ వార్తలు, కథనాలు', 'పత్రికా భాషలో మెళకువలు', 'స్మార్ట్ రిపోర్టింగ్' అనే అంశాలపై సీనియర్ జర్నలిస్టులు శిక్షణ ఇస్తారని సురేష్ కుమార్ తెలియజేశారు.

రిమాండ్‌పై మార్గదర్శకాలు మార్పు

ప్రజాశక్తి-అమరావతి

యాంత్రిక రిమాండ్ ఉత్తర్వులు జారీ చేయరాదంటూ మెజిస్ట్రేట్లకు హైకోర్టు జారీచేసిన మార్గదర్శకాలను మార్పు చేసింది. మార్గదర్శకాలను నిర్దేశిస్తూ గత నెల 5న జారీ చేసిన సర్క్యులర్‌లోని కొన్ని విషయాలను సవరిస్తూ రిజిస్ట్రార్ జ్యుడీషియల్ తాజాగా సర్క్యులర్ జారీ చేశారు. గత సర్క్యులర్‌లో అన్ని కేసుల స్థానంలో సోషల్ మీడియా పోస్టులు, కామెంట్లపై ఏడేళ్ల కన్నా తక్కువ శిక్ష పడే కేసుల్లో సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ అమలు చేయాలని పేర్కొంది. ఏడేళ్లలోపు శిక్షపడే కేసుల్లో అర్నేష్ కుమార్, ఇమ్రాన్ ప్రతాప్ గాది కేసుల్లో సుప్రీంకోర్టు మార్గదర్శకాలను అమలు చేయాలంది. ఇప్పుడు దానిని సవరించి, కేవలం సోషల్ మీడియా పోస్టులు, కామెంట్లే కాకుండా ఏడేళ్ల కన్నా తక్కువ శిక్ష పడే అన్ని కేసుల్లోనూ ఆ మార్గదర్శకాలు అమలు చేయాలని స్పష్టం చేసింది. ఒకవేళ అమలు చేయని పక్షంలో కోర్టు ధిక్కరణ చర్యలు ఉంటాయన్న అంశాన్ని తొలగించి శాఖాపరమైన చర్యలు తప్పవని సవరించింది.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

గతం కంటే రెండింతలు అదనంగా సంక్షేమం

- 'అన్నదాతా సుఖీభవ'లో పార్టీ యంత్రాంగం పాల్గొనాలి
- టిడిపి నేతలతో సిఎం చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం కంటే అదనంగా రెండింతలు అందిస్తున్నామని టిడిపి అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, పార్టీ పార్లమెంటు అధ్యక్షులు, జోనల్ కో-ఆర్డినేటర్లు, రైతు సంఘం నేతలు తదితరులతో శుక్రవారం ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. శనివారం ప్రారంభించనున్న అన్నదాతా సుఖీభవ పథకం, సుపరిపాలనలో తొలి అడుగు వంటి అంశాలపై పార్టీ యంత్రాంగానికి దిశానిర్దేశం చేశారు. సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల సంఖ్య పెరిగిందని చెప్పారు. ఆర్థిక చేయూతను పెంచామని తెలిపారు. ఈ నెలలోనే సూపర్ సిక్స్‌లోని రెండు హామీలు నెరవేరుస్తునామని చెప్పారు. శనివారం అన్నదాతా సుఖీభవ, 15న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అమలు చేయనున్నామని తెలిపారు. అన్నదాతా సుఖీభవలో తొలివిడతగా రూ.7 వేలు రైతుల ఖాతాల్లో జమచేస్తామన్నారు. అర్హుల పేర్లు లబ్ధిదారుల జాబితాలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఇప్పటికే ఎమ్మెల్యేలతో సమీక్షలు చేపడుతున్నామని చెప్పారు. అర్హుల పేర్లు లబ్ధిదారుల జాబితాలో లేకపోతే 155251 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. రైతులకు మేలు చేకూర్చే ఈ పథకంలో పార్టీ యంత్రాంగం మొత్తం పాల్గొని, ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను, లబ్ధిని వివరించాలని అన్నారు. రైతుల కోసం ప్రవేశపెట్టిన పథకాలను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, అరకొర సంక్షేమం చేసిందని విమర్శించారు. పంటల బీమాకు ప్రీమియం చెల్లించకుండా గుండు సున్నా చుట్టిందని కేంద్రమే స్పష్టంగా తెలిపిందని విమర్శించారు. ఇలాంటి అంశాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని చెప్పారు. ఏ కష్టమొచ్చినా ప్రభుత్వం ఉందనే భరోసా రైతుల్లో నింపాలని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి సమానంగా నడుపుతూ పాలన చేస్తున్నామని చెప్పారు. అయినా కొందరు ఓర్చుకోలేకపోతున్నారని తెలిపారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని విమర్శించారు. ఇప్పుడు ఇంకా కుట్రలు పన్నుతూనే ఉన్నారని, వీటిని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు జరిగిన తప్పులను మళ్లీ చేయకూడదని సూచించారు. పార్టీలో పనిచేసిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందని, ఎవరెవరు ఏం చేస్తున్నారనేది నిరంతరం ట్రాక్ చేస్తూనే ఉన్నామని తెలిపారు. పనిచేసిన వారికి నామినేటెడ్ పదవులు ఇస్తున్నామని చెప్పారు. పెట్టుబడుల సాధన, రాష్ట్రాభివృద్ధిలో సహకారం కోసం సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులతో చర్చించామని చెప్పారు. రైతన్నకు అండగా చంద్రన్న అనే విధంగా అన్నదాతా సుఖీభవ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తామని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తెలిపారు.

కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గం పరిధి గూడెంచెరువు గ్రామంలో నిర్వహించిన పేదల సేవలో ప్రజావేదిక కార్యక్రమానికి ఆటోలో వెళ్తున్న చంద్రబాబునాయుడు

జాతీయ జూ. మహిళల హాకీ పోటీలు ప్రారంభం

12 రోజులపాటు కాకినాడలో నిర్వహణ

ప్రజాశక్తి - కాకినాడ

జాతీయ జూనియర్ మహిళల 15వ హాకీ ఛాంపియన్ షిప్ - 2025 పోటీలు కాకినాడలో శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన 18 జట్లు ఈ టోర్నీలో తలపడున్నాయి. 12 రోజుల పాటు ఈ పోటీలు జరగనున్నాయి. ఎ, బి, సి డివిజన్లుగా జట్లు పోటీపడున్నాయి. ఆంధ్రప్రదేశ్ జట్టు డివిజన్ ఎ నుంచి, తెలంగాణ జట్టు డివిజన్ సి నుంచి తలపడనున్నాయి. తొలిరోజు జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్ జట్లు పోటీ పడ్డాయి. ఈ పోటీలకు కాకినాడ కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి, ఎస్‌పి జి.బిందుమాధవ్, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, ఎమ్మెల్యేలు నిమ్మకాయల చిన్నరాజప్ప, పంతం నానాజీ, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. తొలుత క్రీడా మైదానంలో ధ్యాన్ చంద్ విగ్రహానికి ముఖ్యఅతిథులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని కలెక్టర్, హాకీ ఇండియా పతాకాన్ని హాకీ ట్రిపుల్ ఒలింపియన్ ఆశంత్ర లాక్ర, రాష్ట్ర పతాకాన్ని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఆవిష్కరించారు. కలెక్టర్ షాన్ మోహన్ సగిలి మాట్లాడుతూ...క్రీడాస్ఫూర్తితో పోటీలను విజయవంతం చేయాలని క్రీడాకారులను కోరారు. ఈ కార్యక్రమంలో జెసి రాహుల్‌మీనా, అడిషనల్ ఎస్‌పి మానిష్ పాటిల్‌దేవరాజ్, ధ్యాన్ చంద్ అవార్డు గ్రహీత సత్య గీత, హాకీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు బి.చాణక్య రాజు తదితరులు పాల్గొన్నారు.

తలపడుతున్న క్రీడాకారులు

డిఎస్‌సి ఫైనల్ 'కీ' విడుదల

- అభ్యంతరాలకు నో ఛాన్స్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం నిర్వహించిన మెగా డిఎస్‌సి ఫైనల్ 'కీ' శుక్రవారం విడుదలైంది. https://apdsc.apcfss.in వెబ్‌సైట్‌లో కీని అందుబాటులో ఉంచామని మెగా డిఎస్‌సి కన్వీనర్-2025 ఎంవి కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 6 నుంచి జులై 2వ తేదీ వరకు 89 విభాగాల్లో పరీక్షలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.

పరీక్షల ప్రాథమిక 'కీ'ని విడుదల చేసిన తర్వాత అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ ద్వారా అభ్యంతరాలు స్వీకరించామని వెల్లడించారు. విషయ నిపుణుల బృందం ఈ అభ్యంతరాలను క్షుణ్ణంగా పరిశీలించి ఫైనల్ 'కీ' రూపొందించిందని పేర్కొన్నారు. తుది 'కీ'పై ఎటువంటి అభ్యంతరాలూ స్వీకరించబడవని వెల్లడించారు .

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు మార్గదర్శకాలు విడుదల

రాష్ట్రంలో ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు-2025 ఎంపిక చేసేందుకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయ్‌రామరాజు శుక్రవారం మార్గదర్శకాలు విడుదల చేశారు. మూడు విభాగాల్లో అవార్డులను ఎంపిక చేయాలని ప్రాంతీయ, జిల్లా విద్యాశాఖ అధికారులకు, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్లకు ఆదేశాలు జారీ చేశారు. మూడు విభాగాల్లో అవార్డులు ఉంటాయని తెలిపారు. ఉపాధ్యాయులు సొంతగా నామినేషన్ చేసుకోవడం, ఐదుగురు ఫెలో టీచర్లు ప్రతిపాదించడం, లీప్ యాప్‌లో పనితీరు ఆధారంగా ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. కనీసం పదేళ్ల సర్వీస్ పూర్తి చేసి ఉండాలని వెల్లడించారు. ఈ నెల 8వ తేదీలోపు ఆయా డివిజన్ ఉప విద్యాశాఖాధికారి కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలని తెలిపారు.

పరిహార సమస్యలపై బార్క్ నిర్వాసితుల ధర్నా

ప్రజాశక్తి - అనకాపల్లి

జిరాయితీ భూములతో సమానంగా డి.ఫారం పట్టా భూములకు రూ.60 లక్షల పరిహారం, ఇళ్లు కోల్పోతున్న వారికి 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రూ.25 లక్షల ప్యాకేజీ ఇవ్వాలని కోరుతూ బార్క్ (బాబా ఆటమిక్ రీసెర్చ్ సెంటర్) నిర్వాసితులు శుక్రవారం అనకాపల్లి ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. అనంతరం ఎఒకు వినతిపత్రం అందజేశారు. రావిపాలెం, దోప్పెర్ల, దోసూరు గ్రామాల ప్రజలు ఆందోళనలో పాల్గొని తమకు న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు.

వారినుద్దేశించి జడ్‌పి కో-ఆప్షన్ సభ్యులు నార్మల కుమార్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు, సిపిఎం అచ్యుతాపురం మండల కన్వీనర్ ఆర్.రాము, నిర్వాసిత నాయకులు కొల్లి వరహాలు మాట్లాడుతూ.. 2010లో అచ్యుతాపురం మండలంలో బార్క్ భూసేకరణకు ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చి రైతుల నుంచి జిరాయితీ భూములు తీసుకుందని తెలిపారు. దీంతో అక్కడివారంతా జీవనాధారం కోల్పోయి నష్టైందన్నారు. వారికున్న కొద్ది భూములుతో నేడు జీవనం గడుపుతుంటే ఉన్న భూములను కూడా అతి తక్కువ ధర కట్టి బలవంతంగా భూసేకరణ చేస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో జిరాయితీతో సమానంగా డి ఫారం పట్టా భూములకు ఎకరాకు 60 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2010 నుంచి 2024 వరకు నిర్వాసిత కుటుంబాల్లో 18 ఏళ్లు వచ్చిన, దాటిన ప్రతి ఒక్కరికీ రూ.25 లక్షలు ఆర్ఆర్ ప్యాకేజీ చెల్లించాలని, వివాహమైన ఆడ పిల్లలకు ఆర్ఆర్ ప్యాకేజీ వర్తింపజేయాలని కోరారు. ఆర్ కార్డు ఇచ్చి బార్క్‌లో శాశ్వత ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. భూముల్లోని చెట్లు, బోర్లు, బావులు, ఇతర ఆస్తులకూ పరిహారం చెల్లించాలని కోరారు. హాస్పిటల్, స్కూల్, దేవాలయాలు, చర్చిలకు స్థలాలు కేటాయించాలన్నారు. అదనపు భూసేకరణ నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు.

అనకాపల్లి ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న బార్క్ నిర్వాసితులు

పోలింగ్ తేదీల్లో వేతనంతో కూడిన సెలవు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఈ నెల 10, 12వ తేదీల్లో స్థానిక సంస్థలకు జరగనున్న ఎన్నికల నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో ఓటర్లకు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు పంచాయతీరాజ్‌శాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్ శుక్రవారం ఉత్తర్వులు విడుదల చేశారు. 10వ తేదీన కొండెపి, కడియపులంక పంచాయతీలకు ఎన్నికలు, 12న మనీద్రం, వేపకంపల్లి, విడవలూరు-1 ఎంపిటిసి స్థానాలకు, పులివెందుల, ఒంటిమిట్ట జడ్‌పిటిసి స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లోని ఓటర్లకు ఎన్నికల కమిషనర్ సూచనల మేరకు పోలింగ్ జరిగే రోజు వేతనంతో కూడిన సెలవు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

పంచాయతీలకు జరిగే ఎన్నికలకు 44 గంటల ముందు, మండల పరిషత్, జిల్లా పరిషత్ సభ్యుల స్థానాలకు జరిగే ఎన్నికలకు 48 గంటల ముందు నుంచి మద్యం విక్రయాలు నిలిపివేయాలని మరో ఉత్తర్వు జారీ చేశారు. ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకూ విక్రయాల నిలిపివేత కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్లకు అధికారాలు ఇస్తున్నట్లు వెల్లడించారు.

స్థిరంగా వరద ప్రవాహం

- ప్రకాశం బ్యారేజీ నుంచి 2.06 లక్షల క్యూసెక్కులు విడుదల

ప్రజాశక్తి- యంత్రాంగం

శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు వరద ప్రవాహం కొనసాగుతుండడంతో సాగర్ 26 క్రస్టు గేట్లను పైకి ఎత్తి 2,57,302 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయం గరిష్ట నీటి నిల్వ 312 టిఎంసిలు కాగా ప్రస్తుతం 298.01 టిఎంసిల నీటి నిల్వ కొనసాగుతోంది. సాగర్ నుంచి పులిచింతలకు 2,08,450 క్యూసెక్కులు రాగా అదే స్థాయిలో దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో ప్రకాశం బ్యారేజీకి వరద ప్రవాహం కొనసాగుతోంది. 2,07,456 క్యూసెక్కులు వస్తుండగా 2,06,906 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజీ అన్ని గేట్లను ఐదు అడుగుల మేరకు ఎత్తి వరద నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. కృష్ణానది పరివాహ ప్రాంతాలైన కాసరనేని వారిపాలెం, మద్దూరు గ్రామాల పరిధిలో వరద ఉధృతి పెరిగింది. నదీ పరివాహక ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు.

శ్రీశైలం ఎనిమిది గేట్ల నుంచి దిగువకు ప్రవహిస్తున్న వరద

శ్రీశైలం ఎనిమిది గేట్లు ఎత్తివేత

ఎగువ జూరాల నుంచి 2,09,066 క్యూసెక్కులు, సుంకేసుల ద్వారా 43,494 మొత్తం కలిపి 2,52,560 క్యూసెక్కులు శ్రీశైలం జలాశయానికి చేరుతుండడంతో ఎనిమిది గేట్లను పది అడుగుల మేర ఎత్తి 2,15,424 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి పోతిరెడ్డిపాడుకు 35,000, మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌కు 1600, హంద్రీనీవా సుజల స్రవంతికి 3,140 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. తెలంగాణలోని ఎడమ గట్టు భూగర్భ జలవిద్యుత్ కేంద్రంలో గడిచిన 24 గంటలలో 39,108 క్యూసెక్కుల నీటితో 16.951 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను, కుడిగట్టు జలవిద్యుత్ కేంద్రంలో 30,621 క్యూసెక్కుల నీటితో 15.442 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి చేస్తూ దిగువకు 65,592 క్యూసెక్కులు, శ్రీశైలం ఎనిమిది గేట్ల ద్వారా 2,15,424 క్యూసెక్కులు కలిపి మొత్తం 2,81,016 క్యూసెక్కుల వరదను నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయం నీటి మట్టం 885 అడుగులకు గాను ప్రస్తుతం 882.50 అడుగులకు చేరింది. నీటి నిల్వ సామర్థ్యం 215 టిఎంసిలకు ప్రస్తుతం 201.5822 టిఎంసిలుగా నమోదైంది.

ఉద్యోగ విరమణ చేసిన 2వ ఎఎన్‌ఎంలకు గ్రాట్యూటీ

- ఎపి స్టేట్ గవర్నమెంట్ సెకెండ్ ఎఎన్‌ఎంల యూనియన్ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల రిటైర్మెంట్లు ప్రారంభమయ్యాయని, రిటైర్డు అయిన వారికి గ్రాట్యూటీ, ఆర్థిక సాయం అందించాలని ఎపి స్టేట్ గవర్నమెంట్ సెకెండ్ ఎఎన్‌ఎంల యూనియన్ (సిఐటియు) డిమాండ్ చేసింది. ఈ మేరకు యూనియన్ గౌరవాధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కె రవీనాజ్యోతి, కోశాధికారి ఎం నారాయణమ్మ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రకాశం జిల్లా వడ్లమూడి పిహెచ్‌సి పరిధిలోని పల్లమల్లె సబ్‌సెంటర్‌లో గత 20 ఏళ్లుగా రెండవ ఎఎన్‌ఎంగా ప్రజలకు సేవలందించిన జి రమణమ్మ జులై 31న రిటైర్డు అయినట్లు తెలిపారు. ఆమెకు ప్రభుత్వం ఎలాంటి బెనిఫిట్స్ చెల్లించలేదన్నారు. రాష్ట్రంలో 22 వేల మంది ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను ఈ విషయం కలవరపరుస్తుందని చెప్పారు. ప్రభుత్వం మానవతా దృక్పథంతో తక్షణమే స్పందించి రమణమ్మకు గ్రాట్యూటీ, ఆర్థికసాయం అందించాలని కోరారు. ఏళ్ల తరబడి ఎన్‌హెచ్‌ఎంలో కాంట్రాక్ట్ పద్ధతిలో రెండవ ఎఎన్‌ఎంలుగా పని చేయించుకున్న ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయ్యకుండానే రాష్ట్ర ప్రభుత్వం రిటైర్మెంట్ చేయడం అన్యాయమని, అన్ని అర్హతలు కలిగి రెగ్యులర్, కాంట్రాక్ట్ ఎఎన్‌ఎంలతో సమానంగా పని చేసినప్పటికీ ఎన్‌హెచ్‌ఎంలో రెండవ ఎఎన్‌ఎంలకు సమాన వేతనం, ఎలాంటి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకపోవడం అమానుషమన్నారు. వృద్ధాప్యంలో కూడా ఉద్యోగ భద్రత లేకుండా, రీ డిప్లాయిమెంట్ పేరుతో దూర ప్రాంతాలకు బదిలీలు అయిన రెండవ ఎఎన్‌ఎంలు అందరినీ వెంటనే తిరిగి వారి స్థానాలకు పంపించాలని కోరారు.

స్వాతంత్ర్య పోరాట చిహ్నంగా అభివృద్ధి చేయాలి

- నర్సీపట్నం బ్రిటీషు సమాధుల స్థల దురాక్రమణ ఆపాలి
- ముఖ్యమంత్రికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

నర్సీపట్నం బ్రిటీషు సమాధుల చారిత్రక స్థల దురాక్రమణలను తొలగించి స్వాతంత్ర్య పోరాట చిహ్నంగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రికి శుక్రవారం లేఖ రాశారు. అనకాపల్లి జిల్లా, నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలో అల్లూరి సీతారామరాజు వీరోచిత పోరాట స్ఫూర్తికి ప్రతిబింబాలుగా నిలిచిన సర్వేనెంబర్ 9లోని 46 సెంట్ల స్థలంలో బ్రిటీష్ సమాధుల స్థలాన్ని కొంతమంది ఆక్రమించి శాశ్వత భవన నిర్మాణాలు చేపడుతున్నారని తెలిపారు. అందులో ఇప్పటికే 27 సెంట్లు ఆక్రమణకు గురైందని, మిగిలిన 19 సెంట్లలో ప్రస్తుతం నిర్మాణ పనులు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ నిర్మాణాలకు అనుమతులు కూడా లేవని, ఇటీవలే లీగల్‌సెల్ చైర్మన్, పురావస్తుశాఖ సిబ్బంది స్థలాన్ని సందర్శించి, మున్సిపల్ అధికారుల సహకారంతో తుప్పలుతో ఉన్న స్థలాన్ని శుభ్రం చేయించారని వివరించారు. సమాధి స్థలాన్ని కాపాడాల్సిన మున్సిపల్, రెవెన్యూ అధికారులు ఏమాత్రమూ పట్టించుకోవడం లేదని, ఆక్రమణలు తొలగించాల్సిన యంత్రాంగం మౌనం వహించడం పలు అనుమానాలకు తావిస్తోందని తెలిపారు. అది కేవలం సమాధులున్న స్థలం మాత్రమే కాదని, దానికి చరిత్ర ఉందని, అల్లూరి సీతారామరాజు.. బ్రిటీషు వారికి వ్యతిరేకంగా సాగించిన మన్యం పోరాటంలో చనిపోయిన పోలీసుల మృతదేహాలను నాటి కలెక్టర్ రూథర్‌ఫర్డ్, సీతారామరాజు నాయకత్వంలో మన్యం వీరులకు కప్పం కట్టి అక్కడ పూడ్చిపెట్టారని పేర్కొన్నారు. ఇలాంటి చారిత్రక స్థలాన్ని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదని, అల్లూరి సీతారామరాజు ఉద్యమ స్ఫూర్తి చిహ్నాలుగా వున్న ఈ బ్రిటీషు సమాధుల స్థల ఆక్రమణలు తొలగింపునకు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఆక్రమణదారులు, వారికి సహకరిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బ్రిటీషు సమాధుల స్థలం పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ది, పోరాట చిహ్నంగా అక్కడ పార్కుగా అభివృద్ధి చేయాలని సూచించారు. స్థల వివాదం కోర్టులో ఉండగా నిర్మాణాలు చేపట్టడం చట్ట విరుద్ధమని, ఆక్రమణలు తక్షణమే తొలగించాలని కోరారు. రూ.కోట్లు విలువైన ప్రభుత్వ స్థల ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.

ట్రంప్ టారిఫ్‌లపై 13న నిరసన

- ఎపి కౌలు రైతుల సంఘం పిలుపు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అమెరికా టారిఫ్‌లు, కేంద్ర ప్రభుత్వ అమెరికా అనుకూల విధానాలకు వ్యతిరేకంగా క్విట్ ఇండియా డే సందర్భంగా ఆగస్ట్ 13న మోడీ, ట్రంప్ దిష్టిబొమ్మలను దగ్ధం చేసి నిరసన తెలియజేయాలని ఎపి కౌలు రైతుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. వ్యవసాయం, డెయిరీ రంగాల్లో అమెరికా కార్పొరేట్ సంస్థలకు ద్వారాలు తెరవాలని, లేకపోతే టారిఫ్‌లు విధిస్తామని ట్రంప్ పదే పదే బెదిరిస్తున్నారని, ఈ ఒత్తిడికి లొంగిపోతే వ్యవసాయ రంగం తీవ్రంగా దెబ్బతింటుందని సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వై.రాధాకృష్ణ, ఎం.హరిబాబులు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేశ ఉత్పత్తులపై 25 శాతం టారిఫ్ విధిస్తామంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటనను తీవ్రంగా ఖండించారు. దేశంలోని రైతాంగ ప్రయోజనాలను అమెరికాకు తాకట్టుపెట్టే విధానాల నుంచి మోడీ ప్రభుత్వం వెనక్కు రావాలని కోరారు. అవసరం లేని ఉత్పత్తులను అమెరికా నుంచి దిగుమతులు చేసుకుని, దేశీయ ఉత్పత్తులకు మార్కెట్ లేకుండా చేస్తే రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. దేశంలో ప్రస్తుతం ఏ పంటకు కనీస మద్ధతు ధరలు అమలు కావడం లేదన్నారు. రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. ప్రజలు కొనుగోలు శక్తిని పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోకపోగా రైతాంగ ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా అమెరికా ఒప్పందాలు, విధించే సుంకాలతో దేశ రైతాంగం తీవ్రంగా నష్టపోతారని తెలిపారు.

రజకుల స్థలాలను అన్యాక్రాంతం కానివ్వం

- సెప్టెంబర్‌లో రజక ఆకాంక్ష సభ
- ఎపి రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రజకుల స్థలాలు అన్యాక్రాంతం కాకుండా కాపాడుతామని ఎపి రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి తెలిపారు. కొత్త దోబీఘాట్ల నిర్మాణం, రిపేర్లకు టిడిపి కూటమి ప్రభుత్వం నిధులు కేటాయించిందని అన్నారు. నంద్యాల జిల్లా నంద్యాల మండలంలోని పలు గ్రామాల్లో ఆమె శుక్రవారం పర్యటించి దోబీ ఘాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్తగా దోబీ ఘాట్ల ఏర్పాటు, రిపేర్లకు సంబంధించిన దరఖాస్తులను రజకుల నుండి ఆమె స్వీకరించారు. అనంతరం ఆర్‌అండ్ బి అతిథి గృహంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. దోబీ ఘాట్ల నిర్మాణానికి ప్రభుత్వం జిఒ విడుదల చేసిందన్నారు. రూ.5,60,000 ఉన్న దోబీ ఘాట్ల నిర్మాణాల విలువను రూ.10 లక్షల వరకు పెంచుతూ నిర్ణయం తీసుకుందని, మరమ్మత్తులకు రూ.3 లక్షల వరకు పెంచిందని తెలిపారు. సెప్టెంబర్ నెలలో రజక ఆకాంక్ష సభను ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు ఆమె తెలిపారు.

పోలవరం, బనకచర్ల ప్రాజెక్టులపై వివాదం వద్దు : మంత్రి నిమ్మల

ప్రజాశక్తి - పాలకొల్లు

పోలవరం, బనకచర్ల ప్రాజెక్ట్‌లకు గోదావరి మిగులు జలాలను వాడుకుంటే తెలంగాణ నేతలు వారి రాజకీయ ప్రయోజనాల కోసం తెలుగు రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టడం సభ్యత కాదని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులోని తన క్యాంపు కార్యాలయంలో ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రతియేటా 3,150 టిఎంసిల నీరు సముద్రంలో కలుస్తోందన్నారు. ఈ జలాలను దిగువ రాష్ట్రాలు వాడుకుంటే తప్పేమిటని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం ఏవిధమైన అనుమతి లేకుండా కాళేశ్వరం, పలు ప్రాజెక్టులు పూర్తి చేసిందని, అయినా రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ ఫిర్యాదు చేయలేదని చెప్పారు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టిఆర్ఎస్ నేతలు రాష్ట్రం వాడుకుంటున్న మిగులు జలాల గురించి రాజకీయం చేస్తారని వ్యాఖ్యానించారు. రాష్ట్రానికి కెసిఆర్ వచ్చినప్పుడు రాయలసీమను మిగులు జలాలతో రత్నాల సీమ చేయాలని చెప్పారని గుర్తు చేశారు.

ప్లాస్టిక్ రహిత రాష్ట్రమే లక్ష్యం

- ముఖ్య కార్యదర్శి ఎస్ సురేష్ కుమార్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు పటిష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి మిషన్ మోడ్‌లో అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి ఎస్ సురేష్ కుమార్ తెలిపారు. ఈ నెల 15వ తేదీ నాటికి రాష్ట్ర సచివాలయాన్ని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత సచివాలయంగా, వచ్చే ఏడాది జూన్ 5 నాటికి రాష్ట్రాన్ని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. ఈ అంశంపై శుక్రవారం నిర్వహించిన అవగాహన - శిక్షణ సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల పర్యావరణ కాలుష్యం ఏర్పడటమే కాకుండా మైక్రో ప్లాస్టిక్ కారకాల వల్ల మానవాళి, పశువులు, పక్షులు ఆరోగ్యం దెబ్బతిస్తున్నాయని తెలిపారు. పలువురు కేన్సర్ బారిన పడి మృతిచెందుతున్నారని పేర్కొన్నారు.

కార్యాచరణలో భాగంగా తొలుత రాష్ట్ర సచివాలయ ప్రాంగణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు ప్లాస్టిక్ బాటిళ్లు, కప్పులు, ప్లేట్లు, స్కిక్కర్లు, సాచెట్లు, క్యారీ బ్యాగుల అమ్మకం, పంపిణీ, వాడకంపై తక్షణమే నిషేధాన్ని అమలు చేయనున్నట్లు చెప్పారు. వీటి స్థానంలో పునర్వినియోగ, బయోడిగ్రేడబుల్ వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహించేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఘన, ద్రవ వ్యర్థాల సేకరణకు మూడు రంగుల చెత్త బుట్టలు ఏర్పాటు చేయనున్నామన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ బి అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర సచివాలయంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నియంత్రించేందుకు జిఎడి ముఖ్య కార్యదర్శి చైర్మన్‌గా కార్యదర్శి ప్లాస్టిక్ ఫ్రీ టాస్క్‌ఫోర్సును ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ నెల 5వ తేదీ ప్రచార సామగ్రి ప్రారంభించడం, 11 నుంచి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమలుకు ట్రైల్, 15 నుంచి పూర్తి స్థాయిలో నిషేధించనున్నట్లు తెలిపారు.

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 45 సంచిక : 2 | విజయవాడ, శనివారం 2 ఆగస్టు 2025 | 10 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Saturday 2 August 2025 | Rs

రెండోరోజు బౌలర్ల హవా

- ప్రసిధ్, సిరాజ్‌కు నాలుగేసి వికెట్లు
- ఇండియా తొలి ఇన్నింగ్స్ : 224పరుగులు
- ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ : 247 పరుగులు

6

జాతీయ ఉత్తమ చిత్రం

12th ఫెయిల్

- ఉత్తమ తెలుగు చిత్రం 'భగవంత్ కేసరి'

6

ఆంధ్రజ్యోతి విలేకరి మాధవరావును ఎంహెచ్ అవార్డుతో సత్కరిస్తున్న ప్రబీర్ పుర్కాయస్థ, కె.లక్ష్మణరావు, తెలకపల్లి రవి, బి.తులసీదాస్, అచ్యుతరావు, నల్లి ధర్మారావు

పెరుగుతున్న మతతత్వ ముప్పు

- అధికారం అండతో దేశానికి సవాల్
- ఎంహెచ్ స్మారకోపన్యాసంలో ప్రబీర్ పుర్కాయస్థ
- గేదెల మాధవరావుకు ఎంహెచ్, శివాజీ, రాజశేఖర్‌లకు బొమ్మారెడ్డి ఉత్తమ జర్నలిస్టు అవార్డుల ప్రదానం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

దేశంలో రాజ్యాంగబద్ధ సంస్థలన్నింటిపై మతతత్వ శక్తుల దాడి పెరుగుతోందని న్యూస్‌క్లిక్ చీఫ్ ఎడిటర్ ప్రబీర్ పుర్కాయస్థ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం గుంటూరులోని రెవెన్యూ కళ్యాణ మండపంలో మోటూరు హనుమంతరావు 24వ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు ప్రదానోత్సవ సభ శుక్రవారం జరిగింది. ప్రజాశక్తి సంపాదకులు బి.తులసీదాసు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ప్రజాశక్తి సాహితీ సంస్థ ప్రతిష్టాత్మకంగా అందించే మోటూరు హనుమంతరావు (ఎంహెచ్) స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డును గిరిజన ప్రాంత సమస్యలపై కథనాలు ఇచ్చిన శ్రీకాకుళం జిల్లా మెళియాపుట్టి ఆంధ్రజ్యోతి విలేకరి గేదెల మాధవరావుకు ప్రబీర్ పుర్కాయస్థ ప్రదానం చేశారు. విఆర్.బొమ్మారెడ్డి ఉత్తమ జర్నలిస్టు అవార్డులను ఎం.శివాజీ (ప్రజాశక్తి బ్యూరో), డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు ప్రజాశక్తి విలేకరి పి.రాజశేఖర్‌లకు మాజీ ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు, ప్రముఖ జర్నలిస్టులు తెలకపల్లి రవి, నల్లి ధర్మారావు, ప్రజాశక్తి ఎడిటర్ బి.తులసీదాస్ ప్రదానం చేశారు. 'ప్రజాస్వామ్యం-పత్రికాస్వేచ్ఛ' అనే అంశంపై మోటూరు హనుమంతరావు స్మారకోపన్యాసాన్ని ప్రబీర్ పురకాయస్థ అధికారం అండతో చెలరేగుతున్న మతతత్వం దేశానికి పెనుసవాలుగా మారిందని అన్నారు. దీనిలో భాగంగానే మీడియా కూడా తీవ్ర సవాళ్లను ఎదుర్కుంటోందని చెప్పారు. దేశంలో మోడీ అధికారంలోకి వచ్చిన తరు వాత పత్రికారంగం కార్పొరేట్ల చేతుల్లోకి వెళ్లిపోయిందన్నారు. వాస్తవాలు చెప్పడం కంటే మిగతా 9లో

గోదావరి జలాలతో కరువు బలాదూర్

రాయలసీమను గ్రీన్‌హబ్‌గా మారుస్తాం

డిసెంబరు 26, 27 తేదీల్లో గండికోట ఉత్సవాలు

మహిళా ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని పరామర్శించడమా? : సిఎం చంద్రబాబు

గూడెంచెరువులో పింఛను లబ్ధిదారుని కుటుంబంతో చంద్రబాబు

ప్రజాశక్తి- కడప ప్రతినిధి

సముద్రంలోకి వృథాగాపోతున్న గోదావరి జలాలను సద్వినియోగం చేసుకుంటే ఎపి, తెలంగాణ రాష్ట్రాల్లో కరువే ఉండదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. రాయలసీమను గ్రీన్‌హబ్‌గా మారుస్తామన్నారు. రాయలసీమను రతనాల సీమగా చేసి చూపిస్తామని తెలిపారు. డిసెంబరు 26, 27 తేదీల్లో గండికోట ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. మహిళా ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని జగన్ పరామర్శించడం దారుణమని విమర్శించారు. గురువారం ఆయన కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గం పరిధిలోని గూడెంచెరువు గ్రామంలో నిర్వహించిన పేదల సేవలో ప్రజావేదిక కార్యక్రమంలో భాగంగా పింఛను పంపిణీ చేశారు. గండికోట పర్యాటక ప్రాంతంలో పలు శంకుస్థాపనలు చేశారు. ముందుగా గూడెంచెరువు గ్రామంలోని చేనేత కార్మికురాలు అలివేలమ్మ ఇంటికి వెళ్లి పింఛను అందించారు. అనంతరం ఆటోలో ప్రజావేదిక సభకు వెళ్లారు. ఈ సభలో చంద్రబాబు మాట్లాడుతూ పేదల సేవలో కార్యక్రమాన్ని ఉద్యమరీతిలో చేపట్టామన్నారు. దేశంలోని 27 రాష్ట్రాలు, ఎనిమిది కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎక్కడాలేని విధంగా ఎక్కువ సామాజిక పింఛన్లు ఇస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశేనని తెలిపారు. కడప జిల్లాకు గ్రీన్‌ఎనర్జీ విభాగంలో రూ.44 వేల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయన్నారు. కడప మహానాడులో ఇచ్చిన హామీ మేరకు కడపకు ఉక్కు పరిశ్రమ మంజూరు చేశామని, 2028 డిసెంబర్ నాటికి ఫేజ్-1 పూర్తి చేయాలని ఆదేశించామని తెలిపారు. రూ.3,800 కోట్లతో 3,900 క్యూసెక్కుల సామర్థ్యం మేరకు హంద్రీ-నీవా కెనాల్ పనులు చేపట్టామని, కుప్పం వరకు నీటిని అందించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఈ నెల 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సదుపాయం కల్పిస్తామని తెలిపారు. పి-4 పథకాన్ని ప్రపంచానికే రోల్‌మోడల్ గా మలుస్తామన్నారు. ఇప్పటికే తొమ్మిది లక్షల మందిని దత్తత తీసుకున్నామని తెలిపారు. ఈ నెల ఏడున అంతర్జాతీయ చేనేత దినోత్సవం నుంచి చేనేతల పవర్‌లూమ్‌కు 500 యూనిట్లు, మరమగ్గాలకు 200 యూనిట్ల మేరకు ఉచిత విద్యుత్ ఇస్తామన్నారు.

ప్రజలను మభ్యపెట్టాలనుకుంటే తోక కత్తిరిస్తాం

మహిళా ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని జగన్ మందలించాల్సింది పోయి, రెచ్చగొట్టే ప్రయత్నం చేయడం దారుణమని చంద్రబాబు అన్నారు. చిత్తూరు జిల్లా బంగారుపాలెంలో తన పర్యటన సందర్భంగా వచ్చిన జనాభాను నెల్లూరు జిల్లా బంగారుపాలెం జనాభాగా జగన్ మీడియాలో చూపించుకున్నారని విమర్శించారు. ప్రజలను మభ్యపెట్టాలనుకుంటే తోకలు కత్తిరిస్తానని, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తామంటే కుదరదని, డ్రోన్ సాక్ష్యాల ఆధారంగా పోలీసులు వస్తారని హెచ్చరించారు.

గండికోట ప్రాంతాన్ని యాంకర్ హబ్‌గా అభివృద్ధి

చారిత్రిక గండికోట ప్రాంతాన్ని యాంకర్ హబ్‌గా అభివృద్ధి చేస్తున్నట్టు చంద్రబాబు తెలిపారు. గండికోటలో రూ.80 కోట్లతో పలు మిగతా 9లో

సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక

- ఇసి షెడ్యూల్ విడుదల

ప్రజాశక్తి -న్యూఢిల్లీ బ్యూరో

ఉపరాష్ట్రపతి ఎన్నిక నగారా మోగింది. కేంద్ర ఎన్నికల సంఘం ఉపరాష్ట్రపతి ఎన్నిక షెడ్యూల్‌ను శుక్రవారం విడుదల చేసింది. సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక పోలింగ్, కౌంటింగ్ ఉండనున్నట్టు తెలిపింది. ఆగస్టు 7న ఉపరాష్ట్రపతి ఎన్నికకు నోటిఫికేషన్ జారీ కానున్నట్టు స్పష్టం చేసింది. నామినేషన్ల స్వీకరణకు ఆగస్టు 21ని ఎన్నికల సంఘం ఖరారు చేసింది. స్వీకరించిన నామినేషన్ల పరిశీలన 22న జరుగుతుంది. ఆగస్టు 25లోపు నామినేషన్లను ఉపసంహరించుకోవచ్చని పేర్కొంది. సెప్టెంబర్ 9న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎన్నిక జరగనుంది. ఆ తరువాత ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరగనుంది. జులై 22న జగదీప్ ధన్కర్ అనూహ్యంగా ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు. దీంతో ఉపరాష్ట్రపతి ఎన్నిక అనివార్యమైంది. ఆయన ఆరోగ్య కారణాల తన పదవికి రాజీనామా చేస్తున్నట్టు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు తన రాజీనామను అందించారు. ఆయన రాజీనామాకు రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. దీంతో ఎన్నికల సంఘం ఉపరాష్ట్రపతి ఎన్నికకు ప్రక్రియ ప్రారంభించింది. అందులో భాగంగా షెడ్యూల్‌ను విడుదల చేసింది.

బీహార్‌లో ఎస్ఐఆర్‌పై ప్రత్యేక చర్చ జరపాలి

- ప్రతిపక్షాల డిమాండ్... ఆందోళన
- ఉభయ సభలు సోమవారానికి వాయిదా



పార్లమెంట్ ఎదుట ఆందోళన చేస్తున్న ప్రతిపక్ష పార్టీల సభ్యులు

ప్రజాశక్తి -న్యూఢిల్లీ బ్యూరో

బీహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై ప్రత్యేక చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తూనేఉన్నాయి. అయితే చర్చకు కేంద్ర ప్రభుత్వం ససేమిరా అనడంతో గత పది రోజులుగా పార్లమెంట్ ఉభయ సభలు ప్రతిపక్షాల ఆందోళనతో తుడిచిపెట్టుకుపోతున్నాయి. శుక్రవారం కూడా పార్లమెంట్ ఉభయ సభల కార్యకలాపాలు ఏమీ జరగకుండానే ఉభయ సభలు నిమిషాల్లో సోమవారానికి వాయిదా పడ్డాయి. లోక్‌సభను స్పీకర్ ఓం బిర్లా ప్రారంభిస్తూ ప్రశ్నోత్తరాలు నిర్వహించేందుకు సిద్ధపడ్డారు. ప్రతిపక్ష పార్టీల సభ్యులు ప్లకార్డులు పట్టుకుని వెల్‌లోకి దూసుకెళ్లి ఆందోళన చేపట్టారు. ఎస్ఐఆర్‌పై చర్చించాల్సిందేనని పట్టుపట్టారు. ప్రతిపక్షాలతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. వెంటనే సభను మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేస్తున్నట్టు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. తిరిగి ప్రారంభమైన సభలో వివిధ అంశాలపై చర్చించాలని ప్రతిపక్ష సభ్యులు ఇచ్చిన వాయిదా తీర్మాన నోటీసులను తిరస్కరించారు. దీంతో ప్రతిపక్ష సభ్యులు ఎస్ఐఆర్‌పై చర్చకు డిమాండ్ చేస్తూ ఆందోళన కొనసాగించారు. వెంటనే సభను సోమవారానికి వాయిదా వేశారు. బీహార్, ఇతర రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాల సవరణపై చర్చ కోరుతూ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు ప్రతిపక్ష పార్టీలు సంయుక్త లేఖ రాశాయి.

మరోవైపు రాజ్యసభలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. సభను ప్రారంభించిన డిప్యూటీ చైర్మెన్ హరివంశ నారాయణ్ సింగ్ జీరో అవర్‌కు ముందు సభ్యులు సమర్పించిన నోటీసులను చదివి వినిపించారు. రూల్ 267 కింద బీహార్‌లో ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఇంటెన్సివ్ మిగతా 9లో

విశాఖ ఉక్కును అమ్మేస్తాం !

- సెయిల్‌లో విలీన ప్రతిపాదనే లేదు
- రాజ్యసభలో కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ
- మరో వెయ్యి మంది ఉద్యోగులకు విఆర్ఎస్

5

కానిస్టేబుల్ తుది పరీక్ష ఫలితాలు విడుదల

- గండి నానాజీకి మొదటి స్థానం
- 33,921 మంది ఎంపిక
- సెప్టెంబరు మొదటి వారంలో శిక్షణ ప్రారంభం
- హోంమంత్రి అనిత

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పోలీసు శాఖలో కానిస్టేబుళ్ల పోస్టుల భర్తీకి సంబంధించి తుది పరీక్షా ఫలితాలను హోంమంత్రి వి అనిత విడుదల చేశారు. మంగళగిరిలోని పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో శుక్రవారం నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఫలితాలను విడుదల చేసిన ఆమె మాట్లాడుతూ.. సివిల్ పోలీసు కానిస్టేబుళ్ల 3,580 పోస్టులు, ఎపిఎస్‌పి కానిస్టేబుళ్ల 2,520 పోస్టులు చొప్పున మొత్తం 6,100 పోస్టుల భర్తీకి నిర్వహించిన తుది పరీక్షా ఫలితాల్లో విశాఖపట్నానికి చెందిన గండి నానాజీ 168 మార్కులతో ప్రథమ స్థానం, విజయనగరానికి చెందిన జి రమ్య మాధురి 159 మార్కులతో ద్వితీయ స్థానం, రాజమండ్రికి చెందిన మెరుగు అచ్యుతరావు 144.5 మార్కులతో తృతీయ స్థానం సాధించినట్లు వెల్లడించారు. ఈ పోస్టులకు ఆన్‌లైన్‌లో 5,03,486 మంది దరఖాస్తు చేసుకోగా, 4,59,182 మంది ప్రిలిమినరీ రాత పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. వీరిలో 95,208 మంది అభ్యర్థులు శారీర సామర్థ్య పరీక్షలకు అర్హత సాధించారని పేర్కొన్నారు. 13 కేంద్రాల్లో నిర్వహించిన శారీరక సామర్థ్య పరీక్షల్లో 38,914 మంది అభ్యర్థులు తుది రాత పరీక్షకు ఎంపికయ్యారన్నారు. ఈ ఏడాది జులై 10న నిర్వహించిన తుది రాత పరీక్షా ఫలితాల్లో 33,921 మంది అభ్యర్థులు అర్హత సాధించినట్లు తెలిపారు. పోలీసు స్టేషన్లలో సిబ్బంది కొరత అధిగమించడానికి ఈ నియామకాలు దోహదం చేస్తాయన్నారు. ఎంపికైన 6,100 మంది అభ్యర్థులకు సెప్టెంబరు మొదటి వారం నుంచి ట్రైనింగ్ ప్రారంభమవుతుందని తెలిపారు. మిగిలిన ఖాళీలను భర్తీ చేయడానికి త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఎంపికైన అభ్యర్థుల జాబితా www.slprb.ap. gov.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామని, వివిధ కేటగిరీలకు సంబంధించి కటాఫ్ మార్కుల వివరాలు పేర్కొన్నట్లు తెలిపారు. మరింత సమాచారం కోసం 94414-50639, 91002-033323 నెంబర్లను సంప్రదించాలని లేక slprb@ap.gov.inకు మెయిల్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిజిపి హరీష్ కుమార్ గుప్తా, పోలీసు రిక్రూట్మెంట్ బోర్డు చైర్మన్ ఆర్‌కె మీనా, అదనపు డిజిపి ఎన్ మధుసూదనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రూ.12,771 కోట్ల విద్యుత్ భారం ఆపాలి

- 5న ధర్నాలు
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విద్యుత్ ఛార్జీలు పెంచడం లేదంటూనే ట్రూ అప్ పేరుతో మరో రూ.12,771 కోట్ల భారాన్ని ప్రజలపై మోపడాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు తీవ్రంగా వ్యతిరేకించారు. తక్షణం దీన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 2019-20 నుంచి 2023-24 సంవత్సరాలకు సంబంధించి విద్యుత్ రిటైల్ వ్యాపార లోటు రూ.12,771 కోట్లు ట్రూ అప్ భారం వేయడానికి విద్యుత్ పంపిణీ సంస్థలు నియంత్రణ మండలికి ప్రతిపాదనలు పంపి బహిరంగ ప్రకటన చేశాయని తెలిపారు. రాష్ట్రప్రభుత్వానికి తెలియకుండా ఇది జరగదని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఛార్జీల పెంపుదలను నిలిపేయాలని కోరారు. గత 36 నెలల నుంచి 2014-19 కాలానికి సంబంధించి రూ.3 వేల కోట్లు ట్రూఅప్ వసూలు చేశారని వివరించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత 2022-23, 2023-24 సంవత్సర కాలానికి రూ.15,485 కోట్లు సర్దుబాటు ఛార్జీల భారం మోపారని పేర్కొన్నారు. అదీగాక 2024-25 సంవత్సరానికి ప్రతినెలా యూనిట్‌కు 40 పైసలు చొప్పున ఒక్క సంవత్సరం లోనే రూ.2,787 కోట్లు వసూలు చేశారని వివరించారు. స్మార్ట్‌మీటర్ల వల్ల అదనపు భారాలు సిద్ధంగా ఉన్నాయని, గత ప్రభుత్వం వేసిన విధంగా విద్యుత్ భారాలు వేయబోమని, తగ్గిస్తామని కూటమి పార్టీలు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాయని పేర్కొన్నారు. కూటమి సర్కార్ మాట తప్పి భారాలు మోపిందని ప్రజలు ఆందోళన చెందుతున్నారని వివరించారు. ఇటీవల రూ.449 కోట్లు ట్రూడౌన్ ద్వారా ఛార్జీలు తగ్గిస్తామని ప్రచారం చేశారు. మూడు డిస్కంల పరిధిలో సగటున మిగులు ఉందని కూడా చూపెట్టారు. ఈ తరుణంలో మరో రూ.12,771 కోట్లు భారం మోపుతూ పంపిణీ సంస్థలు, విద్యుత్ నియంత్రణ మండలికి ప్రతి పాదనలు పంపగా, మండలి వాటిపై అభిప్రాయాలు తెలపాలని జులై 30న నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు. నిర్ణయించిన విద్యుత్ ఛార్జీలు చెల్లించిన ఐదు సంవత్సరాల తరువాత ఆదాయ, వ్యయాల మధ్య లోటు పేరుతో ట్రూఅప్ ఛార్జీలు వసూలు చేసే విధానమే అక్రమమని పేర్కొన్నారు. ఈ విధానాన్ని అడ్డుపెట్టుకుని ప్రభుత్వం, పంపిణీ సంస్థలు కార్పొరేట్ కంపెనీలతో అక్రమ ఒప్పందాలు, అవినీతి చర్యలతో అడ్డగోలుగా వ్యయాన్ని పెంచి ఆ భారాన్ని వినియోగ దారులపై వేయడం గర్హనీయ మని వివరించారు. విద్యుత్ ఛార్జీల పెంపుదలకు వ్యతిరేకంగా ట్రూ అప్ ఇంధన సర్దుబాటు ఛార్జీల విధానం రద్దు చేయాలని, స్మార్ట్‌మీటర్లు వద్దని ఈ నెల 5న ప్రజావేదిక ఆధ్వర్యాన జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

ప్రజ్వల్ రేవణ్ణ దోషి

- లైంగికదాడి కేసులో ప్రత్యేక కోర్టు తీర్పు
- నేడు శిక్ష ఖరారు చేసే అవకాశం

న్యూఢిల్లీ : కర్ణాటకలోని జనతాదళ్ (సెక్యులర్) (జెడిఎస్) మాజీ ఎంపీ, భారత మాజీ ప్రధాని దేవెగౌడ మనవడు ప్రజ్వల్ రేవణ్ణకు న్యాయస్థానంలో షాక్ తగిలింది. ఓ లైంగికదాడి కేసులో ప్రత్యేక కోర్టు ఆయనను దోషిగా తేల్చింది. కేవలం 14 నెలల్లో ఆయనను దోషిగా తేలుస్తూ న్యాయస్థానం తీర్పును వెలువర్చటం గమనార్హం. రేవణ్ణపై ప్రస్తుతం మూడు లైంగికదాడి కేసులు, ఒకటి లైంగికవేధింపుల కేసులు ఉన్నాయి. ప్రస్తుతం మొదటి లైంగికదాడి కేసులో ఆయన దోషిగా తేలారు. ఆయనపై ఉన్న ఇంకా రెండు లైంగికదాడి కేసులు, లైంగిక వేధింపుల కేసులు విచారణలో ఉన్నాయి. ప్రస్తుత కేసులో బాధితురాలు (48).. హస్సన్‌లో రేవణ్ణ కుటుంబానికి చెందిన ఫామ్‌హౌజ్‌లో గతంలో పని చేసేది. ఆ సమయంలో రేవణ్ణ ఆమెపై లైంగికదాడికి దిగాడని ఆరోపణలు ఉన్నాయి. దీంతో ఈ కేసులో విచారణ జరిపి మాజీ ఎంపీని ప్రత్యేక కోర్టు దోషిగా తేల్చింది. అయితే ఆయనకు ఇంకా శిక్షను ఖరారు చేయాల్సి ఉంది. దీనిపై కోర్టులో వాదనలు జరుగుతున్నాయి. నేడు (శనివారం) ఈ శిక్షను ప్రకటించే అవకాశం కనిపిస్తున్నది.

అన్నదాతా.. ని'బంధనాలు'

- భూయజమానికి పది సెంట్ల సేద్యం తప్పనిసరి
- పిఎం కిసాన్ షరతులు మక్కికి మక్కి
- కౌలు రైతులకు మరిన్ని కఠిన ఆంక్షలు
- వారికి సాయం ఇప్పుడే కాదు
- సిసిఆర్‌సి, ఇ-పంట ఉంటేనే..
- కనీస లీజు విస్తీర్ణం కూడా
- పథకం ప్రారంభానికి ఒక రోజు ముందు మార్గదర్శకాలు జారీ చేసిన ప్రభుత్వం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

స్వంత భూమి కలిగిన రైతులకు, భూమి లేని కౌలు రైతులకు ఏడాదికి రూ.20 వేల ఆర్థిక సాయం అందించే సూపర్ సిక్స్ పథకం 'అన్నదాతా సుఖీభవ'కు కూటమి ప్రభుత్వం పలు షరతులు విధించింది. లబ్ధిదారులను వీలైన మేరకు తగ్గించేందుకు పకడ్బందీ నియమ నిబంధనలతో మార్గదర్శకాల జిఓను శుక్రవారం వ్యవసాయశాఖ విడుదల చేసింది. శనివారం (ఆగస్టు 2) నుంచి పథకం ప్రారంభమవుతుందంటూ ఒక రోజు ముందు జిఓ విడుదల కావడం గమనార్హం. కాగా 'అన్నదాతా.. పథకాన్ని కూటమి సర్కారు మొదటి ఏడాది అమలు చేయలేదు. ఈ సంవత్సరం సైతం పిఎంకిసాన్ కిస్తు ఎప్పుడు విడుదల చేస్తే అప్పుడు రాష్ట్రం తన వాటా విడుదల చేస్తుందన్నారు. అంతలోనే అన్నదాతా.. ఆగస్టు 2న ప్రారంభమవుతుందని, కేంద్రం నుంచి 2 వేలు, రాష్ట్రం నుంచి 5 వేలు.. వెరసి 7 వేలు రైతులకు జమ అవుతాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అయితే ఆ రోజున కేంద్రం పిఎంకిసాన్ కిస్తు విడుదల చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించలేదు. కేంద్రం ఇవ్వకపోతే రాష్ట్రం ఇచ్చే 5 వేలే జమ అవుతాయి. ఇదిలా ఉండగా, అన్నదాతా-పిఎంకిసాన్‌లో 46,85,838 మంది రైతులకు ప్రయోజనం కలుగుతుందని ప్రభుత్వం పేర్కొంది. ఇచ్చిన హామీ మేరకు అన్నదాతా..ను అమలు చేస్తున్నామని తెలిపింది.

భూమి యజమానులకు

- ముందుగా పేర్కొన్నట్లుగానే స్వంత భూమి కలిగిన రైతులకు, ఆర్ఓఎఫ్ఆర్ సాగుదారులకు కేంద్ర పథకం పిఎంకిసాన్‌తో కలిపి అన్నదాతాను అమలు చేస్తారు. ఏడాదిలో మూడు విడతల్లో రైతుల బ్యాంక్ ఖాతాల్లో సొమ్ము జమ అవుతుంది. ఖరీఫ్‌లో కేంద్రం రూ.2 వేలు, రాష్ట్రం 5 వేలు, రబీలో కేంద్రం 2 వేలు, రాష్ట్రం 5 వేలు, వేసవిలో కేంద్రం 2 వేలు, రాష్ట్రం 4 వేల వంతున జమ చేస్తాయి.
- లబ్ధిదారులకు తప్పనిసరిగా పది సెంట్లకు తక్కువ కాకుండా స్వంత భూమి కలిగి, దానిలో వ్యవసాయం చేస్తూ ఉండాలని నిబంధన విధించారు. గతంలో 'వైఎస్ఆర్ రైతు భరోసా'లో భూమి సైజు నిబంధన లేదు.
- పిఎంకిసాన్‌కు ఏ షరతులున్నాయో వాటన్నింటినీ అన్నదాతాకు వర్తింపజేశారు.
- ఉమ్మడి కమతాల విషయంలో, కుటుంబంలో అత్యధిక భూమి ఉన్న వ్యక్తి బ్యాంక్ ఖాతాకు ప్రయోజనం బదిలీ చేయబడుతుంది.
- ఉమ్మడి కమతాల విషయంలో ఒకే కుటుంబానికి చెందని సందర్భంలో, కుటుంబ సర్వే ఆధారంగా ఇద్దరూ పథకం కింద ప్రయోజనం పొందేందుకు అర్హులు.
- ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తిగత కుటుంబ సభ్యులు కలిగి, మిగతా 9లో

సంపాదకీయం

న్యాయం అపహాస్యం

మహారాష్ట్రలోని మాలేగావ్‌లో 2008 సెప్టెంబరు 29న జరిగిన బాంబు పేలుళ్లలో ఆరుగురు అమాయకుల మరణానికి, దాదాపు వందమంది గాయపడడానికి కారకులైన నిందితులందరినీ నిర్దోషులుగా ప్రకటిస్తూ జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్‌ఐఎ) ప్రత్యేక న్యాయస్థానం గురువారం నాడిచ్చిన తీర్పు తీవ్ర నిరాశ కలిగించింది. సంఘటన జరిగిన 17 ఏళ్ళ తర్వాత సాక్ష్యాధారాలు లేవంటూ నిందితులందరినీ నిర్దోషులుగా విడిచిపెడుతూ తీర్పునివ్వడం ధర్మం కాదు. సాక్ష్యాధారాలు లేవంటూనే విధానపరమైన లోపాలు వున్నాయన్న సాకుతో మాజీ బిజెపి ఎంపి ప్రజ్ఞా సింగ్ ఠాకూర్, నాటి ఆర్మీ ఆఫీసర్‌గా చేస్తున్న లెఫ్టినెంట్ కల్నల్ ప్రసాద్ పురోహిత్ తదితరులను నిర్దోషులుగా విడిచిపెట్టడం న్యాయాన్ని అపహాస్యం చేయడమే! తీవ్రవాద హిందూత్వ గ్రూపు పాల్పడిన ఉగ్రదాడిలో బాధితులకు న్యాయం జరగడంలో అసాధారణమైన జాప్యానికి, చివరకు న్యాయం నిరాకరించడానికి ఇది మరొక ఉదాహరణగా నిలిచింది. నిందితులకు ఆర్‌ఎస్‌ఎస్ - బిజెపి అన్ని రకాలుగా మద్దతునిచ్చి, ఆదరించాయన్నది పచ్చి నిజం. దేశంలో ఏ హిందువూ ఉగ్రవాది కాదంటూ పార్లమెంట్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటన చేసిన మరుసటి రోజే ఇలాంటి తీర్పు వెలువడటం ఆందోళన కలిగిస్తోంది.

ఈ కేసు దర్యాప్తు, విచారణ, అసాధారణ జాప్యం, ప్రత్యేక కోర్టు తీరు పలు సందేహాలు కలిగిస్తున్నాయి. 2008, సెప్టెంబర్ 29న జరిగిన బాంబు పేలుళ్లపై మొదట ఉగ్రవాద నిరోధక సంస్థ (ఎటిఎస్) విచారణ చేపట్టింది. దాదాపు నాలుగు నెలల తరువాత 2009 జనవరి 20న ఎటిఎస్ అరెస్ట్ చేసిన 11 మంది, పరారీలో ఉన్న మరో ముగ్గురిపై మొదటి చార్జిషీటు దాఖలు చేసింది. ఈ కేసులో చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం (ఉపా), భారత శిక్షాస్మృతి (ఐపిసి) కింద అభియోగాలు నమోదయ్యాయి. కానీ 2011లో, ఈ కేసు దర్యాప్తు బాధ్యతను ఎన్‌ఐఎకి అప్పగించారు. ఎన్‌ఐఎ 2016లో దాఖలు చేసిన ఛార్జిషీటులో ఎంసిఒసిఎ కింద నమోదు చేసిన అభియోగాలను తొలగించారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్‌ను మెల్లగా కొనసాగించాలంటూ ఎన్‌ఐఎ తనపై ఒత్తిడి తెచ్చిందంటూ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రోహిణి సాలియా 2015లో రాజీనామా చేయగా 2016లో ఎన్‌ఐఎ చార్జిషీట్ దాఖలు చేసింది. ముస్లిం కమ్యూనిటీలో ఒక గ్రూపు ప్రజానీకాన్ని భయభ్రాంతులకు గురిచేస్తూ కుట్రదారులు నేరానికి పాల్పడ్డారని, ముఖ్యమైన సేవలకు అంతరాయం కలిగించారని, మత పరమైన ఉద్రిక్తతలు సృష్టించారని, దేశ అంతర్గత భద్రతకు ముప్పుగా పరిణమించారని పేర్కొంటూ వారికి తగిన శిక్ష వేయాలని ఎన్‌ఐఎ కోరిందే తప్ప బలమైన సాక్ష్యాధారాలు సేకరించడంలో ప్రాసిక్యూషన్ ఘోరంగా విఫలమైంది. ఇలాంటి నేపథ్యమున్న ఈ కేసులో ఇంతకంటే గొప్పగా తీర్పును ఆశించలేమని పలువురు సామాజిక, రాజకీయ విమర్శకులు అసంతృప్తి వ్యక్తం చేయడం సహజమే!

'ఉగ్రవాదానికి మతం లేదు. ఎందుకంటే ఏ మతం కూడా హింసను ప్రోత్సహించదు. కానీ, కేవలం ఊహాగానాలు, నైతిక ఆధారాలతో ఎవరినీ కోర్టులు శిక్షించవు. 'బెనిఫిట్ ఆఫ్ డౌట్' మినహా ఈ కేసులో బలమైన సాక్ష్యాధారాలు లేవు' అని తీర్పునిస్తూ న్యాయమూర్తి చెప్పడం విస్మయకరం. 'బాంబు పేలినట్లుగా ప్రభుత్వం నిరూపించింది కానీ మోటార్ సైకిల్‌కు బాంబును అమర్చినట్లుగా నిరూపించలేకపోయింది. ప్రసాద్ పురోహిత్ కాశ్మీర్ నుంచి ఆర్‌డిఎక్స్ తీసుకొచ్చారని చెప్పింది కానీ, దీన్ని నిరూపించే బలమైన ఆధారాలు లేవు.' వంటి వ్యాఖ్యలు విస్తుగొలుపుతున్నాయి. 'అర్హత ఉన్న నిపుణుడు పోస్ట్‌మార్టం చేయలేదు. సాక్ష్యాధారాలు సరిగా లేవు. కాబట్టి ఈ ఫలితాలు కచ్చితమైనవనే హామీ ఇవ్వలేం. దర్యాప్తు అధికారులు, ఫోన్ రికార్డులను తనిఖీ చేస్తున్నప్పుడు సరైన అనుమతులు తీసుకోలేదని, వారు హోంశాఖ అదనపు ప్రధాన కార్యదర్శి అనుమతి కూడా తీసుకోలేదని చెప్పడం సాకులు వెతకడంలా ఉంది. ఈ కేసులో వివిధ ఏజెన్సీలు దర్యాప్తు చేసిన తీరు, ప్రత్యేక కోర్టు విచారణలో అసాధారణ జాప్యం వంటి అంశాల నేపథ్యంలో ఈ నేరం తీవ్రతను పరిగణనలోకి తీసుకుని, ఎన్‌ఐఎ కోర్టు తీర్పుపై ప్రభుత్వం అప్పీల్ చేయడం ఎంతైనా అవసరం. ముంబయి అల్లర్ల కేసులో బోంబే హైకోర్టు తీర్పుపై అప్పీల్‌కు చూపిన ఆత్రుతను మాలెగావ్ కేసులోనూ ప్రదర్శించాలి.

సందర్భం



జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య జయంతి నేడు

జననం : 2.8.1876
మరణం : 4.7.1963

వ్యాఖ్య

న్యాయ వ్యవస్థలో ప్రమాదకర పైత్యాలు

జస్టిస్ గౌతమ్

జస్టిస్ రవీంద్ర

ఈ జడ్జిలు ఇలా మాట్లాడటానికి కారణం కేవలం విదేశాంగ విధానం గురించిన ఆందోళన మాత్రమే కాదు. వారు అంతగా రెచ్చిపోవడం వెనక ఖచ్చితంగా కమ్యూనిస్టు వ్యతిరేక మనస్తత్వం ఇమిడి వుంది. వారు ఎంతో అయిష్టంగానే అంగీకరించిన సమస్యలు-చెత్త పోగు పోయడం, వరదలు, కాలుష్యం వంటివి కమ్యూనిస్టులు చేపట్టే ప్రాథమిక సమస్యలే. సిపిఐ(ఎం) కార్యకర్తలు ప్రతి రోజూ క్షేత్ర స్థాయిలో అలాంటి సమస్యలపై కృషి చేయడంలో నిమగ్నమై వుంటారు. అయితే స్థానిక సమస్యలపై చురుగ్గా పని చేసినంత మాత్రాన అంతర్జాతీయ ప్రాధాన్యతగల అంశాలపై నిరసన సంఘీభావం ప్రకటించే హక్కు లేకుండా పోదు. ఆ హక్కులు భారత రాజ్యాంగంలోనే పొందుపర్చబడి వున్నాయి.

PEOPLE'S DEMOCRACY
THE WEEKLY PAPER OF THE COMMUNIST PARTY OF INDIA (MARXIST)

బాంబే హైకోర్టు జడ్జిలు ఇద్దరు-జస్టిస్ రవీంద్ర ఘుగే, జస్టిస్ గౌతమ్ అఖండ్ చేసిన వ్యాఖ్యానాలు దేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేశాయి. గాజా లో ఇజ్రాయిల్ సాగిస్తున్న జాతి హత్యాకాండకు నిరసన తెలిపేందుకై అనుమతి కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) పెట్టుకున్న అభ్యర్థనను తోసిపుచ్చే క్రమంలో స్వీయశైలీ విశేషమైన ప్రతిభతో వారు చేసిన మందలింపు నివ్వెరపోయేలా వెలువడింది. బాంబే హైకోర్టు ధర్మాసనంపై కూర్చుని వారు ముందు మీ దేశ పౌరుల కోసం దేశభక్తి ప్రదర్శించండి అని పిటిషనర్‌కు చెప్పారు. పితృస్వామిక ఆధిపత్య కంఠస్వరంతో వారు ఇంకా ఇలా అన్నారు: మన దేశంలో పరిష్కరించుకోవలసిన సమస్యలు కావలసినన్ని వున్నాయి. ఇలాంటిదేదీ అవసరమని మేము భావించడం లేదు. మీరు చాలా హ్రస్వ దృష్టితో వ్యవహరిస్తున్నారని చెప్పడానికి నేను విచారిస్తున్నాను. ఇక్కడ జరుగుతున్నదేమిటనేదాన్ని నిర్లక్ష్యం చేస్తున్న మీరు గాజా పాలస్తీనాల వైపూ చూస్తున్నారు. మీ దేశం కోసం మీరేమైనా చేయొద్దా? మీ దేశం కేసి చూడండి" అన్నారు. అంతటితో ఆగక "మీరు దేశభక్తులై మెలగండి. ఇది దేశభక్తి కాదు" అని ముక్తాయించారు.

తామే ధర్మమూర్తులుగా మాట్లాడుతున్నామనే భ్రాంతిలో వారు ఇంకా ఇలా సెలవిచ్చారు. దానివల్ల ఎంత దుమారం రేగుతుందో మీకు తెలియదు. పాలస్తీనా వైపో ఇజ్రాయిల్ వైపో పోవడం. ఇలా ఎందుకు చేయాలనుకుంటున్నారు? మీరు ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీని బట్టి చూస్తే దీనివల్ల మన విదేశాంగ విధానంపై పడే ప్రభావమేంటో మీకు అర్థం కాదు." ఇంకా ఇలా చెప్పారు: "మీరు భారత దేశంలో రిజిస్టరైన సంస్థగా వున్నారు. మీరు చెత్త పోగేయడం, కాలుష్యం, మురికి నీరు, వరదల వంటి సమస్యలు తీసుకోవచ్చు. మేము కేవలం కొన్ని ఉదాహరణలే ఇస్తున్నాము. వాటిపై మీరు నిరసన తెల్పడం లేదు. మన దేశానికి వేల మైళ్ల దూరంలో ఎక్కడో జరుగుతున్నదాని గురించి నిరసన చెబుతున్నారు".

ఆ సంఘీభావ చరిత్ర తెలిస్తేనా?

ఈ న్యాయమూర్తులకు భారత స్వాతంత్ర్య పోరాట చరిత్ర తెలియక పోవడం విచారకరమైన విషయం. అలాగే తర్వాత వరుసగా వచ్చిన ప్రభుత్వాలు పాలస్తీనా సమస్యకు మద్దతుగా తీసుకున్న వైఖరి ఏమిటో కూడా వారికి తెలియదనిపిస్తుంది, తమ స్వాతంత్ర్యం కోసం, స్వంత దేశాన్ని పొందేందుకు తమకు గల హక్కు కోసం పాలస్తీనా ప్రజలు చేసే పోరాటాన్ని భారత దేశం నిరంతరాయంగా సంఘీభావం చూపుతూనే వుంది. వారికి చెందాల్సిన వారి భూభాగాన్ని వారికి చెందకుండా చేసేందుకు ఇజ్రాయిల్ దశాబ్దాలుగా దూరంగా వుంచుతూనే వుంది. ఈ విషయాల్లో వారు పూర్తి అజ్ఞానంలో మునిగి తేలుతున్నారనిపిస్తుంది. గాజాలో సాగుతున్న ఘోరమైన జాతి హత్యాకాండపై అంతర్జాతీయంగా అంతకంతకూ ఖండన పెరుగుతున్న అంశంలోనూ వారు అంతే అజ్ఞానంలో వున్నారు. అంతర్జాతీయ న్యాయస్థానం, అలాగే ఐక్యరాజ్య సమితికి సంబంధించిన వివిధ సంస్థలు స్పష్టంగా ప్రకటించిన అభిప్రాయాలు దాన్నే ప్రతిబింబిస్తున్నాయి. ఆఖరుకు ఫ్రాన్స్‌తో సహా పాశ్చాత్య దేశాల ప్రభుత్వాలు కూడా గాజా ప్రజలను ఆకలితో మాడ్చే ఇజ్రాయిల్ ఘాతుకాలను వ్యతిరేకించాల్సిందేనని అంతర్గత నిరసనను ఎదుర్కోవలసి వచ్చింది. ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల ప్రకటనను ఘోరంగా ఉల్లంఘిస్తూ ఆ ప్రజలను తిండి లేకుండా మాడ్చి లొంగదీసుకోవాలని చూడటాన్ని వారు నిరసిస్తున్నారు.

ప్రభుత్వం కూడా దిగిరాలేదా?

ఇప్పటికి వచ్చేసరికి భారత ప్రభుత్వం కూడా ఇజ్రాయిల్ జాతి హత్యాకాండ తీవ్రత నిజమేనని ఒప్పుకోక తప్పని పరిస్థితి ఏర్పడింది. న్యూయార్క్ లోని ఐక్యరాజ్య సమితిలో భారత దేశ శాశ్వత ప్రతినిధి ఇలా పేర్కొన్నారు: "అక్కడ ఆరోగ్యం, విద్యా పరిస్థితులు చాలా ఇబ్బందికరంగా వున్నాయి. గాజాలో 95 శాతం ఆస్పత్రులు దెబ్బ తినిపోవడమో నాశనం చేయబడటమో జరిగింది. మానవ హక్కులకు సంబంధించిన హైకమిషనర్ కార్యాలయం చెప్పే వివరాల ప్రకారం 6,50,000 మందికి పైగా పిల్లలు 20 మాసాలుగా ఎలాంటి బళ్లు, చదువులు లేకుండా వున్నారు." కనుక జస్టిస్ రవీంద్ర ఘుగే, గౌతమ్ అఖండ్ అనే ఇద్దరు న్యాయమూర్తులు అంటున్నట్టు ఇది కేవలం విదేశాంగ విధానంపై దుమ్ము రేపే నిరసన కాదు. మానవతా మహోపద్రవం సంభవిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వమే మట్టి కరవాల్సిన పరిస్థితి.

కమ్యూనిస్టు వ్యతిరేక జాడ్యం

ఈ జడ్జిలు ఇలా మాట్లాడటానికి కారణం కేవలం విదేశాంగ విధానం గురించిన ఆందోళన మాత్రమే కాదు. వారు అంతగా రెచ్చిపోవడం వెనక ఖచ్చితంగా కమ్యూనిస్టు వ్యతిరేక మనస్తత్వం ఇమిడి వుంది. వారు ఎంతో అయిష్టంగానే అంగీకరించిన సమస్యలు-చెత్త పోగు పోయడం, వరదలు, కాలుష్యం వంటివి కమ్యూనిస్టులు చేపట్టే ప్రాథమిక సమస్యలే. సిపిఐ(ఎం) కార్యకర్తలు ప్రతిరోజూ క్షేత్ర స్థాయిలో అలాంటి సమస్యలపై కృషి చేయడంలో నిమగ్నమై వుంటారు. అయితే స్థానిక సమస్యలపై చురుగ్గా పని చేసినంత మాత్రాన అంతర్జాతీయ ప్రాధాన్యతగల అంశాలపై నిరసన సంఘీభావం ప్రకటించే హక్కు లేకుండా పోదు. ఆ హక్కులు భారత రాజ్యాంగంలోనే పొందుపర్చబడి వున్నాయి.

అంబేద్కర్ స్పష్టీకరణ

వాస్తవానికి భారత రాజ్యాంగం న్యాయ వ్యవస్థ స్వతంత్రత, కార్యనిర్వాహక వ్యవస్థ నుంచి విడదీయడం అనే అంశంపై పూర్తి స్పష్టంగా వుంది. 1948 డిసెంబర్ 10న న్యాయ వ్యవస్థ స్వయం ప్రతిపత్తి గురించి చెప్పే 50వ అధికరణంపై మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బి.ఆర్. అంబేద్కర్ ఇలా అన్నారు: న్యాయ వ్యవస్థ స్వతంత్రతకు సంబంధించిన ఈ అధికరణం విషయంలో మా మధ్య ఎలాంటి తేడాలు రాలేదు. దీని ద్వారా మేము న్యాయ వ్యవస్థ స్వతంత్రంగా వుండాలనే అంశం చెప్పదలిచాము. కనుక ఆది ఆ విధంగానే ఆదేశిక సూత్రాలలో భాగంగా వుంటుంది". మరో సందర్భంగా 1949 మే 14న కూడా అంబేద్కర్ ఇదే విషయం మళ్ళీ ప్రకటించారు. "రాజ్యాంగంలో ఈ అధికరణం ద్వారా న్యాయ వ్యవస్థ స్వతంత్రంగా వుండాలని మాత్రమే గాక సమర్థవంతంగా వుండాలని కూడా మా ఉద్దేశమని నేను చెప్పదలచాను".

అయితే ఇప్పుడు మనం ఎదుర్కొంటున్న ఈ చీకటి కాలంలో "న్యాయ వ్యవస్థ స్వయం సమర్థత" అనే ఈ భావన ప్రశ్నార్థకంగా మారుతున్నది. ఈ పైత్యపు లక్షణాలు బాంబే హైకోర్టు న్యాయమూర్తులలోనే గాక సుప్రీంకోర్టు ఇచ్చిన కొన్ని ఉత్తర్వులలో కూడా అవి గోచరించడం విచారం కలిగిస్తుంది. అయోధ్య తీర్పు, జమ్ము కాశ్మీర్ ప్రజలకు రాజ్యాంగం ఇచ్చిన స్వయం ప్రతిపత్తిని హరించడం, మనీ లాండరింగ్ చట్టం సవరణలకు ఆమోద ముద్ర వేయడం ద్వారా ఇ.డి కి ఆయుధాలివ్వడం ఈ కోవకు చెందినవే. దిగువ కోర్టుల నుంచి అత్యున్నత న్యాయస్థానం వరకూ ఈ పోకడలే ప్రదర్శితమవుతున్నాయి. కార్యనిర్వాహక వ్యవస్థగా, నిబద్ధంగా వ్యవహరించాలనే పోకడ కనిపిస్తోంది.

నాజీ జర్మనీ పాఠాలివే

చరిత్ర చెప్పిన పాఠాలు మర్చిపోతే అవే పునరావృతమవుతాయి. నాజీ జర్మనీలో నురేంబర్గ్ శాసనాలు ఇందుకొక ప్రమాదకర హెచ్చరికలుగా వున్నాయి. యూదులకు పౌర హక్కులు లేకుండా సమాజ జీవితం నుంచి దూరంగా వుంచడానికి తెచ్చిన శాసనాలవి. వాటికవే న్యాయపరమైన ఉత్తర్వులు కాకున్నా న్యాయం చేకూర్చే ప్రక్రియను అవి దాదాపు తలకిందులు చేశాయి. యూదులూ మైనారిటీలను వేధించేందుకు, సమాజం నుంచి పౌర జీవితం నుంచి వెలివేసేందుకు నాజీ పాలకులు తమ పథకంలో న్యాయ వ్యవస్థను కూడా భాగంగా చేసుకున్నారు. ధైర్యశాలులైన ఏ కొంత మందినో మినహాయిస్తే అది కూడా అందుకు అనుగుణంగా పనిచేసింది. జడ్జిలు, ప్రాసిక్యూటర్లు ఈ వివక్షతాయుత చట్టాలే అమలు చేశారు. రాజకీయ అవసరాలు, రాజ్యం భావజాలానికి, న్యాయ సూత్రాలకు తిలోదకాలిచ్చారు.

ఇప్పుడు మన దేశంలో హిందూత్వ భావజాలం విషపూరితంగా వ్యాపిస్తున్న నేపథ్యంలో మన ప్రజాస్వామ్య, లౌకిక, రిపబ్లిక్ అలాంటి ప్రమాదకర పరిస్థితినే ఎదుర్కొంటున్నది. న్యాయ వ్యవస్థతో సహా మొత్తం రాజ్యంపై అది ఫాసిస్టు తరహా మెజారిటీ వాదాన్ని రుద్దాలని చూస్తుంది. న్యాయ వ్యవస్థతో సహా అన్ని రంగాలూ ఈ ముప్పును ఎదుర్కొంటున్నాయి. ఇంకా దాన్ని విస్మరించడమంటే వినాశాన్ని కొనితెచ్చుకోవడమే. ఒక వ్యాఖ్యాత దీనిపై గగుర్పాటు కలిగేలా ఇలా హెచ్చరిక చేశారు: "కోర్టులు కూడా హిందుత్వ తర్కం మొదలెట్టడం అంటే మనం దిగులు పడవలసిన సమయం వచ్చిందన్న మాటే. ఇప్పటికే మన నెత్తి పైకి కూడా నీళ్ళు వచ్చేశాయి...". కనుక మనం ఈ ప్రమాదకర పోకడను అడ్డుకుని వెనక్కు కొట్టకపోతే దాని కబంధ హస్తాల్లో చిక్కుకు పోవలసిందే.

(జులై 28-ఆగస్టు3 'పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

విశ్లేషణ

సుప్రీం కోర్టు ప్రశ్నలకు సమాధానాలేవి?

సంజయ్ హెగ్డే

ఎన్నికలు ప్రజలకు దేశంతో ఉన్న బంధాన్ని వ్యక్తం చేస్తాయి. ప్రజాస్వామ్యంలో ప్రజలు తమ బంధాన్ని రుజువు చేసుకోనవసరం లేదు. వారు ఓటు వేయడమే వారి బంధానికి రుజువు. మనం పౌరులం అని రాజ్యాంగం ప్రకటించినందు వలన మనం పౌరులమయ్యాం తప్ప మన జనన ధృవీకరణ పత్రాలను సమర్పించినందువలన కాదు. ఓటు అనేది కేవలం ఒక డాక్యుమెంట్ కాదు. అది ఒక ప్రకటన. మనం అందరమూ సమానమేనన్న ప్రకటన అది. ఒక వ్యక్తికి ఒకటే ఓటు ఉంటుందని, ఆ ఓటు విలువ ఒక్కటేనని ఆ ప్రకటన చెప్తుంది. 140 కోట్ల మందిలో నాది ఒక్క ఓటే అయినప్పటికీ, ఈ గణతంత్ర వ్యవస్థలో నాకూ సమానమైన హక్కు ఉంది. నువ్వు, నేను, ప్రతీ భారతీయుడూ సమాన భాగస్వాములమే. మనకు ఈ దేశం యాజమాన్యంలో ఉన్న హక్కు, ఆ హక్కును వినియోగించుకోవడం కోసం ఎన్నికల్లో పాల్గొనడం అనేది ఇప్పుడు ప్రమాదాన్ని ఎదుర్కొంటోంది.

బీహార్‌లో భారత ఎన్నికల కమిషన్ ఓటర్ల జాబితాకు "ప్రత్యేక తీవ్ర సవరణ" (స్పెషల్ ఇన్టెన్సివ్ రివిజన్ - ఎస్‌ఐఆర్)ను చేపట్టిన దరిమిలా దానిపై సుప్రీం కోర్టులో దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు విచారణకు చేపట్టింది. విచారణలో వాదోపవాదాల సందర్భంగా సుప్రీం ధర్మాసనం పలు ప్రశ్నలను సంధించింది. ఈ ప్రశ్నలు ఒక్కోసారి మృదువుగా, మరోసారి కరుకుగా ఉంటున్నాయి. "ఈ ఎస్‌ఐఆర్ గురించి దేశంలో ప్రజానీకం ఏమనుకుంటున్నారు?", "కొత్త డాక్యుమెంట్ల అవసరం ఉన్నట్టుండి ఇప్పుడే ఎందుకు ముంచుకొచ్చింది?", "ఇప్పుడే ఎందుకు?", "ఈ కొత్త డాక్యుమెంట్లను సమర్పించలేకపోతే ఆ లక్షలాది మంది పరిస్థితి ఏమిటి?"...ఇలాంటి ప్రశ్నలతో సుప్రీంకోర్టు ఎన్నికల కమిషన్ డొక్కలో మోచేత్తో పొడుస్తూనే వుంది. ఐనప్పటికీ, ఎన్నికల కమిషన్ నుంచి వస్తున్న ప్రతిస్పందన సుప్రీంకోర్టు వ్యక్తం చేస్తున్న ఆందోళనలకు సమాధానాలు ఇచ్చేదిగా లేదు. ఎన్నికల కమిషన్ ఈ ఎస్‌ఐఆర్ కేవలం ఒక సాంకేతికపరమైన చర్య మాత్రమేనంటూ పదే పదే చెప్తోంది. కాని అసలు వాస్తవాలు వేరుగా ఉన్నాయి. తన విధానాన్ని ఎన్నికల కమిషన్ అమలు చేస్తున్న తీరు చూస్తే తెర వెనుక కథ వేరుగా కనిపిస్తోంది.

బీహార్‌లో ఎస్‌ఐఆర్ కోసం ఇప్పుడు ప్రతీ ఓటరూ తన పౌరసత్వాన్ని కొత్తగా నిరూపించే డాక్యుమెంటును సమర్పించాలి. అది కూడా ఒక నెల రోజుల వ్యవధిలో లేదా ఓటరు జాబితా నుండి పేరు తొలగించబడుతుంది. ఓటరు జాబితాను పక్కాగా తయారు చేయడమే ఈ ఎస్‌ఐఆర్ లక్ష్యం అని పైకి ప్రకటిస్తున్నారు. కాని పేర్లను తొలగించడమే దాని అసలు పర్యవసానంగా ఉంది. ఇదేదో పాలనాపరంగా రికార్డుల దుమ్ము దులిపి మళ్ళీ సర్దుకోవడం వంటిది కాదు. పౌరుల ఎడల వ్యవహరించే తీరు యొక్క సైద్ధాంతిక ప్రాతిపదికే మారిపోయింది. ఇంతవరకూ ప్రతీ ఒక్కరినీ ఓటరుగా ఎలా నమోదు చేయాలి అన్న దృష్టి నుండి వ్యవహరించేవారు. ఇప్పుడు దానికి పూర్తి భిన్నంగా ఓటర్లు కానివారిని పట్టుకోవడం ఎలా అన్న దృష్టితో వ్యవహరిస్తున్నారు. మన రాజ్యాంగం నిర్దేశించిన 'సార్వత్రిక వయోజన ఓటు హక్కు' అన్న భావన నుండి ఎన్నికల కమిషన్ చాలా దూరంగా జరుగుతోంది.

రాజ్యాంగం ఇచ్చిన హామీలను పట్టించుకోకపోవడం

భారతదేశం ఒక గణతంత్రంగా ఆవిర్భవించినప్పుడు అది ఒక విప్లవాత్మకమైన అడుగు వేసింది. చదువు, ఆదాయం, కులం, ఆడ-మగ తేడా వంటి వేటితోనూ నిమిత్తం లేకుండా వయోజనులందరికీ అది ఓటు హక్కు కల్పించింది. దీనిపై రాజ్యాంగ సభ చాలా వివరంగా చర్చించింది. ఇటువంటి హక్కును కల్పించగల స్థితిలో దేశం సిద్ధంగా ఉందా అని పలువురు సభ్యులు సందేహాలు వ్యక్తం చేశారు. ఐతే, డా.బి.ఆర్. అంబేద్కర్ తదితరులు సామాజిక, ఆర్థిక సమానత్వం సాధించడానికి తొలి అడుగు రాజకీయ సమానత్వం తోటి మాత్రమే పడుతుంది అని నొక్కి చెప్పారు.

ఈ సూత్రాన్ని మొదటి ప్రధాన ఎన్నికల కమిషనర్ సుకుమార్ సేన్ (మార్చి 21, 1950-డిసెంబర్ 18, 1958) ఆచరణలో పెట్టారు. అప్పటికి దాదాపు 17 కోట్ల 30 లక్షల మంది వయోజనులు ఉన్నట్టు అంచనా. వారిలో అత్యధికులు నిరక్షరాస్యులు. వారందరినీ ఎన్నికల ప్రక్రియలో భాగస్వాముల్ని చేయడంలో ఆయన నవ్యత్వాన్ని ప్రదర్శించారు. అభ్యర్థులకు గుర్తులు కేటాయించి ఎన్నికలలో అందరూ తేలికగా పాల్గొనేలా ఎన్నికల ప్రక్రియను రూపొందించారు. అంతేకాని ఎన్నికలు ఒక కష్టమైన ప్రక్రియగా తయారు చేయలేదు. భారతదేశపు మొట్టమొదటి ఎన్నికలు పూర్తిగా ఏ లోపమూ లేకుండా జరిగాయని చెప్పలేకపోవచ్చును కాని అవి ప్రజలందరినీ భాగస్వాముల్ని చేయడానికి వీలుగా జరిగాయి. కాని దానికి పూర్తి వ్యతిరేక దిశగా ప్రస్తుతం భారతదేశ 26వ ముఖ్య ఎన్నికల అధికారి గ్యానేష్ కుమార్ వ్యవహారం ఉంది. ఓటరుగా నమోదు కావాలంటే జనన ధృవీకరణ పత్రాలు, పాస్‌పోర్టులు వంటివి చూపించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇవి జనాభాలో అతి కొద్ది మంది వద్ద మాత్రమే ఉంటాయి. లక్షలాది మంది తమ ఓటు హక్కును రుజువు చేసుకోవడానికి వీలు లేని విధంగా ఎన్నికల కమిషన్ ఈ నిబంధన విధించింది. పేదల్లో అత్యధికుల వద్ద ఉండే ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు వంటివి గుర్తించబోమని ప్రకటించింది. బీహార్‌లో దాదాపు 65 లక్షల మంది తమ ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఏర్పడింది.

ఇదేదో ఒక్క బీహార్ లోనే జరుగుతున్న వ్యవహారం కాదు. ఇటువంటిదే అస్సాంలో కూడా చూశాం. లుంగీ కట్టుకుని బెంగాలీ మాట్లాడే ముస్లిం ప్రజలందరినీ "సందేహాస్పద ఓటర్లు"గా ఎన్నికల కమిషన్ అధికారులు ముద్ర వేశారు. దాంతో వేలాదిమంది ఉన్నట్టుండి ఏ రాష్ట్రానికీ చెందనివారుగా మారిపోయారు. విదేశీయులను నిర్ధారించే ట్రిబ్యునళ్ళ ముందు వారంతా తాము ఈ దేశానికి చెందిన పౌరులమేనంటూ వేడుకుంటూ ఆ వాస్తవాన్ని రుజువు చేసుకునే అవకాశం ఏదీ కనిపించక నిరాధారంగా నిలిచారు. ట్రిబ్యునళ్ళు వారందరినీ విదేశీయులుగా ప్రకటించాయి. కాని ఏ దేశమూ వారిని తమ పౌరులుగా స్వీకరించడానికి సిద్ధంగా లేదు. చెత్తను ఇంటి ఆవలకు పారబోసినట్టుగా వారిలో చాలా మందిని నిర్దాక్షిణ్యంగా దేశ సరిహద్దులకు ఆవలగా నెట్టేశారు.

ఇప్పుడు బీహార్‌లో ఇదే పొరపాటు మళ్ళీ జరిగే ప్రమాదం ఉంది. ఈ రాష్ట్రం పేదది. తరచూ వరదలపాలౌతూ ఉంటుంది. ఇక్కడ వ్యవస్థాపరమైన ఏర్పాట్లు చాలా బలహీనంగా ఉన్నాయి. అటువంటి రాష్ట్రంలో వానాకాలంలో చాలా తక్కువ వ్యవధిలో డాక్యుమెంట్లను సమర్పించాల్సిందేనని ఆదేశించడం అనేది ఏదో సరైన ప్లాను లేనందువల్ల జరిగిందని సరిపెట్టుకోలేం. ఇది పేదలను, బలహీన వర్గాలను బ్యాలట్ బాక్సుకు దూరం చేయడానికి ఉద్దేశపూర్వకంగా గాని, వేరేగా కాని, విధించిన ఆంక్ష. ఎవరు ఈ దేశపౌరులు కారో వారిని గుర్తించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. కాని అది కాస్తా ఇప్పుడు రివర్స్ అయింది. తాము ఈ దేశపౌరులమేనని రుజువు చేసుకునే బాధ్యత ప్రజలది అయింది. ఇదేదో సాంకేతికపరమై అంశంగా చెప్పుకోవచ్చు కాని దానికోసం నైతికంగా, ప్రజాస్వామ్య పరంగా ఈ దేశం భారీ మూల్యాన్ని చెల్లించుకోవలసి వస్తుంది.

చరిత్ర చేసే హెచ్చరికలు, నేర్పే పాఠాలు

19వ శతాబ్దం చివరి భాగం నుండి 20వ శతాబ్దం మధ్య కాలం వరకూ అమెరికాలో జిమ్ క్రో శకం నడిచింది. అక్కడ ఆఫ్రికన్-అమెరికన్లు పెద్ద సంఖ్యలో తమ ఓటు హక్కును కోల్పోయారు. అలా చేయడం కోసం వారికి భాషా పరీక్షలు, పోల్ ట్యాక్స్‌లు వంటివి విధించారు. పాలనాపరంగా చిక్కులు కల్పించారు. ఇదంతా చట్టబద్ధమైన ముసుగులోనే చేశారు. కాని దీని వెనుక అసలు ఉద్దేశ్యం మాత్రం పూర్తిగా రాజకీయమే. ఆ తర్వాత ఫెడరల్ ప్రభుత్వం జోక్యం కల్పించుకుని "రేనాల్డ్స్ వర్సెస్ సిమ్స్" (1964) కేసులో ఇచ్చిన తీర్పుతో, 1965లో చేసిన "ఓటింగ్ హక్కు చట్టం"తో సార్వత్రిక ఓటు హక్కు నిజంగా సార్వత్రికంగా అమలయ్యేలా చేసింది.

భారతదేశంలో కూడా అటువంటి చట్టబద్ధమైన రక్షణలు ఉన్నాయి. 2024లో "మహమ్మద్ రహీం ఆలీ వర్సెస్ స్టేట్ ఆఫ్ అస్సాం" కేసు (2024)లోను, "లాల్ బాబు హుస్సేన్ వర్సెస్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్" (1995) కేసులోను సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలు స్పష్టంగా ఉన్నాయి. ఒక వ్యక్తికి ఓటు హక్కును నిరాకరించడం అనేది నిబంధనల ప్రకారం మాత్రమే జరగాలి తప్ప ఏకపక్షంగా చేస్తే అది రాజ్యాంగ విరుద్ధం ఔతుంది. కాని ఇప్పుడు మనం బీహార్‌లో అందుకు విరుద్ధంగా, అత్యంత బలహీనులు చాలా క్లిష్టమైన విధివిధానాల సముద్రాన్ని దాటుకుని తమ ఓటు హక్కును నిరూపించుకోవలసిన పరిస్థితిని చూస్తున్నాం.

విచారణ సమయంలో సుప్రీం కోర్టు చాలా సూటిగా ఈ విధానం వలన కలిగే పర్యవసానాల మానవీయ కోణం గురించి ఎన్నికల కమిషన్‌ను ప్రశ్నించింది. కాని ఎన్నికల కమిషన్ ప్రతిస్పందనలో ఎటువంటి మానవీయ దృష్టి లేదు. కేవలం దానిని ఒక పాలనాపరమైన అంశంగా మాత్రమే ఎన్నికల కమిషన్ పరిగణించింది. సామాజిక వాస్తవికతలతో సంబంధం లేకుండా సాంకేతిక విషయాల గురించి, విధించిన గడువుల గురించి మాత్రమే అది ప్రస్తావించింది.

పక్కాగా ఓటర్ల జాబితాను రూపొందించడం ఒక్కటే ఎన్నకల కమిషన్ ముందున్న బాధ్యత కాదు. స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా ఎన్నికలను నిర్వహించాల్సిన బాధ్యత కూడా దాని ముందు ఉంది. అలా ఎన్నికలు జరగాలంటే ఓటు హక్కును వినియోగించుకునే పరిస్థితి కల్పించాలి తప్ప అందుకు ఆటంకాలు సృష్టించకూడదు. ఈ విషయంలో ఎన్నికల కమిషన్ విఫలమౌతోంది. ఇక సుప్రీంకోర్టు ఎన్నికల కమిషన్‌ను ఇప్పటిలా మోచేత్తో పొడిచి దాని బాధ్యతను గుర్తు చేసేవరకే పరిమితం కాకుండా ఆదేశాలు ఇవ్వడానికి సిద్ధపడాలి. లక్షలాది మంది ఓటు హక్కును కోల్పోతుంటే మెత్తమెత్తగా వ్యవహరించడం వలన ప్రయోజనం ఉండదు.

ఎన్నికల కమిషన్ ప్రస్తుత వ్యవహార శైలి ఇదే విధంగా కొనసాగితే మనం ఒక ప్రమాదకరమైన పరిస్థితిలో పడతాం. అన్ని డాక్యుమెంట్లూ కలిగివుండే పట్టణవాసులకు, ఉద్యోగస్తులకు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు మాత్రమే ఉండే హక్కుగా ఓటు హక్కు దిగజారిపోతుంది. పేదలు, నిర్వాసితులు, ఏ డాక్యుమెంట్లూ లేని అత్యధిక సంఖ్యాకులు మినహాయించబడతారు. అప్పుడు రాజకీయ పార్టీలు ఆ ఓటు హక్కు కలిగినవారి గురించి మాత్రమే పట్టించుకోవడం ప్రారంభిస్తాయి. విధానాల రూపకల్పనలో, సంక్షేమం అమలులో, న్యాయం చేయవలసిన సందర్భాల్లో ఓట్లు లేనివారు విస్మరించబడతారు. మనం ఇక్కడ మాట్లాడుతున్నది కేవలం ఓటరు జాబితా గురించి కాదు. మనం అధికారం గురించి మాట్లాడుతున్నాం. ఎవరికి అధికారం ఉంది? ఎవరు అధికారాన్ని నిర్ణయిస్తారు? ఎవరు నిర్ణయించలేని అశక్తులుగా మిగిలిపోతారు?

నిశ్శబ్ద నియంతృత్వం

నిరంకుశత్వాన్ని అమలు చేయాలంటే సైనిక ట్యాంకులేమీ రోడ్ల మీదకు తేనవసరం లేదు. నిశ్శబ్దంగా నిరంకుశత్వం ఇప్పుడు అమలు జరుగుతూనే వుంది. పౌరుల పేర్లు అదృశ్యం అయిపోతాయి. అందుకోలేని గడువులు విధించబడతాయి. సమాధానాలు లేని ప్రశ్నలు ముందుకొస్తాయి. రాజ్యాంగ యంత్రం పౌరసత్వాన్ని ఒక హక్కుగా కాక, దయతో ప్రసాదించేదిగా చూస్తుంది. ఈ పరిస్థితిని ప్రతిఘటించడం అవసరం. ఆ ప్రతిఘటన కేవలం న్యాయస్థానం నుంచి మాత్రమే కాదు, పౌరుల నుండి, పౌర సంఘాల నుండి, పార్లమెంటు వేదిక నుండి తలెత్తాలి. ఓటు హక్కు ప్రజలకు చెందిన హక్కు అని, అది కేవలం కాగితాలపై మాత్రమే ఉండే వ్యవహారం కాదని స్పష్టం చేస్తూ, మనం ఆ హక్కును నిలబెట్టుకోవాలి. నడిరోడ్ల మీద, సమాజంలో, సుప్రీంకోర్టులో ఈ భారతమాత తన బిడ్డలందరికీ చెందుతుందని గట్టిగా ప్రకటించాలి. ఆ తల్లి మతం ప్రాతిపదికన గాని, ఆర్థిక తారతమ్యాలను బట్టి గాని తన బిడ్డల మధ్య వివక్షత పాటించదని, అందరికీ తన రక్షణ అందిస్తుందని ఎలుగెత్తి చాటాలి.

"భారతదేశం ప్రజాస్వామ్య దేశంగా ఎలా రూపొందింది"? అన్న తన గ్రంథంలో చరిత్రకారుడు ఆర్నిట్ షనీ, సార్వత్రిక ఓటు హక్కు అనేది ఒక పాలనాపరమైన యాదృచ్ఛిక ఘటన కాదని, అదొక ముందుచూపుతో తీసుకున్న నిర్ణయం అని తెలియజేశాడు. ఒక వలసవాద మనస్తత్వంతో ఉన్న దేశాన్ని, అధికార యంత్రాంగాన్ని, ఆ నిర్ణయం ప్రజాస్వామిక మనస్తత్వం వైపు మార్చిందని తెలిపాడు. కాపలా కాసే పేరుతో ఈ గొప్ప విజయాన్ని ఇప్పుడు దెబ్బ తీస్తుంటే మనం ఉపేక్షించరాదు.

ఎన్నికలంటే అదేదో ఎంట్రన్స్ పరీక్ష లాంటిది కాదని ఎన్నికల కమిషన్ గుర్తించాలి. ఎన్నికలు ప్రజలకు దేశంతో ఉన్న బంధాన్ని వ్యక్తం చేస్తాయి. ప్రజాస్వామ్యంలో ప్రజలు తమ బంధాన్ని రుజువు చేసుకోనవసరం లేదు. వారు ఓటు వేయడమే వారి బంధానికి రుజువు. మనం పౌరులం అని రాజ్యాంగం ప్రకటించినందు వలన మనం పౌరులమయ్యాం తప్ప మన జనన ధృవీకరణ పత్రాలను సమర్పించినందువలన కాదు.

ఓటు అనేది కేవలం ఒక డాక్యుమెంట్ కాదు. అది ఒక ప్రకటన. మనం అందరమూ సమానమేనన్న ప్రకటన అది. ఒక వ్యక్తికి ఒకటే ఓటు ఉంటుందని, ఆ ఓటు విలువ ఒక్కటేనని ఆ ప్రకటన చెప్తుంది. 140 కోట్ల మందిలో నాది ఒక్క ఓటే అయినప్పటికీ, ఈ గణతంత్ర వ్యవస్థలో నాకూ సమానమైన హక్కు ఉంది. నువ్వు, నేను, ప్రతీ భారతీయుడూ సమాన భాగస్వాములమే. మనకు ఈ దేశం యాజమాన్యంలో ఉన్న హక్కు, ఆ హక్కును వినియోగించుకోవడం కోసం ఎన్నికల్లో పాల్గొనడం అనేది ఇప్పుడు ప్రమాదాన్ని ఎదుర్కొంటోంది.

(వ్యాసకర్త సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది)
/ 'ది హిందూ' వ్యాసానికి స్వేచ్ఛానువాదం /

అండమాన్ నికోబర్‌లో నౌకల నిర్మాణ పనులు కొనసాగించాలి

- కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్‌కు సిపిఎం వినతి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

అండమాన్ నికోబర్‌లో 1,200 మంది ప్రయాణీకుల సామర్థ్యం గల రెండు నౌకల (1,000 మెట్రిక్ టన్నుల కార్గో సామర్థ్యంతో) నిర్మాణ పనులను కొనసాగించాలని సిపిఎం కోరింది. ఈ మేరకు శుక్రవారం కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్‌కు సిపిఎం ఎంపి ఆర్. సచ్చితానందంతో కలిసి సిపిఎం అండమాన్ నికోబర్ రాష్ట్ర కార్యదర్శి డి.అయ్యప్పన్ వినతి పత్రం సమర్పించారు. అవసరం లేదనే పేరుతో ఈ రెండు నౌకల నిర్మాణాలను నిలిపివేయాలని కొచ్చిన్ షిప్‌యార్డ్‌ను కేంద్ర ప్రభుత్వం ఆదేశించిందని గుర్తు చేశారు. అయితే ఈ రెండు నౌకల నిర్మాణం జరిగితే అండమాన్ నికోబార్ దీవులల్లోని నిరుద్యోగులకు 200 నుండి 300 వరకూ ఉద్యోగాలు లభిస్తాయన్నారు. శాశ్వత రోస్టర్‌లో కొత్త సిబ్బంది నియామకం జరగడం లేదని, దీవుల్లో నిరుద్యోగ నావికుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో ప్రస్తుతం అండమాన్ నికోబర్ దీవుల అడ్మినిస్ట్రేషన్ నడుపుతున్న నౌకల్లో శాశ్వత ప్రాతిపదికన నావికులను నియమించాలని డిమాండ్ చేశారు.

కానిస్టేబుల్ నియామక నోటిఫికేషన్‌పై పిటిషన్ కొట్టివేత

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కానిస్టేబుల్ నియామక నోటిఫికేషన్‌పై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. హోమ్ గార్డు ఎంపిక ప్రక్రియపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను శుక్రవారం సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పంకజ్ మిట్టల్, జస్టిస్ బలచంద్ర వరాలే ధర్మాసనం విచారించింది. ఎపి హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను అదే హైకోర్టు డివిజన్ బెంచ్ కొట్టేసిందని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ఈ ఏడాది జూన్‌లో మొదలైన ఎంపిక ప్రక్రియ, శుక్రవారంతో ముగిసినట్లు తెలిపింది. శుక్రవారం ఉదయం ఫలితాలను కూడా విడుదల చేసినట్లు కేంద్ర ప్రభుత్వం కూడా తెలిపింది. దీంతో పోలీసు నియామక ఫలితాలు కూడా ప్రకటించిన నేపథ్యంలో ఈ విషయంలో జోక్యం చేసుకోవడం లేదని ధర్మాసనం స్పష్టం చేసి, పిటిషన్‌ను కొట్టివేసింది.

బెట్టింగ్ యాప్‌లపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీం నోటీసులు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

బెట్టింగ్ యాప్‌లను నిషేధించాలని కోరుతూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కెఎ పాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు శుక్రవారం విచారణ చేపట్టింది. బెట్టింగ్ యాప్‌ల నిషేధం అంశంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణ ఈ నెల 18వ తేదీకి వాయిదా వేసింది. గత విచారణలో కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు ఇచ్చినా కౌంటర్ దాఖలు చేయకపోవడంపై సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. కేంద్ర ప్రభుత్వ వైఖరి తెలుసుకునేందుకు మరొక అవకాశం ఇస్తున్నామని హెచ్చరించింది. బెట్టింగ్ యాప్‌ల నిషేధాన్ని కేంద్రం సమర్థిస్తుందా?, వ్యతిరేకిస్తుందా? ఎలాంటి యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తుందో చూద్దామని సుప్రీంకోర్టు చెప్పింది. తదుపరి విచారణలో మధ్యంతర ఆదేశాలు ఇస్తామని స్పష్టం చేసింది. సినిమా హీరోలు, సెలబ్రిటీలు బెట్టింగ్ యాప్‌లను ఎండార్స్ చేయకుండా నిషేధం విధించేలా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కెఎ పాల్ ఈ పిటిషన్‌లో కోరారు. బెట్టింగ్ యాప్‌లతో ఎంతోమంది అమాయక యువకులు నష్టపోతున్నారని సుప్రీంకోర్టు దృష్టికి కెఎ పాల్ తీసుకెళ్లారు.

భారత మార్కెట్లకు ట్రంప్ నష్టాలు

- సెన్సెక్స్ 586 పాయింట్ల పతనం

ముంబయి : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై విధించిన అధిక సుంకాలు దేశీయ స్టాక్ మార్కెట్లను వరుసగా ఒత్తిడికి గురి చేస్తోన్నాయి. భారత్‌పై 25 శాతం టారిఫ్‌లు విధించడంతో ఇన్వెస్టర్లలో విశ్వాసం దెబ్బతింది. అధిక సుంకాలు ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపొచ్చనే అంచనాల్లో ఇన్వెస్టర్లు అమ్మకాలకు మొగ్గు చూపుతున్నారు. దీంతో శుక్రవారం బిఎస్ఇ సెన్సెక్స్ 586 పాయింట్ల నష్టంతో 80,599.91కు పరిమితమయ్యింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 203 పాయింట్ల పతనంతో 24,565 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో సన్‌ఫార్మా, టాటా స్టీల్, మారుతీ సుజుకీ, టాటా మోటార్స్, ఇన్ఫోసిస్ షేర్లు అధికంగా నష్టపోయిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. మరోవైపు విదేశీ మదుపర్ల అమ్మకాలు కొనసాగుతుండడం, బలహీన త్రైమాసికాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీల్లో అమ్మకాల ఒత్తిడిని కొనసాగింది. బిఎస్ఇలో లిస్టెడ్ కంపెనీల మొత్తం విలువ ఒక్క రోజులోనే దాదాపు రూ.6 లక్షల కోట్లు ఆవిరై రూ.444 లక్షల కోట్లకు తగ్గిపోయింది.

బీహార్‌లో 65 లక్షల ఓటర్లు మిస్సింగ్

- ఎస్ఐఆర్ అనంతరం ముసాయిదా విడుదల చేసిన ఎన్నికల సంఘం
- 7.24 కోట్లకు తగ్గిన మొత్తం ఓటర్లు
- సెప్టెంబరు 1లోగా అభ్యంతరాల వెల్లడి

పాట్నా/ న్యూఢిల్లీ : ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ పూర్తయిన తర్వాత బీహార్‌లో ఓటర్ల జాబితా ముసాయిదాను ఎన్నికల కమిషన్ శుక్రవారం ప్రకటించింది. ఇందులో మొత్తంగా 65 లక్షల ఓటర్లను తొలగించినట్లు వెల్లడైంది. ఎస్ఐఆర్ ప్రక్రియ చేపట్టక ముందు రాష్ట్రంలో మొత్తం నమోదిత ఓటర్ల సంఖ్య 7.9 కోట్లుగా ఉండగా, తాజా ముసాయిదాలో అది 7.24 కోట్లకు తగ్గింది. రాజధాని పాట్నాలో అత్యధికంగా 3.9 లక్షలు, మధుబనీలో 3.52 లక్షలు, ఈస్ట్ చంపారన్‌లో 3.16 లక్షలు, గోపాల్‌గంజ్‌లో 3.10 లక్షల ఓటర్లు సంబంధిత దస్త్రాలను అందించకపోవడంతో వారిని ఈ జాబితాలో చేర్చలేదని ఇసి వెల్లడించింది. మొత్తం జాబితాలో 22.34 లక్షల మంది ఓటర్లు చనిపోయారని, 36.28 లక్షల మంది ఇతర ప్రాంతాలకు తరలివెళ్లడం లేదా ఆయా చిరునామాలో లేరని ఇసి పేర్కొంది. మరో 7.01 లక్షల మంది ఒకటి కన్నా ఎక్కువసార్లు నమోదు చేసుకున్నట్లు గుర్తించామని తెలిపింది. రాష్ట్రంలో 243 అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 90,817 పోలింగ్ స్టేషన్లలో ఈ ప్రక్రియను పూర్తి చేసినట్లు ఇసి తెలిపింది. ఈ సమాచారాన్ని రాజకీయ పార్టీలతో కూడా పంచుకున్నట్లు వెల్లడించింది. కాగా ప్రతిపక్షాలు ఈ ప్రక్రియను తీవ్రంగా నిరసిస్తున్నాయి. దీనిపై పార్లమెంట్‌లో చర్చ జరగాలని పట్టుబడుతున్నాయి. శుక్రవారం ఉదయం 11 గంటలకు జాబితాను విడుదలచేసి మధ్యాహ్నం 3గంటల కల్లా ఇసి వెబ్‌సైట్‌లో పెట్టారు. అంతకుముందు ఓటర్లనుద్దేశిస్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఒక సందేశాన్ని విడుదల చేశారు. గుర్తింపు పొందిన రాజకీయపార్టీలన్నింటికీ డిజిటల్ కాపీలతో పాటూ హార్డ్ కాపీలను కూడా అందచేయనున్నట్లు తెలిపారు. ముసాయిదాను ప్రచురించిన నేపథ్యంలో ఇక దీనిపై గల అభ్యంతరాలను సెప్టెంబరు 1లోగా తెలియచేయాల్సి వుంటుంది. తమ పేర్లను తప్పుగా తొలగించారని భావించిన పక్షంలో వారు నేరుగా సంబంధిత అధికారులను కలిసి మాట్లాడవచ్చని తెలిపారు.

దేశ ద్రోహానికి తక్కువేమీ కాదు : రాహుల్

బీహార్‌లో కేంద్ర ఎన్నికల సంఘం (సిఇసి) చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బిజెపి కోసం సిఇసి ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆరోపించిన ఆయన.. దాన్ని రుజువు చేసేందుకు తమ వద్ద అణు బాంబు లాంటి ఆధారాలున్నాయని శుక్రవారం మరోమారు ప్రకటించారు. 'రాష్ట్ర స్థాయి నుంచి ఓట్ల చౌర్యం జరుగుతోంది. మధ్యప్రదేశ్, మహారాష్ట్రతో పాటు లోక్‌సభలో ఎన్నికల్లోనూ అక్రమాలు జరిగాయి. ఓటరు సవరణ చేపట్టి కోట్లాది మంది కొత్త ఓటర్లను అదనంగా చేరుస్తున్నారు. దీనిపై మరింత లోతుగా అధ్యయనం చేస్తే.. ఇసి గురించి బయటపడింది. ఆరు నెలల పాటు మేం సొంతంగా దర్యాప్తు జరిపి అణు బాంబు లాంటి ఆధారాలను గుర్తించాం. ఆ బాంబు పేలిన రోజు ఎన్నికల సంఘం దాక్కోవడానికి అవకాశమే ఉండదు' అని రాహుల్ పేర్కొన్నారు. బిజెపి కోసమే ఇసి ఈ ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఇది దేశ ద్రోహం కంటే తక్కువేం కాదు. దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న ఏ ఒక్కరినీ వదిలిపెట్టేది లేదు. అధికారులు రిటైర్ అయినా.. ఎక్కడ దాక్కొన్నా కనిపెడతాం" అని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. అయితే రాహుల్ ఆరోపణలను ఇసి తీవ్రంగా ఖండించింది. నిరాధారమైన మాటలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని ఇసి పేర్కొంది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియ చేపట్టిన సంగతి తెలిసిందే. అనంతరం ముసాయిదా ఓటరు జాబితాను ఇసి శుక్రవారం విడుదల చేసింది. అప్రజాస్వామిక విధానాల్లో చేపడుతున్న ఈ ప్రక్రియను ముందు నుంచీ ప్రతిపక్షాలు వ్యతిరేకిస్తూనేవస్తున్నాయి. మూకుమ్మడిగా ఓటర్ల తొలగింపులు, చేర్పులు ఉంటే తాము ఆ క్షణమే జోక్యం చేసుకోవాల్సివుంటుందని సుప్రీంకోర్టు కూడా ఎన్నికల సంఘాన్ని హెచ్చరించింది.

ఉపరాష్ట్రపతి రేసులో నితీష్‌కుమార్, శశిథరూర్!

న్యూఢిల్లీ : ఉపరాష్ట్రపతిగా జగదీప్ ధన్‌ఖర్‌కు మరో రెండేళ్ల పదవీ కాలం ఉన్నప్పటికీ ఆయన రాజీనామాతో దేశంలో రెండో అత్యున్నత స్థానం ఖాళీ అయింది. ఈ నేపథ్యంలో తదుపరి ఉపరాష్ట్రపతి ఎవరనే అంశంపై విస్తృతంగా చర్చ జరుగుతుంది. అధికార పార్టీ పలువురి పేర్లను పరిశీలిస్తున్నట్లు సమాచారం. అందులో బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వీరితోపాటు జెడియు ఎంపి, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్ కూడా ఉపరాష్ట్రపతి రేసులో ఉన్నారు. అలాగే, జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనా పేర్లు కూడా ఈ రేసులో వినిపిస్తున్నాయి. అంతేకాకుండా ఇప్పుడు అనూహ్యంగా కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేరు కూడా రేసులోకి వచ్చింది. దీంతో ఈ పదవి చేపట్టబోయేది ఎవరన్నది ఆసక్తికరంగా మారింది.

ఓటర్లు వీరే

ఉపరాష్ట్రపతి పదవి కోసం నిర్వహించే పోలింగ్‌లో ఎలక్టోరల్ కాలేజీగా పిలవబడే ఓటర్ల జాబితాలోని సభ్యులు మాత్రమే ఓటు హక్కు వినియోగించుకుంటారు. ఆ వివరాల ప్రకారం..రాజ్యాంగంలోని ఆర్టికల్ 66 ప్రకారం 233 మంది రాజ్యసభ సభ్యులు (ప్రస్తుతం ఐదు స్థానాలు ఖాళీగా ఉన్నాయి), 12 మంది రాజ్యసభ నామినేటెడ్ సభ్యులు, 543 మంది లోక్‌సభ సభ్యులు (ప్రస్తుతం ఒక స్థానం ఖాళీగా ఉంది). సాధారణంగా మొత్తం 788 మంది ఓట్లు హక్కును వినియోగించుకోవాల్సి ఉంది. అయితే ఇందులో ఆరు ఖాళీలతో ప్రస్తుతం 782 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

నితీశ్ కుమార్, శశిథరూర్

సంచరించే స్వేచ్ఛ రాజ్యాంగ హక్కు

- ప్రఖ్యాత ఆర్థిక వేత్త అమర్త్యసేన్
- బెంగాలీ వలస కార్మికుల బలవంతపు తరలింపుపై ఆందోళన

కోల్‌కతా : కేవలం బెంగాలీలకే కాదని, ప్రతి భారతీయుడికీ భారతదేశంలో ఎక్కడికైనా వెళ్ళే హక్కును రాజ్యాంగం కల్పించిందని ప్రఖ్యాత ఆర్థిక వేత్త, నోబెల్ బహుమతి గ్రహీత అమర్త్యసేన్ అన్నారు. ప్రస్తుతం దేశంలో బెంగాలీ మాట్లాడే వలస కార్మికులను బలవంతంగా తరలిస్తున్న నేపథ్యంలో తలెత్తిన వివాదంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఎక్కడికి కావాలనుకుంటే అక్కడికి వెళ్లే స్వేచ్ఛ, స్వాతంత్ర్యం ప్రతి పౌరుడికి వుంటుందని అన్నారు. ఆ స్వేచ్ఛను అణచివేసేందుకు జరిగే ప్రయత్నాలను కచ్చితంగా అడ్డుకోవాల్సిందేనని చెప్పారు.

శాంతినికేతన్‌లో తన పూర్వీకుల ఇంటి వద్ద విలేకర్లతో మాట్లాడుతూ ఆయన, బెంగాలీనా, పంజాబీనా, లేక మార్వాడీనా అనేదానితో నిమిత్తం లేకుండా ఎవరికైనా ఈ స్వేచ్ఛ వుంటుందని, తనకు నచ్చిన చోటకు వెళ్ళే, తనకు వచ్చిన భాషలో మాట్లాడడమనేది ఆ వ్యక్తి రాజ్యాంబద్ధమైన హక్కని సేన్ పేర్కొన్నారు.

మన రాజ్యాంగంలో ఎక్కడా కూడా ప్రాదేశిక హక్కుల ప్రస్తావన లేదని అన్నారు. దేశంలో ప్రతి ఒక్కరినీ మనం గౌరవించాలన్నారు. ప్రతి పౌరుడికి సంతోషంగా వుండే హక్కు వుందన్నారు. కేవలం బెంగాలీలనే ఇలా వేధింపులకు గురిచేస్తూ వుంటే మనందరం కచ్చితంగా అభ్యంతరం వ్యక్తం చేయాలన్నారు.

అమెరికాలో పెరుగుతోన్న నిరుద్యోగం

- 4.2 శాతం చేరుకున్న నిరుద్యోగిత రేటు
- అమెరికా లేబర్ స్టాటిస్టిక్స్ బ్యూరో వెల్లడి

వాషింగ్టన్ డి సి : డొనాల్డ్ ట్రంప్ ప్రారంభించిన ప్రపంచ వాణిజ్య యుద్ధ ఫలితాలు అమెరికాకు ప్రతికూలంగా మారుతున్నాయి. శుక్రవారం నాడు అమెరికన్ లేబర్ స్టాటిస్టిక్స్ సంస్థ వెల్లడించిన వివరాల ప్రకారం.. ఆ దేశంలో నిరుద్యోగ రేటు 4.2 శాతం పెరిగిపోయింది. జులై నెలలో కేవలం 73 వేల ఉద్యోగాలు నమోదయ్యాయి. అయితే డౌజోన్స్ సంస్థ లక్ష ఉద్యోగాలు కల్పించినట్లు అంచనా వేసింది. మరోవైపు 2 లక్షల 60 వేల ఉద్యోగాలు తగ్గాయని, ఉత్పత్తిలో పాల్గొనే కార్మికుల శక్తి రేటు 62.2 శాతం తగ్గిందని హౌస్ హోల్డ్ సంస్థ ప్రకటించింది

ఆర్థిక మాంద్య భయాలు

ట్రంప్ టారీఫ్‌ల ప్రభావంతో అమెరికన్ కార్మిక మార్కెట్ వేగంగా దిగజారుతుంది. జులైలో వచ్చిన కొద్దీ ఉద్యోగాలు అత్యధిక శాతం ఆరోగ్య, సామాజిక, సేవా రంగాల్లో మాత్రమే నమోదయ్యాయి. మే, జూన్ నెలల్లో సైతం అంచనాలకు అనుగుణంగా ఉద్యోగాల కల్పన నమోదుకాలేదు. ఈ నివేదికల నేపథ్యంలో వడ్డీ రేట్లు తగ్గుతాయని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఫెడరల్ వడ్డీ రేట్లు తగ్గించాలని ట్రంప్ ఎంత ఒత్తిడి చేసినా వడ్డీ రేట్లు యథాతథమని సెంట్రల్ బ్యాంకు ప్రకటించింది.

మరోవైపు ఎకనామిక్ పాలసీ ఇన్‌స్టిట్యూట్ ప్రొఫెసర్ జోస్ బివెన్ క్రమంగా అమెరికన్ ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి కూరుకుపోవడాన్ని సూచిస్తుందని అభిప్రాయపడ్డారు. ట్రంప్ టారిఫ్ విధానాలు వల్ల కంపెనీలు నియామకాలు తగ్గించటంతో పాటు, లే ఆఫ్‌లు ప్రకటిస్తున్నాయని, ఆర్థిక అనిశ్చితి పెరుగుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

లూలాకు పెరిగిన ప్రజాదరణ

- బ్రెజిల్ అధ్యక్షుడికి 50 శాతానికి పైగా అప్రూవల్
- ట్రంప్ టారిఫ్ వార్ నేపథ్యంలో తాజా పరిణామం
- అట్లాస్ ఇంటెల్ సర్వేలో వెల్లడి



సౌ పాలో : బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డ సిల్వాకు ఆ దేశ ప్రజల్లో మరింత ఆదరణ పెరిగింది. 50 శాతానికి పైగా ప్రజలు ఆయన నాయకత్వం పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. బ్రెజిల్‌పై అమెరికా టారిఫ్ వార్‌కు దిగటం, అందుకు లూలా.. తాము కూడా పరస్పర సుంకాలకు వెనుకాడబోమని తీవ్రంగా ప్రతిస్పందించటం తెలిసిందే. ఈ పరిస్థితుల నేపథ్యంలో లూలాకు ప్రజల మద్దతు (అప్రూవల్) పెరిగింది. అట్లాస్‌ఇంటెల్(బ్లూమ్‌బర్గ్) తాజా పోల్‌లో ఈ విషయం వెల్లడైంది. ఆన్‌లైన్ వేదికగా మొత్తం 7,334 మంది బ్రెజిలియన్లపై ఈ సర్వే జరిపారు. గతనెల 25 నుంచి 28 మధ్య ఇది జరిగింది.

ఈ పోల్ ప్రకారం.. లూలాకు 50.2 శాతం అప్రూవల్ లభించింది. రెండు వారాల క్రితం ఆయనకు ప్రజల మద్దతు 49.7 శాతం ఉండగా.. ఇప్పుడది మరింత పెరగటం గమనార్హం. బ్రెజిల్‌పై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ టారిఫ్ వ్యూహాలు పని చేయలేదనీ, అమెరికా సుంకాల విధింపు నిర్ణయంపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని తాజా పోల్ వివరించింది. లూలా ప్రభుత్వం బాగుంది(గుడ్, గ్రేట్) అని చెప్పినవారి సంఖ్య 43.4 శాతం నుంచి 46.6 శాతానికి పెరిగింది. బ్రెజిల్ అధ్యక్ష ఎన్నికల్లో లూలాకే ఓటు వేస్తామని 47.8 శాతం మంది చెప్పారు. బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సొనారోను న్యాయ విచారణ నుంచి తప్పించే ఉద్దేశంతో ట్రంప్ రచించిన టారిఫ్ వ్యూహం ఆయనకే బెడిసికొట్టిందని విశ్లేషకులు చెప్తున్నారు. ట్రంప్ చర్యలను బ్రెజిల్ ప్రజలు కూడా నిశితంగా పరిశీలించారనీ, అందుకే లూలాకు వారిలో మద్దతు పెరుగుతున్నదని వివరిస్తున్నారు.

చిన్నారిని మా కస్టడీ నుంచి లాగేసుకున్నారు

- రష్యా మహిళ కేసులో సుప్రీంకోర్టు వ్యాఖ్య

న్యూఢిల్లీ : బిడ్డ సంరక్షణపై భారత్‌కు చెందిన భర్త, రష్యాకు చెందిన భార్య చేస్తోన్న న్యాయపోరాటంపై శుక్రవారం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. తమ కస్టడీ నుంచి చిన్నారిని లాగేసుకున్నారని తీవ్రంగా వ్యాఖ్యానించింది. ఈ కేసు దర్యాప్తులో ఢిల్లీ పోలీసుల నిర్లక్ష్యంపై సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. బిడ్డను తీసుకొని దేశం దాటిన రష్యా మహిళను గుర్తించేందుకు ఇంటర్‌పోల్ సహాయం తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. 'ఆ జంట వైవాహికబంధంలో విభేదాలు, బిడ్డ కస్టడీకి సంబంధించిన కేసులు మా వద్ద విచారణలో ఉన్నాయి. తల్లి లేక తండ్రికి ఇంతవరకు చిన్నారి కస్టడీ అప్పగించలేదు. సుప్రీంకోర్టు కస్టడీ నుంచి ఆ బిడ్డను లాగేసుకుపోయారు' అని జస్టిస్ సూర్యకాంత్ నేతత్వంలోని ధర్మాసనం తీవ్రంగా స్పందించింది. అలాగే ఈ కేసు విషయంలో కేంద్ర హోంశాఖ పరిధిలో పనిచేసే ఢిల్లీ పోలీసుల నిర్లక్ష్య వైఖరిని కూడా తీవ్రంగా ఆక్షేపించింది. బాధ్యులైన పోలీసు అధికారులను చట్టం ముందు జవాబుదారీ చేస్తామని హెచ్చరించింది. భర్త ఇచ్చిన ఫిర్యాదుపై వెంటనే స్పందించి ఉంటే.. ఆ మహిళ అంత సులువుగా దేశం దాటి వెళ్లగలిగేవారు కాదని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆమె జాడ గుర్తించేందుకు రష్యాలోని భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలని, ఇప్పటికే లుకౌట్ నోటీసులు ఇచ్చినందున.. ఇక మీదట ఇంటర్‌పోల్ సహాయం తీసుకోవాలని విదేశాంగ శాఖను ఆదేశించింది.

తన నుంచి విడిపోయిన రష్యన్ మహిళ వద్ద ఉన్న బిడ్డ సంరక్షణ కోసం భారత్‌కు చెందిన తండ్రి పోరాడుతున్నారు. గతంలో జారీ చేసిన ఆదేశాలను ఆమె పట్టించుకోలేదని ఇటీవల న్యాయస్థానం దష్టికి ఆయన తీసుకొచ్చారు. గత జులై 7 నుంచి బిడ్డతో పాటు ఆమె ఆచూకీ తెలియడం లేదని, ఆమెను కోర్టు పరిధి నుంచి తప్పించే ప్రయత్నం జరుగుతోందన్నారు. జులై 4న రష్యన్ ఎంబసీ వెనుక ద్వారం నుంచి ఓ దౌత్యాధికారి ఆమెను లోపలికి తీసుకువెళ్లినట్లు తెలుస్తోందన్నారు. దీనిపై కొన్ని రోజులుగా సుప్రీంలో విచారణ జరుగుతోంది.

ఆమె సరిహద్దు దాటి నేపాల్‌లోకి ప్రవేశించి.. అక్కడి నుంచి షార్జా ద్వారా రష్యాకు వెళ్లినట్లుగా భావిస్తున్నామని గత విచారణలో కేంద్రం వెల్లడించింది. 'ఆమె పాస్‌పోర్టు సీజ్ అయింది. డూప్లికేట్ పాస్‌పోర్టును ఆమె ఎలా సంపాదించారు. రష్యా ఎంబసీలోని కొందరు అధికారుల సహాయం లేకుండా ఇది అసాధ్యం' అని ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ పరిస్థితి ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని, కోర్టు ధిక్కారమవుతుందని స్పష్టం చేసింది.

విశాఖ ఉక్కును అమ్మేస్తాం!

- సెయిల్‌లో విలీన ప్రతిపాదనే లేదు
- రాజ్యసభలో కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ
- మరో వెయ్యి మంది ఉద్యోగులకు విఆర్ఎస్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రుల ఆత్మగౌరవంగా ఉన్న విశాఖ ఉక్కు కర్మాగారాన్ని వంద శాతం అమ్మితీరుతామని కేంద్రంలోని మోడీ సర్కార్ మరోమారు పునరుద్ఘాటించింది. సెయిల్‌లో విలీనం చేసే ప్రతిపాదన కూడా లేదని తెగేసి చెప్పింది. ఈ మేరకు కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ వెల్లడించారు. శుక్రవారం రాజ్యసభలో వైసిపి ఎంపిలు వైవి సుబ్బారెడ్డి, గొల్ల బాబురావు అడిగిన రెండు వేర్వేరు ప్రశ్నలకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్ఐఎన్ఎల్) వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సెయిల్)లో ప్రతిపాదనేదీ లేదని, అలాగే ఆర్ఐఎన్ఎల్‌లో కేంద్ర ప్రభుత్వ వాటాను 100 శాతం ఉపసంహరించుకోవడానికి ఇదివరకే ఆమోదం తెలిపినట్లు ఆయన ప్రకటించారు. 2021 జనవరి 27న కేంద్ర ఆర్థిక వ్యవహారాలపై క్యాబినెట్ కమిటీ ఈ మేరకు 'సూత్రప్రాయంగా ఆమోదం' తెలిపిందని పేర్కొన్నారు. మరో ప్రశ్నకు సమాధానంగా ఆర్ఐఎన్ఎల్‌ను కొనసాగించడానికి కేంద్ర ప్రభుత్వం రూ.11,440.00 కోట్ల నిధులను పెట్టుబడిగా పెట్టడానికి ఆమోదం తెలిపిందని, త్రైమాసిక లక్ష్యాల ప్రకారం రూ.9,824.00 కోట్ల నిధులను ఆర్ఐఎన్ఎల్‌కు విడుదల చేసినట్లు తెలిపారు. అలాగే స్వచ్ఛంద పదవీ విరమణ పథకం (విఆర్ఎస్) అమలు ద్వారా రెండు వేల మంది పైగా ఉద్యోగులను ఇంటికి పంపనున్నట్లు ఆయన పేర్కొన్నారు. రెండో విడత విఆర్ఎస్ కోసం 1,017 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. విఆర్ఎస్ తొలి విడత ఇదివరకే 1,123 మంది ఉద్యోగులు స్వచ్ఛంద పదవీ విరమణ చేసినట్లు మంత్రి తెలిపారు.

మార్క్సిస్ట్ నేత హరికిషన్‌సింగ్ సుర్జీత్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

భారత కమ్యూనిస్టు ఉద్యమానికి మార్గదర్శకుడిగా, సామ్రాజ్యవాదం-ఆధిపత్యానికి వ్యతిరేకంగా నిరంతరం పోరాడిన ప్రజానాయకుడు హరి కిషన్ సింగ్ సుర్జీత్‌కు సిపిఎం నేతలు ఘనంగా నివాళులర్పించారు. ఆయన 17వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం నాడిక్కడ హరి కిషన్ సింగ్ సుర్జీత్ భవన్‌లో సభ జరిగింది. వివిధ ప్రజా సంఘాల నుంచి వచ్చిన కార్మికులు, రైతులు, యువత, మహిళలు, విద్యార్థులు, న్యాయవాదులు ఈ సభలో పాల్గొని హరి కిషన్‌కు శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. "సుర్జీత్ లాంటి నేతల స్ఫూర్తితోనే ప్రజాస్వామ్యాన్ని, ప్రజా హక్కులను, సెక్యులరిజాన్ని కాపాడే కార్యాచరణను కొనసాగిస్తాం" అంటూ ప్రతినబూనారు. విమల్ పళివాల్ అధ్యక్షత జరిగిన ఈ వర్ధంతి సభలో సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్. అరుణ్ కుమార్, ఎఐఎడబ్ల్యుయు ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, తమిళనాడు అదనపు అడ్వకేట్ జనరల్ చంద్ర మోహన్ తదితరులు ప్రసంగించారు. "సుర్జీత్ సామ్రాజ్యవాద శక్తుల పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేసిన నేత. సిపిఎం ప్రధాన కార్యదర్శిగా ఉన్న కాలంలో ఆయన అమెరికా ఆధిపత్యానికి గట్టి ప్రతిఘటన ఇచ్చారు. సామ్రాజ్యవాద పీడనకు లోనవుతున్న దేశాలకు బలంగా అండగా నిలిచారు. అమెరికా ఆంక్షల మధ్య క్యూబాకు గోధుమల నౌక పంపించడం ఆయన అంతర్జాతీయతకు ప్రతీక" అని పేర్కొన్నారు. బి.వెంకట్ మాట్లాడుతూ "సుర్జీత్ విద్యార్థి దశలోనే బ్రిటిష్ సామ్రాజ్యవాద విద్యా విధానాన్ని వ్యతిరేకించి విద్యార్థుల్ని సంఘటిత చేసిన గొప్ప పోరాట వీరుడు. ఆయన నేతృత్వంలోనే వ్యవసాయ కార్మికుల సంఘం స్థాపన జరిగింది. నేడు మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమాలలో ఆయన భావజాలం తమను ప్రేరేపిస్తోంది. ఆగస్టు 13న జరిగే 'కార్పొరేట్ల ఆధిపత్యానికి వ్యతిరేకంగా-కార్పొరేట్లు క్విట్ కావాలి, దేశాన్ని కాపాడాలి' అనే నినాదంతో జరిగే మహా ఆందోళనలో ఆయన స్ఫూర్తి ప్రతిఫలిస్తుంది" అన్నారు. చంద్ర మోహన్ మాట్లాడుతూ "ఎమర్జెన్సీ తరహా నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రతిపక్షాలను ఐక్యం చేసిన నేత సుర్జీతే. ప్రజాస్వామ్యాన్ని కాపాడే పోరాటానికి ఆయన వ్యూహాత్మక చైతన్యం పెద్ద పాత్ర వహించింది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఉపాధ్యక్షులు మజుందార్, ఎఐడిడబ్ల్యుఎ ప్రధాన కార్యదర్శి రేణుశర్మ, డివైఎఫ్ఐ నేత అమన్ సైనీ, అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్శిటీస్ నేత అపర్ణా దీ తదితరులు పాల్గొన్నారు.

డజన్ల కొద్ది దేశాలపై ట్రంప్ సుంకాలు

- గరిష్టంగా 41 శాతం వరకు టారిఫ్‌లు

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 69 వాణిజ్య భాగస్వామ్య దేశాలపై కొత్త సుంకాలను ప్రకటించారు. ఆయా దేశాలపై 10 శాతం నుంచి 41 శాతం వరకు సుంకాలను అమలు చేయనున్నట్లు ఆగస్టు 1న వెల్లడించారు. ఇందులో కెనడాపై 35 శాతం, బ్రెజిల్‌పై 50 శాతం, భారత్‌పై 25 శాతం, తైవాన్‌పై 20 శాతం, స్విట్జర్లాండ్‌పై 39 శాతం సుంకాలు విధిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ సుంకాలు ఆగస్టు 7 నుంచి అమలులోకి వస్తాయి. జాబితాలో లేని ఇతర దేశాల వస్తువులపై 10 శాతం సుంకం విధించబడుతుంది. కెనడాపై ఫెంటానిల్ సంబంధిత సుంకాలను 25 శాతం నుంచి 35శాతానికి పెంచుతూ ప్రత్యేక ఆర్డర్ జారీ చేశారు. కెనడా ఫెంటానిల్ ప్రవాహాన్ని అరికట్టడంలో సహకరించలేదని ట్రంప్ ఆరోపించారు. మెక్సికో ఉక్కు, అల్యూమినియం, రాగిపై 50 శాతం, వాహనాలపై 25 శాతం చొప్పున సుంకాలు కొనసాగుతాయని యుఎస్ తెలిపింది. మరిన్ని వాణిజ్య ఒప్పందాలు ప్రకటనకు సిద్ధంగా ఉన్నాయని, మెక్సికోతో పోలిస్తే కెనడా అధికారులు సహకార ధోరణిని చూపలేదని ట్రంప్ పేర్కొన్నారు. "పలు దేశాలు తమతో వాణిజ్య సంబంధాలలో అసమతుల్యతను పరిష్కరించడంలో లేదా ఆర్థిక, జాతీయ భద్రతా విషయాల్లో అమెరికాతో సమన్వయం చేయడంలో విఫలమయ్యాయి" అని ట్రంప్ పేర్కొన్నారు.

మందుల ధరలు తగ్గించాల్సిందే

- సెప్టెంబరు 29వరకే గడువు ..లేదా చర్యలు తప్పవు
- కంపెనీల సిఇఒలకు ట్రంప్ హుకుం

వాషింగ్టన్ : అమెరికాలో అమలవుతున్న మందుల ధరల విధానాలపై ట్రంప్ ప్రభుత్వం ప్రత్యక్ష బెదిరింపులకు దిగుతోంది. దేశంలో మందుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, తక్షణమే వాటిని తగ్గించేందుకు అత్యవసరంగా చర్యలు చేపట్టాల్సిందేనని అధ్యక్షులు ట్రంప్ టాప్ ఫార్మాస్యూటికల్ సిఇఒలను ఆదేశించారు. సెప్టెంబరు 29 లోగా తమ ఆదేశాలను అమలు చేయకపోతే తగిన చర్యలు తీసుకోవాల్సివుంటుందని హెచ్చరించారు. వారందరికీ వ్యక్తిగతంగా లేఖలు కూడా రాశారు. వారిలో నొవార్టిస్ ఎండి, సిఇఒ అయిన ఇండియన్ అమెరికన్ వసంత్ నరసింహన్ కూడా వున్నారు. ట్రంప్ సంతకంతో వున్న ఆ లేఖలను గురువారం వైట్‌హౌస్ మీడియా సమావేశంలో వైట్‌హౌస్ పత్రికా కార్యదర్శి కరోలిన్ లెవిట్ విడుదల చేశారు. డాక్టర్ నరసింహన్, ఇతర సిఇఒలను ఉద్దేశించి రాసిన ఆ లేఖలో నాలుగు ప్రధానమైన డిమాండ్లు చేశారు. మెడికెయిడ్‌కు అంతర్జాతీయ స్థాయిలో సమానంగా ధరలు వుండేలా చూడాలని, కొత్త మందులకు సక్రమ ధరల విధానం వుండాలని, అమెరికన్ పేటెంట్లు వున్న వాటికి విదేశాల్లో వచ్చిన లాభాలను తిరిగి అమెరికాకు పంపాలని అంతర్జాతీయంగా ప్రామాణీకరించబడిన ధరలకే వినియోగదారులు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నొవార్టిస్ సిఇఒ వసంత్ నరసింహన్ అమెరికాలో శిక్షణ పొందిన ఫిజిషియన్, 2018 నుండి స్విస్ ఫార్మస్యూటికల్ కంపెనీకి నాయకత్వం వహిస్తున్నారు.

ట్రంప్‌కు నోబెల్ ఇవ్వాలి

అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు నోబెల్ బహుమతి ఇవ్వాలని వైట్‌హౌస్ పత్రికా కార్యదర్శి లెవిట్ పేర్కొన్నారు. భారత్,పాక్‌ల మధ్య ఘర్షణలతో సహ ప్రపంచవ్యాప్తంగా పలు యుద్ధాలను, ఘర్షణలను నివారించడానికి ట్రంప్ కృషి చేశారని, అందుకే ఆయన నోబెల్ బహుమతికి అర్హులని ఆమె వ్యాఖ్యానించారు.

అదాని, అంబాని కోసమే పనిచేస్తున్న మోడీ

- తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అదాని, అంబాని కోసమే పనిచేస్తోందని ఎఐసిసి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనహిత పాదయాత్ర శుక్రవారం రెండవ రోజు సంగారెడ్డి జిల్లాకు చేరుకుంది. జిల్లాలోని ఆందోల్ నియోజకవర్గం సంగుపేట చౌరస్తా నుంచి జోగిపేట వరకు పిసిసి రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు దామోదర్ రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, జి.వివేక్ వెంకటస్వామితో కలిసి ఆమె పాదయాత్ర చేపట్టారు.

ఈ సందర్భంగా స్థానిక చౌరస్తాలో ఏర్పాటుచేసిన సభలో ఆమె మాట్లాడారు. బీహార్‌లో పేదల ఓట్లు తొలగిస్తున్నారని, పేదలు ఓటు హక్కు వినియోగించుకోవద్దా అని మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దేశంలో రెండు రకాల మోడల్స్ ఉన్నాయని, ఒకటి తెలంగాణ మోడల్, రెండోది విద్వేష మోడల్ అని అన్నారు. పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు దామోదర్ రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, వివేక్ మాట్లాడారు.

మీడియా నిర్వీర్యానికి పెట్టుబడిదారుల కుట్ర

- సమస్యలపై కమ్యూనిస్టులు స్పందిస్తే సమాజంలో విశ్వసనీయత
- నవతెలంగాణ 10వ వార్షికోత్సవ సభలో తెలంగాణ సిఎం

వార్షికోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న తెలంగాణ సిఎం రేవంత్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మీడియాను నిర్వీర్యం చేసేందుకు పెట్టుబడిదారులు కుట్ర చేస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి అన్నారు. సరళీకృత ఆర్థిక విధానాల వల్ల దేశ సంపదను పెట్టుబడిదారులు ఎలా దోపిడీ చేస్తున్నారో సమాజానికి చెప్పాలని కోరారు. పాలకుల తప్పులను జర్నలిస్టులు విశ్లేషించాలని సూచించారు. నవతెలంగాణ పదో వార్షికోత్సవం శుక్రవారం హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. నవతెలంగాణ ప్రత్యేక సంచికను సిఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో దేశ ప్రజలందరూ ఒక వేదిక మీదికి రావడంలో పత్రికలు క్రియాశీలక పాత్ర పోషించాయని అన్నారు. కమ్యూనిస్టు భావజాలం ఉన్న వారు పత్రికలను స్థాపించారని చెప్పారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో, సామాజిక రుగ్మతలను రూపుమాపడంలో, బాల్యవివాహం, కులాల మధ్య అంతరం, జోగినీ వ్యవస్థ, ఆలయాల్లోకి దళితులకు ప్రవేశం లేకపోవడం వంటి వాటిపై ప్రజల్లో చైతన్యం పెంపొందించడంలో కమ్యూనిస్టులు స్థాపించిన పత్రికలు ఎంతో కృషి చేశాయని వివరించారు. ఆ వారసత్వాన్ని కొనసాగిస్తూ పాలకులు ఎవరైనా నవతెలంగాణ ప్రజల పక్షాన నిలుస్తోందని అన్నారు. అందులో పనిచేసే జర్నలిస్టులు అంకితభావంతో పనిచేస్తున్నారని ప్రశంసించారు.

జర్నలిజం ముసుగులో సోషల్ మీడియాను గమనించాలి

సిద్ధాంతపరమైన భావజాలాన్ని ప్రజలకు చేరవేయడానికి కొన్ని రాజకీయ పార్టీలు పత్రికలను నడిపాయని రేవంత్‌రెడ్డి అన్నారు. కానీ ఇప్పుడు రాజకీయ పార్టీలు స్థాపించిన పత్రికలు వింత పోకడలతో వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. సంపదను కాపాడుకోవడానికి, తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ఆ పత్రికలు పనిచేస్తున్నాయని వివరించారు. ప్రశ్నించే వారిని అసహ్యకరమైన భాషతో ఆరోపణలు చేస్తున్నాయని అన్నారు. దీంతో జర్నలిస్టు అనే పదానికి అర్థం లేకుండా పోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఓనమాలు తెలియని వారు, అ, ఆలు రాని వారు, ఎబిసిడిలు రాయడం రానివారు కొంతమంది జర్నలిస్టు ముసుగు వేసుకుని సోషల్ మీడియా పేరుతో తిరుగుతున్నారని విమర్శించారు.

7 నుంచి నేతన్నలకు ఉచిత విద్యుత్ : మంత్రి సవిత

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ పథకం ఈ నెల 7వ తేదీ నుంచి అమలు చేయనున్నట్లు చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ పథకం కింద మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్లు అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందుకు ప్రభుత్వం ఏటా రూ.125 కోట్లు కేటాయిస్తుందని తెలిపారు. నేతన్నలకు 365 రోజుల పాటు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో రూ.10 వేల కోట్లతో నూతన టెక్స్‌టైల్ పాలసీ తీసుకువచ్చినట్లు చెప్పారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లలో 92,724 మంది నేతన్నలకు నెలకు రూ.4వేల పెన్షన్ అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. గత రెండేళ్లలో త్రిఫ్ట్ పథకానికి రూ.10 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. క్యాష్ క్రెడిట్ కార్డులతో సహకార సంఘాలకు బ్యాంక్ రుణాలు పంపిణీ చేస్తున్నామన్నారు. నేటితరం అభిరుచులకు అనుగుణంగా నూతన వస్త్రాల తయారీలో ఐదు జిల్లాల్లో నేతన్నలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, చేనేత వస్త్రాల విక్రయాలకు రాష్ట్రంతోపాటు దేశంలోని పలు ప్రముఖ నగరాల్లో ఎగ్జిబిషన్‌లు ఏర్పాటు చేశామని తెలిపారు. ఆప్కో ఆధ్వర్యంలో నేరుగా వినియోగదారుల ఇళ్లకే వస్త్రాలు డెలివరీ చేస్తున్నట్లు చెప్పారు. జాతీయ హ్యాండ్‌లూమ్ అభివృద్ధి ప్రోగ్రామ్ కింద 2024-25లో 10 క్లస్టర్ల ఏర్పాటు, వీవర్స్ ముద్రా స్కీమ్‌లో చేనేతలకు రుణాలు అందజేస్తున్నట్లు చెప్పారు. విశాఖలో రూ.172 క్లోతో యూనిటీ మాల్, రాయదుర్గం, హిందుపురంలో టెక్స్‌లైట్ పార్కుల అభివృద్ధితోపాటు, ఎమ్మిగనూరులో టెక్స్‌టైల్ పార్కు నిర్మించబోతున్నట్లు వెల్లడించారు.

అనిల్ అంబానీకి లుకౌట్ నోటీసులు

న్యూఢిల్లీ : మనీలాండరింగ్, రూ.17,000 కోట్ల మేర రుణ మోసాలు కేసులో రిలయన్స్ కమ్యునికేషన్స్ (ఆర్‌కామ్) ఛైర్మన్ అనిల్ అంబానీకి లుకౌట్ నోటీసులు జారీ అయ్యాయి. విచారణ సమయంలో అనిల్ దేశం విడిచిపోకుండా ఉండేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ఇడి సూచన మేరకు ఈ లుకౌట్ నోటీసు జారీ అయ్యాయి. ఈ కేసులో ఆగస్టు 5న విచారణకు హాజరు కావాలని ఇడి సమన్లు జారీ చేసింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఆయన స్టేట్‌మెంట్ రికార్డ్ చేయనున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఇప్పటికే మూడు రోజుల పాటు ఇడి సోదాలు నిర్వహించిన సంగతి తెలిసిందే. 50 కంపెనీలు, 25 మంది వ్యక్తులకు చెందిన ముంబయిలోని 35 ప్రాంతాల్లో తనిఖీలు జరిగాయి. ఈ సోదాల్లో అనిల్ అంబానీకి సంబంధించిన కీలక డాక్యుమెంట్లు, కంప్యూటర్ సామగ్రిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కీలక సమాచారం లభ్యం కావడంతో అనిల్‌ను ప్రశ్నించేందుకు తాజాగా సమన్లు జారీ చేసింది. వేల కోట్ల బ్యాంకు రుణాల ఎగవేతకు సంబంధించిన మనీలాండరింగ్ కేసుతో పాటు కొన్ని కంపెనీలు కోట్లాది రూపాయల ఆర్థిక అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో జులై 24న ఇడి అనిల్ గ్రూప్ కంపెనీల్లో సోదాలు చేపట్టింది.

భారత వృద్ధికి సుంకాల ఎసరు

- జిడిపికి కోత పెట్టిన ఫిచ్ రేటింగ్స్

న్యూఢిల్లీ : అమెరికా అమలు చేస్తోన్న అధిక టారిఫ్‌లు భారత వృద్ధికి ఎసరు పెట్టనున్నాయి. డొనాల్డ్ ట్రంప్ విధించిన అధిక సుంకాలు భారత జిడిపిని తగ్గించనున్నాయని అంతర్జాతీయ ఏజెన్సీలు విశ్లేషిస్తున్నాయి. ఇప్పటికే బ్రిటన్ ఫైనాన్సీయల్ సంస్థ బార్‌క్లేస్ వృద్ధి అంచనాలకు కోత పెట్టగా.. తాజాగా ఫిచ్ రేటింగ్స్ తగ్గించింది. ఫిచ్ తన 'ఇండియా కార్పొరేట్స్ క్రెడిట్ ట్రెండ్స్' నివేదిక ప్రకారం.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26లో భారత జిడిపి 6.3 శాతానికి పరిమితం కావొచ్చని తెలిపింది. ఇంతక్రితం 6.4 శాతంగా అంచనా వేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత వస్తువులపై 25 శాతం సుంకాలను ప్రకటించారు, అలాగే రష్యాతో భారతదేశ వాణిజ్య సంబంధాల కారణంగా అదనపు జరిమానా సుంకం విధించిన విషయం తెలిసిందే.. అమెరికా, యూరప్‌లకు, సుంకాల అనిశ్చితి వల్ల ఐటి, ఆటో కాంపోనెంట్ ఎగుమతులు పరిమితం కావచ్చని ఫిచ్ రేటింగ్స్ తెలిపింది. యుఎస్ విధాన విధాన మార్పులు భారత ఔషధ సంస్థలకు కొత్త రిస్కులను తెచ్చి పెట్టవచ్చు. అమెరికా విధిస్తున్న అధిక సుంకాలు భారత జిడిపిని దెబ్బతీయనున్నాయని విత్త సంస్థ బార్క్‌లెస్ విశ్లేషించింది. ఈ పరిణామం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత జిడిపిని 30 బేసిస్ పాయింట్లు (0.3 శాతం) తగ్గించనుందని అంచనా వేసింది. అమెరికాతో వాణిజ్య చర్చలు కొనసాగుతున్నందున.. తుది సుంకాలు 25 శాతం కంటే తక్కువగా ఉండవచ్చని పేర్కొంది.

'కాళేశ్వరం' నివేదికపై చర్చ

- పిసి ఘోష్ కమిషన్ నివేదికను తెలంగాణ సిఎంకు అందజేసిన ఉత్తమ్

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్ నివేదికను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సమాచార, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అందజేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ నివాసంలో కలిసిన మంత్రులు పిసి ఘోష్ కమిషన్ నివేదికను సిఎంకు అందజేశారు. కాళేశ్వరం బ్యారేజీల్లో అవకతవకలు, అవినీతి, ఇతర అంశాలపై జస్టిస్ పిసి ఘోష్ న్యాయ విచారణ చేసిన సంగతి తెలిసిందే. సంబంధిత నివేదికను గురువారం నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జాకు చైర్మన్ ఘోష్ సమర్పించారు. శుక్రవారం ఆ నివేదిక సిఎంకు చేరింది. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌తో మంత్రులు, సిఎస్ రామకృష్ణారావు నివేదికపై సమగ్రంగా చర్చించారు.

అధ్యయనానికి కమిటీ

కాళేశ్వరంపై పిసి ఘోష్ ఇచ్చిన నివేదికను పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి చర్యలను సిఫారసు చేసేందుకు ప్రత్యేకంగా ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఇందులో నీటపారుదల శాఖ కార్యదర్శి, జిఎడి కార్యదర్శి, న్యాయశాఖ కార్యదర్శిని సభ్యులుగా సిఎం నియమించారు. పూర్తిస్థాయి పరిశీలన అనంతరం నాలుగున ప్రభుత్వానికి యాక్షన్ రిపోర్టును సమర్పిస్తారు. క్యాబినెట్‌లో ఈ విషయమై చర్చించి సారాంశాన్ని క్యాబినెట్‌కు తెలియజేస్తారు. అక్కడ మంత్రుల అభిప్రాయాలు, చట్టం, నీటిపారుదల శాఖ నిబంధనల మేరకు చర్యలను తీసుకోనున్నట్టు సమాచారం. బిసి రిజర్వేషన్ల విషయంలోనూ షమీమ్ అక్తర్ నివేదికపై అధ్యయనం చేసిన అనంతరమే తెలంగాణ అసెంబ్లీలో బిల్లును ఆమోదించి రాష్ట్రపతికి పంపారు. ఇప్పుడు కాళేశ్వరం నివేదిక విషయంలోనూ రాష్ట్ర మంత్రివర్గంలో చర్చించిన అనంతరం అసెంబ్లీలోనూ చర్చకు పెట్టే అవకాశం ఉంది. అప్పుడు నివేదికలోని సారాంశం ఆధారంగా ఐఎఎస్‌లతో కూడిన త్రిసభ్య కమిటీ చేసే సిఫారసులను చర్యల రూపంలోకి మార్చాలని ప్రభుత్వం భావిస్తున్నది.

అన్నీ రకాలు వైఫల్యాలు

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించి డిపిఆర్ తయారీ మొదలుకొని మేడిగడ్డ బ్యారేజీ కుంగడం, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో సీ పేజీల వరకు ఎప్పుడు ఏం జరిగిందనే విషయాలను రికార్డుల ఆధారంగా ఎక్కడ ఎవరు బాధ్యులన్నది వివరంగా నివేదికలో తెలియజేసినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. కాళేశ్వరం ప్రాజెక్టు ఫెయిల్యూర్‌కు బాధ్యులైన ఏ ఒక్కరినీ వదిలే ప్రసక్తేలేదని సిఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గ సహచరులతో అన్నట్లు తెలిసింది. ప్రాజెక్టు డిపిఆర్ రూపకల్పన నుంచి ప్రతి అంశంలో నిబంధనలకు విరుద్ధంగా అప్పటి ప్రభుత్వ పెద్దలు వ్యవహరించారని, దానికి అధికారులు కూడా పూర్తి సహకారం అందించారని సిఎం ప్రస్తావించారు. వేల కోట్ల ప్రజాధనాన్ని వృధా చేసిన వ్యవహారాన్ని తేలికగా తీసుకుంటే ప్రజలు తమను విశ్వసించరని, చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సిఎం స్పష్టంచేసినట్టు తెలిసింది. అధ్యయన కమిటీ ఇచ్చిన నివేదికను క్యాబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకుందామని సిఎం రేవంత్ మంత్రులతో చెప్పినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

రేవణ్ణ ఆగడాలపై బాధితురాలి విజయం

బెంగళూరు : జెడిఎస్ మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణను దోషిగా తేల్చుతూ న్యాయస్థానం తీర్పు..అతడి నుంచి లైగింక వేధింపులకు గురైన బాధిత మహిళ ధీరోచిత పోరాటానికి దక్కిన విజయంగా పలువురు వ్యాఖ్యానించారు. క్రిమినల్ కేసుల్లో మాజీ, ప్రస్తుత ఎంపీలు, ఎమ్మెల్యేలపై విచారణ జరిపే బెంగళూరులోని ప్రత్యేక సెషన్స్ కోర్టు.. లైంగికదాడి కేసులో రేవణ్ణపై ఈ ఏడాది మే 2న ట్రయల్‌ను ప్రారంభించింది. గతనెల 18న ఈ విచారణ పూర్తయింది. అదే నెల 30కి ఆర్డర్లను రిజర్వ్ చేసిన న్యాయమూర్తి జస్టిస్ సంతోశ్ గజానన్ భట్.. మొబైల్ లొకేషన్, ఇతర సాంకేతిక ఆధారాల విషయంలో స్పష్టత కోసం శుక్రవారానికి (ఆగస్టు 1) తీర్పును వాయిదా వేశారు. బాధితురాలి తరపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లుగా సీనియర్ అడ్వొకేట్లు అశోక్ నాయక్, బి.ఎన్ జగదీశలు వాదనలు వినిపించారు. ప్రాసిక్యూషన్ 26 మంది సాక్షులను విచారంచిందనీ, 180 డాక్యుమెంట్లను సమర్పించిందని అశోక్ నాయక్ చెప్పారు. ఇది బాధితురాలి విజయమనీ, సిట్ బృందాన్ని అభినందిస్తున్నట్టు తెలిపారు. మౌఖిక సాక్ష్యం పైనే కాకుండా డిజిటల్, టెక్నికల్ ఆధారాలు, డిఎన్ఎ, ఎఫ్ఎస్ఎల్ రిపోర్టుల మీద కూడా ఆధారపడినట్టు వివరించారు.

దోషిగా తేల్చిన కీలక ఆధారాలు

రేవణ్ణ లైంగికదాడికి పాల్పడ్డాడని ఆరోపిస్తూ గతేడాది ఓ మహిళ.. సైబర్‌క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీనిపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటైంది. 113 మంది సాక్షులను విచారించిన సిట్.. 1632 పేజీలతో గతేడాది సెప్టెంబర్‌లో చార్జిషీట్‌ను ఫైల్ చేసింది. భారతీయ శిక్షా స్మృతితో పాటు సమాచార సాంకేతిక చట్టంలోను పలు సెక్షన్ల కింద రేవణ్ణపై కేసులు నమోదయ్యాయి. బాధితురాలిపై రేవణ్ణ 2021లో రెండుసార్లు లైంగికదాడికి దిగాడని చార్జిషీట్‌లో ఆరోపించారు. బాధితురాలిపై మొదటిసారి దారుణానికి ఒడిగట్టిన నిందితుడు ఆ సమయంలో వీడియోను రికార్డు చేశాడు. దానిని సిట్ స్వాధీనం చేసుకున్నది. ఆ వీడియోలో బాధితురాలు ప్రతిఘటించటం, ఏడవటం చేసినట్టు కనిపించింది. ఫోరెన్సిక్ నివేదిక సైతం ఈ వీడియోలో ఉన్నది రేవణ్ణేనంటూ స్పష్టం చేసింది. ప్రజ్వల్ డీఎన్ఏను కూడా దర్యాప్తులో గుర్తించారు. ఈ కేసులో రేవణ్ణను దోషిగా తేల్చటానికి ఇవే కీలక ఆధారాలుగా మారాయని అధికారిక వర్గాలు తెలిపాయి. ప్రజ్వల్ రేవణ్ణ అనేక మంది మహిళలపై లైంగికదాడులకు, వేధింపులకు పాల్పడినట్టు ఆరోపణలు ఉన్నాయి. వీటికి సంబంధించి కొన్ని వీడియోలు సైతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇది గతేడాది ఏప్రిల్‌లో లోక్‌సభ ఎన్నికల సమయంలో బయటపడి.. కర్నాటకలోనే కాకుండా యావత్ దేశాన్ని కూడా తీవ్ర షాక్‌కు గురి చేసిన విషయం విదితమే. ఆ ఎన్నికల్లో కర్ణాటకలో బిజెపి, జెడిఎస్‌లు కలిసి ఎన్నికల్లో పోటీ చేశాయి. కాగా, ఈ వీడియోలు బయటకు వచ్చిన తర్వాత రేవణ్ణ బెయిల్ కోసం బెంగళూరు ప్రత్యేక కోర్టు, హైకోర్టు, సుప్రీంకోర్టులను ఆశ్రయించినా.. ఆయన పిటిషన్లు తిరస్కరణకే గురయ్యాయి.

జాతీయ ఉత్తమ చిత్రం 12th ఫెయిల్

ఉత్తమ తెలుగు చిత్రం 'భగవంత్ కేసరి'

71వ జాతీయ చలనచిత్ర పురస్కారాలను కేంద్రం ప్రకటించింది. ఉత్తమ జాతీయ చిత్రంగా బాలీవుడ్ చిత్రం '12th ఫెయిల్'కి లభించింది. ఉత్తమ తెలుగు చిత్రంగా బాలకృష్ణ నటించిన భగవంత్ కేసరిని అవార్డు వరించింది. అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన ఈ మూవీలో శ్రీలీల, కాజల్ కీలక పాత్రలు పోషించారు. అలాగే, ఉత్తమ యాక్షన్ (స్టంట్ కొరియోగ్రఫీ)లో 'హను-మాన్' చిత్రం అవార్డు దక్కించుకుంది. ఉత్తమ గేయ రచయితగా 'బలగం'లో 'ఊరు పల్లెటూరు' పాటకు గానూ కాసర్ల శ్యామ్ అవార్డును సొంతం చేసుకున్నారు. ఉత్తమ నటుడు కేటగిరీలో జవాన్ చిత్రంలో నటించిన షారుక్ ఖాన్, '12th ఫెయిల్' నటుడు విక్రాంత్ మాస్సేకి ఇచ్చారు. ఉత్తమ నటి, రాణీ ముఖర్జీ - మిసెస్ చటర్జీ వర్సెస్ నార్వే హిందీ చిత్రానికి దక్కింది. అలాగే బెస్ట్ చైల్డ్

ఆర్టిస్ట్‌గా సుకృతి వేణి బండ్రెడ్డి - గాంధీ తాత చెట్టుకి లభించింది. మొత్తం 15 విభాగాల్లో జ్యూరీ అవార్డులను ప్రకటించింది.

అవార్డులు పొందిన చిత్రాల జాబితా..

బెస్ట్ స్క్రిప్ట్ చిత్రం: సన్‌ఫ్లవర్స్ (కన్నడ)కు జ్యూరీ అవార్డు, బెస్ట్ మ్యూజిక్ డైరెక్షన్: ద ఫస్ట్ ఫిల్మ్(హిందీ), బెస్ట్ సినిమాటోగ్రఫీ: లిటిల్ వింగ్స్ (తమిళ్), బెస్ట్ నాన్ ఫీచర్ సినిమా: క్రానికల్ ఆఫ్ ది ప్యాడీ మ్యాన్ (మలయాళం), బెస్ట్ నాన్ ఫీచర్ సినిమా: నెకల్ (మలయాళం), బెస్ట్ నాన్ ఫీచర్ సినిమా: ద సీ అండ్ సెవెన్ విలేజస్ (ఒడియా), బెస్ట్ మ్యూజిక్ డైరెక్టర్: ప్రణీల్ దేశాయ్, బెస్ట్ షార్ట్ ఫిల్మ్: గిధ్ ది స్కావెంజర్ (హిందీ), ఉత్తమ కథా రచయిత: చిదానంద నాయక్ (కన్నడ), ఉత్తమ దర్శకుడు: పీయూష్ ఠాకూర్ (ఫస్ట్ ఫిల్మ్), ఉత్తమ సంగత దర్శకుడు: ప్రణీల్ దేశాయ్ (ద ఫస్ట్ ఫిల్మ్), జాతీయ ఉత్తమ తెలుగు చిత్రం: భగవంత్ కేసరి, జాతీయ ఉత్తమ తమిళ చిత్రం: పార్కింగ్, క్రానికల్ ఆఫ్ ది ప్యాడీ మ్యాన్ (మలయాళం) కు అవార్డు, ఉత్తమ యాక్షన్ డైరెక్షన్ - హనుమాన్(తెలుగు), బెస్ట్ లిరిక్స్ - బలగం (కాసర్ల శ్యామ్), ఊరూ.. పల్లెటూరు పాటకు బెస్ట్ లిరిక్స్ అవార్డు, ఉత్తమ స్క్రీన్ ప్లే - బేబీ, జాతీయ ఉత్తమ తమిళ చిత్రం - పార్కింగ్, జాతీయ ఉత్తమ హిందీ చిత్రం - కథల్, ఉత్తమ మ్యూజిక్ డైరెక్టర్ - జీవీ ప్రకాష్(వాతి).

భగవంత్ కేసరి.. యువతల్లో మనో ధైర్యానికి ప్రతిరూపం

2023లో బాలకృష్ణ, కాజల్ అగర్వాల్, శ్రీలీల ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'భగవంత్ కేసరి' జాతీయ ఉత్తమ చిత్రంగా ఎంపికైంది. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై తెరకెక్కిన ఈచిత్రానికి రచన, దర్శకత్వం అనిల్ రావిపూడి. నేలకొండ భగవంత్ కేసరి (బాలకృష్ణ) అడవి బిడ్డ. ఓ కేసులో జైల్లో శిక్ష అనుభవిస్తున్నప్పుడు జైలర్ (శరత్‌కుమార్) కూతురు విజయలక్ష్మి అలియాస్ విజ్జి పాప (శ్రీలీల)తో అనుబంధం ఏర్పడుతుంది. విజ్జిపాపని ఆర్మీలో చేర్చాలనేది తన తండ్రి కల. అనుకోకుండా జైలర్ మరణించడంతో విజ్జిపాప బాధ్యతల్ని భగవంత్ కేసరి తీసుకుంటాడు. ఆమెని ఓ సింహంలా తయారు చేయాలని నిర్ణయిస్తాడు. ఆ ప్రయత్నం ఎలా సాగింది? సైకాలజిస్ట్ కాత్యాయని (కాజల్) ఎలా సాయం చేసింది? ఇంతకీ భగవంత్ కేసరి జైలుకి ఎందుకు వెళ్లాడు? ఆయన గతమేమిటి? రాజకీయ నాయకుల్ని తన గుప్పెట్లో పెట్టుకుని ప్రాజెక్ట్ వి కోసం ప్రయత్నాలు చేస్తున్న బిలియనీర్ రాహుల్ సాంఘ్వీ (అర్జున్‌రాంపాల్)తో ఉన్న వైరం ఏమిటనేది మిగతా కథ. భగవంత్ కేసరికీ, విజ్జిపాపకీ మధ్య భావోద్వేగ సన్నివేశాలు ద్వితీయార్థానికి ప్రధానబలం. తండ్రీ కూతుళ్ల బంధం చుట్టూ సన్నివేశాల్ని మలిచి మిగిలిన సినిమాని దర్శకుడు నడిపించారు. ద్వితీయార్థంలో గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి చెప్పించిన అంశాలు కీలకం.



రెండోరోజు బౌలర్ల హవా

ప్రసిధ్‌కు నాలుగు, సిరాజ్‌కు మూడు
ఇండియా 224 ఆలౌట్
ఇంగ్లండ్ 242/8 (48ఓవర్లలో)

లండన్: రెండోరోజు బౌలర్ల హవా కొనసాగింది. శుక్రవారం ఒక్క రోజే 14వికెట్లు బౌలర్లు పడగొట్టారు. టీమిండియా నాలుగు వికెట్లు కోల్పోగా.. ఇంగ్లండ్ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో ఆలౌటైంది. దీంతో ఓవల్ మైదానంలో బౌలర్ల హవా నడిచింది. ఓవర్‌నైట్ స్కోర్ 6వికెట్ల నష్టానికి 206 పరుగులతో రెండోరోజు ఆటను కొన సాగించిన భారత్.. మరో 18పరుగులు జత చేసి చివరి నాలుగు వికెట్లు కోల్పోయింది. అనంతరం మమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ చెలరేగి నాలుగేసి వికెట్లు రాణించడంతో ఇంగ్లండ్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 247 పరుగులకే ఆలౌటైంది. ఓవర్‌నైట్ బ్యాటర్ సుందర్(26) మినహా.. లోయర్ ఆర్డర్ బ్యాటర్లు సిరాజ్, ప్రసిధ్ డకౌట్లయ్యారు. దీంతో టీమిండియా ఇన్నింగ్స్ లంచ్‌లోపే ముగిసింది. ఇంగ్లండ్ బౌలర్లు అట్కిన్సన్‌కు ఐదు, టంగ్‌కు మూడు, వోక్స్‌కు ఒక వికెట్ దక్కాయి. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ జట్టు 48 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 242 పరుగులు చేసింది. బ్రూక్(48), టంగ్(0) క్రీజ్‌లో ఉన్నారు. అనంతరం వర్షం కురవడంతో మ్యాచ్‌ను నిలిపివేశారు. ఆ తర్వాత 5పరుగుల వ్యవధిలో ఇంగ్లండ్ చివరి రెండు వికెట్లు కోల్పోయింది. బ్రూక్(53)ను సిరాజ్ ఔట్ చేయడంతో ఇంగ్లండ్ ఇన్నింగ్స్ ముగిసింది.

ఇంగ్లండ్ బౌలర్‌కు చేతివేళ్లతో (మూడో అంపైర్ రివ్యూకు వద్దంటూ) తన నిర్ణయాన్ని తెలియజేస్తున్న అంపైర్ ధర్మసేన

చెలరేగిన ఇంగ్లండ్ ఓపెనర్లు..

భారతజట్టును స్వల్ప స్కోర్‌కే కట్టడి చేసిన ఆతిథ్య జట్టుకు ఓపెనర్లు అదిరే ఆరంభం ఇచ్చారు. జాక్ క్రాలే, బెన్ డకెట్. బజ్ బాల్ ఆటతో విరుచుకు పడి స్కోర్ బోర్డును పరుగెత్తించారు. ఇంగ్లండ్ 7 ఓవర్లకే యాభై పరుగులు దాటించారు. తొలి వికెట్‌కు 12.5ఓవర్లలో 92పరుగులు జోడించారు. ఈ జోడీని ఆకాశ్ దీప్ విడదీశాడు. ఆకాశ్ వేసిన ఓవర్లో రిస్కీ షాట్ ఆడి డకెట్ వెనుదిరగగా.. ఆ తర్వాత కెప్టెన్ ఓలీ పోప్(12)తో కలిసి క్రాలే అర్ధ శతకం పూర్తి చేసుకున్నాడు. ఈ సిరీస్‌లో అతడికిది మూడో అర్ధసెంచరీ. క్రాలే, పోప్‌లు దూకుడుగా ఆడడంతో లంచ్ సమయానికి ఇంగ్లండ్ జట్టు వికెట్ నష్టానికి 109 పరుగులు చేసింది.

సిరాజ్ ముందు.. ప్రసిధ్ చివర్లో..

టీమిండియా స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్ ఓ అరుదైన మైలురాయిని తాకాడు. ఈ మ్యాచ్‌లో ఓలీ పోప్ వికెట్ తీయడంతో అంతర్జాతీయ క్రికెట్‌లో 200 వికెట్లు పూర్తి చేసుకున్నాడు. సిరాజ్ 41టెస్ట్ మ్యాచ్‌ల్లో 117 వికెట్లు.. 44 వన్డేల్లో 71 వికెట్లు.. 16 టి20ల్లో 14 వికెట్లు తీశాడు. ఈ మ్యాచ్‌లో సిరాజ్ ఓలీ పోప్ వికెట్ తర్వాత మరో రెండు వికెట్లు కూడా తీశాడు. జో రూట్, బెకబ్ బేథెల్‌లను పెవిలియన్‌కు పంపాడు. సిరాజ్ తీసిన 3 వికెట్లు ఎల్బీడబ్ల్యూలే కావడం విశేషం. ఇక ప్రసిధ్ క్రీజ్‌లో నిలదొక్కుకున్న క్రాలేతోపాటు జేమీ స్మిత్(8), ఓవర్టన్(0), అట్కిన్సన్(11)లను ఔట్ చేసి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు.

స్కోర్‌బోర్డు..

ఇండియా తొలి ఇన్నింగ్స్: 224పరుగులు

ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్: క్రాలే (సి)జడేజా (బి)ప్రసిధ్ 64, డకెట్ (సి)ధృవ్ జురెల్ (బి)ఆకాశ్ దీప్ 43, పోప్ (ఎల్‌బి)సిరాజ్ 22, రూట్ (ఎల్‌బి)సిరాజ్ 29, బ్రూక్ (బి) సిరాజ్ 53, బేథెల్ (ఎల్‌బి)సిరాజ్ 6, స్మిత్ (సి)రాహుల్ (బి)ప్రసిధ్ 8, ఓవర్టన్ (ఎల్‌బి)ప్రసిధ్ 0, అట్కిన్సన్ (సి)ఆకాశ్ దీప్ (బి)ప్రసిధ్ 11, టంగ్ (నాటౌట్) 0, వోక్స్ (రిటైర్డ్ ఔట్) 0, అదనం 11. (51.2ఓవర్లలో ఆలౌట్) 247 పరుగులు. **వికెట్ల పతనం:** 1/92, 2/129, 3/142, 4/175, 5/195, 6/215, 7/215, 8/235, 9/247. **బౌలింగ్:** సిరాజ్ 16.2-1-86-4, ఆకాశ్ దీప్ 17-0-80-1, ప్రసిధ్ కృష్ణ 16-1-62-4, జడేజా 2-0-11-0.

సెమీస్‌కు లక్ష్యసేన్, తరుణ్

మకావు బ్యాడ్మింటన్ టోర్నీ

మకావు: మకావు సూపర్-300 బ్యాడ్మింటన్ టోర్నీ పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్, తరుణ్ మన్నేపల్లి సెమీఫైనల్లోకి దూసుకెళ్లారు. తొలిరౌండ్‌లో టాప్‌సీడ్‌కు ఝలక్ ఇచ్చిన తరుణ్.. ఏకంగా సెమీఫైనల్లోకి దూసుకొచ్చాడు. శుక్రవారం జరిగిన క్వార్టర్‌ఫైనల్లో తరుణ్ 21-12, 13-21, 21-18తో చైనా యువ షట్లర్ హు-జియాను చిత్తుచేశాడు. ఇక 2వ సీడ్ లక్ష్యసేన్ 21-14, 18-21, 21-14తో చైనాకే చెందిన ఝు-షియాన్ చెన్‌పై చెమటోడ్చి నెగ్గాడు. సెమీస్‌లో తరుణ్ మలేషియాకు చెందిన జియా హోతో, లక్ష్యసేన్ 5వ సీడ్, ఇండోనేషియాకు చెందిన ఫర్హాన్‌తో తలపడనున్నారు. ఇక పురుషుల సింగిల్స్‌లో 2వ సీడ్, భారత్‌కు చెందిన సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి అనూహ్యంగా క్వార్టర్‌ఫైనల్లో ఓటమిపాలయ్యారు. హోరాహోరీగా సాగిన ఈ పోరులో సాత్విక్-చిరాగ్ 14-21, 21-13, 20-22తో మలేషియాకుచెందిన ఛూంగ్-హైకల్ చేతిలో పరాజయాన్ని చవిచూశారు.

ఫైనల్‌కు దక్షిణాఫ్రికా ఛాంపియన్స్

సెమీస్‌లో ఆస్ట్రేలియాపై గెలుపు

బర్మింగ్‌హామ్: లెజెండ్స్ క్రికెట్స్ ఫైనల్లోకి దక్షిణాఫ్రికా జట్టు దూసుకెళ్లింది. గురువారం రాత్రి జరిగిన రెండో సెమీస్‌లో దక్షిణాఫ్రికా జట్టు ఒక్క పరుగు తేడాతో ఆస్ట్రేలియాపై విజయం సాధించింది. తొలుత దక్షిణాఫ్రికా ఛాంపియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 186 పరుగులు చేయగా.. ఛేదనలో ఆస్ట్రేలియా ఛాంపియన్స్ నిర్ణీత ఓవర్లు ముగిసేసరికి 7వికెట్లు కోల్పోయి 185పరుగులే చేయగల్గింది. చివరి బంతికి విజయానికి 2 పరుగులు చేయాల్సిన దశలో ఆస్ట్రేలియా బ్యాటర్ కర్టన్ నైల్ రనౌటవ్వడంతో సఫారీ జట్టుకు విజయం ఖాయమైంది. దక్షిణాఫ్రికా జట్టులో స్మట్స్(57), వాన్-వ్యార్క్(76) అర్ధసెంచరీలతో రాణించగా.. ఆస్ట్రేలియా జట్టులో షాన్ మార్ష్(25), లిన్(35), షార్ట్(33)కి తోడు క్రిస్టియన్(49నాటౌట్) బ్యాటింగ్‌లో రాణించారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ పార్నెల్‌కు లభించగా.. శనివారం పాకిస్తాన్ ఛాంపియన్స్, దక్షిణాఫ్రికా ఛాంపియన్స్ మధ్య టైటిల్ పోరు జరగనుంది.

జర్నలిజంలో విప్లవాత్మక మార్పులు

- ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్‌కుమార్
- గుంటూరులో ఘనంగా 'ప్రజాశక్తి' 45వ వార్షికోత్సవం, ఉత్తమ జర్నలిస్టుల అవార్డుల ప్రదానోత్సవ సభ

ప్రజాశక్తి- గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రస్తుతం జర్నలిజంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయని, వీటిని జర్నలిస్టులు అందిపుచ్చుకోవాలని రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్‌కుమార్ అన్నారు. గుంటూరులోని రెవెన్యూ కల్యాణ మండపంలో శుక్రవారం ఘనంగా జరిగిన ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం, ఉత్తమ జర్నలిస్టుల అవార్డుల ప్రదానోత్సవ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సభలో ఆలపాటి సురేష్‌కుమార్ మాట్లాడుతూ సమాజంలో వివిధ అంశాలపై భిన్నాభిప్రాయాలకు చోటు ఉండాలని, ఇందుకు మీడియాలో కొత్తతరం వారికి ఉత్సాహం, ప్రోత్సాహం ఉండాలని అన్నారు. వార్తల్లో 'ప్రజాశక్తి' భిన్నమైన కోణాన్ని ఆవిష్కరిస్తోందని ప్రశంసించారు. ప్రతి అంశంలో రెండో కోణం చెబుతోందన్నారు. ప్రధాన దినపత్రికలు ప్రజా బాహుళ్యంలోకి చొచ్చుకుని వెళ్తున్నాయని, ఈ నేపథ్యంలో 'ప్రజాశక్తి' ప్రత్యామ్నాయ మీడియా ఫ్లాట్ ఫారాల వేదికగా అభిప్రాయాలు వెల్లడించాలన్నారు. ప్రధానంగా సాంకేతికంగా వస్తోన్న మార్పులకు అనుగుణంగా సోషల్ మీడియా, డిజిటల్ మీడియాను ఉపయోగించుకుని తన అభిప్రాయాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. దేశంలో స్వార్థరహితంగా, అభాగ్యులు, అన్నార్తులు, పీడిత, బడుగు వర్గాల గొంతుకగా పనిచేసేది కమ్యూనిస్టులేనని అన్నారు. బడుగు, బలహీనవర్గాల ప్రయోజనాల కోసం పోరాటాలు చేస్తారని, లాఠీ దెబ్బలు తింటారని తెలిపారు. కమ్యూనిస్టుల ఏకీకరణ అవసరమన్నారు. దీనికి ముందు ఆయన ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ సభలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్‌కుమార్

ప్రజాశక్తి పూర్వ సంపాదకులు తెలకపల్లి రవి మాట్లాడుతూ గత 25 ఏళ్లుగా ఉత్తమ జర్నలిస్టుల అవార్డులు ఇవ్వడం ద్వారా కొత్తతరం పాత్రికేయులకు 'ప్రజాశక్తి' ప్రేరణగా ఉంటోందన్నారు. కొంతమందికి సనాతనం పేరుతో స్వనాతనం ఎక్కువైందని వివరించారు. పురాణాలను, చరిత్రను ఉన్నది ఉన్నట్టు చెపితే ఎవ్వరూ ప్రశ్నించరని, ఈ రెండింటినీ కలిపి వక్రీకరించి తమదే గొప్ప సాహిత్యం అని ప్రజలపై బలవంతంగా రుద్దడం సరికాదని అన్నారు. ప్రజలకు వాస్తవ చరిత్రను చెప్పడానికి 'ప్రజాశక్తి' కృషి చేస్తోందని తెలిపారు.

మాజీ ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ దేశంలో 1975లో ప్రకటిత ఎమర్జెన్సీ అమలైందని, ప్రస్తుతం అప్రకటిత ఎమర్జెన్సీ అమలవుతోందని వివరించారు. ప్రశ్నించే గొంతుకలపై దేశంలో తీవ్ర నిర్బంధం అమలు చేస్తున్నారని తెలిపారు. ఉపా కేసు మోపి విద్యార్థి నాయకుడు ఉమర్ ఖలీల్‌ను ఐదేళ్లుగా జైలులో ఉంచారన్నారు. రాష్ట్రంలోని ప్రధాన మీడియా రైతులు, కౌలు రైతులు, శ్రామికులు, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, ప్రభుత్వోద్యోగులు, వివిధ తరగతుల సమస్యలను పట్టించుకోవడం లేదని విశ్లేషించారు. కరేడులో జరుగుతున్న బలవంతపు భూసేకరణపై 'ప్రజాశక్తి' మాత్రమే వాస్తవాలను చెబుతోందని వివరించారు. ప్రముఖ జర్నలిస్టు, కవి నల్లి ధర్మారావు మాట్లాడుతూ సామాజిక స్పృహ, రచనలు, సాహిత్యానికి 'ప్రజాశక్తి' అధిక ప్రాధాన్యనిస్తోందన్నారు. ప్రజాశక్తితో తన అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ప్రజాశక్తి ఎడిటర్ బి.తులసీదాస్ మాట్లాడుతూ ప్రజాశక్తి దినపత్రికగా అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటూ సమాజంలో పేద, బడుగు, బలహీనవర్గాల గొంతుకగా పనిచేస్తోందన్నారు. ప్రజాశక్తిలో యువ పాత్రికేయులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. సభలో అవార్డు గ్రహీతలను చీఫ్ జనరల్ మేనేజర్ వై.అచ్యుతరావు పరిచయం చేశారు. సభకు ప్రజాశక్తి జనరల్ మేనేజర్ జి.శివరామకృష్ణ స్వాగతం పలకగా, జిల్లా కన్వీనర్ బి.సుధాకిరణ్ వందన సమర్పణ చేశారు.

బొమ్మారెడ్డి అవార్డు గ్రహీతలు శివాజీ, రాజశేఖర్‌లను సత్కరిస్తున్న దృశ్యం

గిరిజన మహిళలపై కేసులు ఎత్తివేయాలి

- కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అండ్ర మాల్యాద్రి

ప్రజాశక్తి-ఉలవపాడు (నెల్లూరు)

బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా నెల్లూరు జిల్లా కరేడులో జరుగుతున్న ఉద్యమాన్ని అణచివేయడం కోసం రామకృష్ణాపురంలో ముగ్గురు గిరిజన మహిళలపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి డిమాండ్ చేశారు. బెయిల్‌పై విడుదల అయిన గిరిజన మహిళలు మల్లవరపు లలిత కుమారి, మానికల శిరీష, మానికల సుజాతను శుక్రవారం ఆయన పరామర్శించారు. అర్ధరాత్రి మహిళలను అరెస్టు చేయడం, పోలీస్ స్టేషన్‌లో ఉంచడం నేరమని తెలిపారు. బెదిరింపులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులతో ఉద్యమాన్ని నీరుగార్చ లేరన్నారు. ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..కరేడులో భూసేకరణను విరమించుకోవాలని, 30 పోలీస్ యాక్ట్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భగత్‌సింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి మల్లెల రమేష్, బాధిత మహిళలు పాల్గొన్నారు.

పట్టణీకరణకే ప్రాధాన్యం

- రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్ర ప్రభుత్వం పట్టణీకరకు పెద్దఎత్తున ప్రాధాన్యత ఇస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో 36శాతం పట్టణాలు ఉండగా, దానిని 2047 నాటికి 60 శాతానికి పెంచేందుకు కసరత్తు చేస్తోంది. దీనికోసం అనేక కోణాల్లో కార్యాచరణ సిద్ధం చేస్తోంది. ప్రధానంగా పంచాయితీలను నగర పంచాయితీలుగా మార్చడం, మరికొన్నింటిని మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో విలీనం చేయడం వంటి అంశాలపై దృష్టి సారిస్తున్నారు. ఇప్పటికే వందలాది పంచాయితీలను కార్పొరేషన్లలో విలీనం చేయడంతో పంచాయితీల పాలన కనిపించకుండా పోతోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. తాజాగా నగరాలు, పట్టణాలకు చుట్టుపక్కల ఉన్న పల్లెలను వాటిలో విలీనం చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. గతంలో జారీ చేసిన మార్గదర్శకాల్లో ఆయా ప్రాంతాల్లో కనీసం 20 నుంచి 40 వేల మంది వరకు ఉండాలని, ప్రతి చదరపు కిలోమీటర్‌కు 400 మందితో జనసాంద్రత ఉండాలని, ఆ ప్రాంతంలో నివసిస్తున్న వారిలో 25శాతం వరకు ప్రజలు వ్యవసాయేతర కార్యక్రమాల్లో ఉపాధి పొందుతుండాలని పేర్కొన్నారు. అటువంటి ప్రాంతాల్లో భారీగా పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కూడా సూచించారు. అందుకే పట్టణీకరణకే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని భావిస్తున్నారు.

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality

బ్రాంచ్ చిరునామా: నెం. 4-1-1, గాయత్రి ప్లాజా, 1వ అంతస్తు, కొరిటిపాడు మెయిన్ రోడ్, హరిహర్ మహల్ థియేటర్ ప్రక్కన, గుంటూరు-522007, సెల్: 7625079146
ఫోన్ నెం. 0863-2333064, ఇ-మెయిల్: guntur@canfinhomes.com, CIN: L85110KA1987PLC008699

అనుబంధం- IV-A (నిబంధన 9 (1) చూడుము)

స్థిరాస్తుల అమ్మకం కొరకు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9 (1)కి సంబంధించిన నిబంధనతో పాటు ఆర్థిక ఆస్తుల భద్రత మరియు పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ అమలు చట్టం, 2002 కింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదువ పెట్టిన క్రింద తెలిపిన స్థిరాస్తిని **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్, గుంటూరు** బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకొని **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్**‌కు చెందిన బకాయి మొత్తమును ఋణగ్రహీతలైన **శ్రీ చెరుకూరి విజయ కుమార్ (రుణగ్రహీత)** మరియు **శ్రీమతి చెరుకూరి జ్యోత్స్న (సహ-రుణగ్రహీత)**ల నుండి **తేదీ: 01-08-2025** నాటికి భవిష్య వడ్డీ మరియు ఇతర చార్జీలతో కలుపుకొని **రూ.35,99,722/- (రూపాయలు ముప్పై ఐదు లక్షల తొంభై తొమ్మిది వేల ఏడు వందల ఇరవై రెండు మాత్రమే)** వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన ఆస్తిని **"ఎక్కడ ఎలా ఉన్నదో, ఏది ఎలా ఉన్నదో మరియు ఏదైతే ఎలా ఉన్నదో అది అలానే"** ప్రాతిపదికన **తేదీ: 22-08-2025**న అమ్మటకు నిర్ణయించడమైనది. సదరు ఆస్తి యొక్క **రిజర్వు ధర రూ. 23,40,000/- (రూపాయలు ఇరవై మూడు లక్షల నలభై వేలు మాత్రమే)** మరియు **ధరావతు సొమ్ము రూ.2,34,000/- (రూపాయలు రెండు లక్షల ముప్పై నాలుగు వేలు మాత్రమే)** గా నిర్ణయించడమైనది.

స్థిరాస్తి వివరణ:

గుంటూరు రిజిస్ట్రేషన్ జిల్లాలోని గుంటూరు రిజిస్ట్రేషన్ సబ్-జిల్లాలో ఉన్న గ్రామంలోని విస్తీర్ణం 168.1/2 చ.గ.లు లేదా 140.88 చ.మీ.ల సైట్ గుంటూరు గ్రామంలోని డి.నెం. 357/ఎ, ఎ.2-72 సెంట్లు మరియు డి.నెం. 358/బి, ఎ.1-93 సెంట్లు కలిగి ప్లాట్ నెం. 7, మున్సిపల్ డోర్ నెం. 136-3-66, అస్సెస్మెంట్ నెం. 1021052464 సైట్ గుంటూరు సిటీ, రెడ్డిపాలెం రోడ్డు, ఆదిత్య నగర్, 1వ లైన్ వద్ద ఆస్తి సరిహద్దులు: **తూర్పు:** ప్లాట్ నెం. 8, **దక్షిణం:** 21 అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** పప్పాల సుబ్బారెడ్డి మరియు ఇతరులకు చెందిన ఆస్తి, **ఉత్తరం:** ప్లాట్ నెం. 6. ఈ సరిహద్దుల్లో 168.1/2 చ.గ.లు లేదా 140.88 చ.మీ.ల విస్తీర్ణంలోని సైట్‌తో పాటు ఆర్‌సిసి బిల్డింగ్ తలుపులు, తలుపు ద్వారాలు, కిటికీలు కలిగి వున్నది.

తెలిసిన తాకట్టు రుణ భారాలు: లేవు

అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనలను అధికారిక వెబ్‌సైట్ **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ (https://www.canfinhomes.com/SearchAuction.aspx)** వద్ద లభించును. ఇ-వేలంలో పాల్గొనడంకోసం **www.bankeauctionwizard.com** రెఫర్ చేయండి.

తేదీ: 01-08-2025, ప్రదేశం: గుంటూరు — సం/-అధీకృత అధికారి, కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate

ప్రాంతీయ కార్యాలయం : విజయవాడ
డోర్ నెం. 54-15-18/6, యలమంచిలి కాంప్లెక్స్ (స్పెన్సర్స్) ఎదురుగా, విజయవాడ-520008. ఫోన్: 0866-2468600

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు:

1. **శ్రీ కొక్కిలిగడ్డ ఉమా మహేశ్వరరావు, తండ్రి:** శ్రీనివాసరావు, డి.నెం. 70-2-42/3, తోటవారి వీధి, పటమట, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా-520010.
2. **శ్రీ కొక్కిలిగడ్డ ఉమామహేశ్వరరావు, తండ్రి:** శ్రీనివాసరావు, శ్రీ గిరిజా రెసిడెన్సీ, ఎఫ్.ఎఫ్.1, మొదటి అంతస్తు, యనమలకుదురు, ఎన్టీఆర్ జిల్లా-520007.

డియర్ సర్ / మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.

మా కెనరా బ్యాంక్, పటమట బ్రాంచ్ నుండి శ్రీ కొక్కిలిగడ్డ ఉమామహేశ్వరరావు, తండ్రి: శ్రీనివాసరావు పొందిన లోన్/ఋణ సౌకర్యాల వివరములు:

లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేదీ	ఈ తేదీ నాటికి వడ్డీతో కలిపి బకాయి మొత్తం	వడ్డీ రేటు
హోమ్ లోన్ అకౌంట్ నెం. 0892619007522	రూ. 30,00,000/- తేది. 30.08.2018	రూ. 35,71,033.48/-	11.15%

మాకు తనఖా పెట్టిన వ్యక్తి/వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు/ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ **సదరు ఋణాన్ని తేది 24.07.2025న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ)గా వర్గీకరించింది.** అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా **రూ. 35,71,033.48 (అక్షరాల ముప్పై ఐదు లక్షల డెబ్బై ఒక్క వేయి ముప్పై మూడు రూపాయలు మరియు నలభై ఎనిమిది పైసలు మాత్రమే)** + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.

SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి

ఎ-షెడ్యూలు: కృష్ణా జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రీ, పటమట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, పెనమలూరు మండలం, యనమలకుదురు గ్రామం, సమీప డోర్ నెం. 4-20, ఆర్.యస్.నెం. 73/9 లో మొత్తం స్థల విస్తీర్ణం 307.12 చ॥గ॥లు. **హద్దులు: తూర్పు:** 24.0 అ॥ల వెడల్పు రోడ్డు 41.0 అ॥లు, **దక్షిణం:** చుండూరు పుష్పవతి యొక్క ఆస్తి 68.0 అ॥లు, **పడమర:** శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం యొక్క ఆస్తి 40.0 అ॥లు, **ఉత్తరం:** చుండూరు పుష్పవతి యొక్క ఆస్తి 68.6 అ॥లు.

నాలుగు హద్దుల మధ్య మొత్తం విస్తీర్ణం 307.12 చ॥గ॥ లేదా 256.79 చ॥మీ॥లో అవిభాజ్యపు ఉమ్మడి వాటా 40 చ॥గ॥ లేదా 33.445 చ॥మీ॥ మరియు

బి-షెడ్యూలు: ఎ-షెడ్యూల్‌లోని డిటో నెంబర్స్ ప్రకారం "శ్రీ గిరిజా రెసిడెన్సి" అనే పేరుతో నిర్మించబడిన గ్రూపు హౌస్ మొదటి అంతస్తులో ఫ్లాట్ నెం. ఎఫ్.ఎఫ్.1 **ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు:** ఉమ్మడి వరండా & మెట్లు, **దక్షిణం:** శూన్యాకాశం, **పడమర:** శూన్యాకాశం, **ఉత్తరం:** శూన్యాకాశం. ఈ హద్దులలో 1015 చ॥అ॥ల ఫ్లాట్ ప్లింత్ ఏరియా, 150 చ॥అ॥ల ఉమ్మడి ఏరియా, 100 చ॥అ॥ల బాల్కనీ ఏరియా, 100 చ॥అ॥ల కార్ పార్కింగ్ ఏరియా మరియు అన్ని అపార్టెనెన్స్ సౌలభ్య హక్కులతో.

తేదీ: 28.07.2025, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

స్పెషల్ డిఎస్‌సి ప్రకటించే వరకూ పోరాటం

- ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర
- పాడేరు ఏజెన్సీలో జీపుజాతా ప్రారంభం

ప్రజాశక్తి - చింతపల్లి (అల్లూరి జిల్లా)

ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సి ప్రకటించే వరకూ పోరాటం ఆగదని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర అన్నారు. ఆదివాసీలకు షెడ్యూల్డ్ ప్రాంతంలో వంద శాతం రిజర్వేషన్ కల్పించాలని, మెగా డిఎస్‌సి నుంచి ఏజెన్సీ టీచర్ పోస్టులను మినహాయించాలని, ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ 'ఆదివాసీ యువగళం' జీపుజాతా అల్లూరి జిల్లా చింతపల్లి మెయిన్ రోడ్డులో శుక్రవారం ఆరంభమైంది. ఈ నెల 8వ తేదీ వరకు కొనసాగనుంది. ముఖ్య అతిథిగా సురేంద్ర హాజరై జాతాను ప్రారంభించారు. ఈ జాతాకు రథ సారథులుగా ఎస్.ధర్మానపడాల్, కూడా రాధాకృష్ణ, జి.భాను, సిహెచ్.రావు, ఎస్.సత్యనారాయణ, ఎం.విష్ణుమూర్తి, డి.రాజు, కె.మాధవరావు ఉన్నారు. తొలిరోజు చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి ర్యాలీ చేపట్టి, బహిరంగ సభ నిర్వహించారు. అక్కడ సురేంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసీ దినోత్సవం రోజున ఏజెన్సీలో వంద శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ నియామక చట్టంపై స్పష్టమైన ప్రకటన చేయాలని, మెగా డిఎస్‌సి నుంచి ఏజెన్సీ టీచర్ పోస్టులను మినహాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పి.బాలదేవ్, జిల్లా గౌరవాధ్యక్షులు బోనంగి చిన్నయ్యపడాల్, స్పెషల్ డిఎస్‌సి సాధన కమిటీ జిల్లా సలహాదారు పిల్లుల ప్రసాద్ రావు, ఏజెన్సీ స్పెషల్ డిఎస్‌సి సాధన కమిటీ, నిరుద్యోగ సంఘం నాయకులు టి.రవి, భవాని, తదితరులు పాల్గొన్నారు.

జీపుజాతా ప్రారంభ సభలో మాట్లాడుతున్న కిల్లో సురేంద్ర

సైబర్ నేరగాళ్లు అరెస్టు

ప్రజాశక్తి -అనంతపురం క్రైం

కాంబోడియా దేశం కేంద్రంగా నకిలీ యాప్‌లో అమాయకులను మోసం చేస్తున్న సైబర్ గ్యాంగ్‌లోని ఐదుగురిని అనంతపురం జిల్లా పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. వారి నుంచి రూ.43 లక్షల నగదు, సెల్‌ఫోన్, ఇతర సాంకేతిక పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో వెస్ట్ ఢిల్లీకి చెందిన భావనేష్ గోయల్ అలియాస్ శ్యామ్, ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం బైసకుర్ గ్రామానికి చెందిన ధర్మేంద్ర సింగ్, హైదరాబాద్ జీడిమెట్లకు చెందిన సాపిరెడ్డి కోదండరామ దుర్గాసాయిప్రసాద్, ఎన్‌టిఆర్ జిల్లా చందర్లపాడుకు చెందిన కొంగతి కృష్ణ, వడ్లమూడి ఫణి కుమార్ ఉన్నారు. వారికి ఓ ప్రయివేట్ బ్యాంకు మేనేజర్ సహకరించినట్లు తెలుస్తోంది. అనంతపురం జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్‌పి పి జగదీష్ ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. అనంతపురం జిల్లా రాయదుర్గంకు చెందిన నరసింహప్ప తన ఫేస్‌బుక్ అకౌంట్‌లో ఇన్వెస్ట్మెంట్ టిప్స్ అంటూ తారాసపడిన పోస్టుకు ఆకర్షితుడయ్యారు. ఇందులో సైబర్ నేరగాళ్లు క్రియేట్ చేసి కాంబోడియ దేశం నుంచి ఆపరేట్ చేస్తున్న వాట్సాప్ గ్రూపులో సభ్యుడు అయ్యారు. వారి సూచించిన ఫేక్ అకౌంట్లలో తొలుత రూ.12 లక్షలు పెట్టుబడి పెట్టారు. ఇందులో రోజుల వ్యవధిలోనే రూ.5.50 లక్షలు లాభం వచ్చింది. తర్వాత ఈ ఏడాది ఏప్రిల్ 15 నుంచి మే 14 వరకు నెల రోజుల వ్యవధిలోనే విడతల వారీగా రూ.1,73,99,333 నగదును పెట్టుబడిగా పెట్టారు. ఆ తర్వాత ఈ డబ్బులను విత్‌డ్రా చేసేందుకు ఫేక్ యాప్స్ నిర్వాహకులు వివిధ అడ్డంకులు, కారణాలు చెబుతూ వచ్చారు. దీంతో బాధితుడు సైబర్ పోలీసులను ఆశ్రయించాడు. బాధితుని ఫిర్యాదు మేరకు ఫేక్ అకౌంట్లపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇందులో విజయవాడ ఫేక్ అకౌంట్‌ను లోతుగా విచారించగా వాస్తవాలు వెలుగు చూశాయి. విజయవాడలో ఓ ప్రయివేట్ బ్యాంకు మేనేజర్, మరో వ్యక్తి వడ్లమూడి ఫణికుమార్ ద్వారా తెరిచారు. ఈ అకౌంట్లకు సంబంధించిన బ్యాంకు పాసు పుస్తకాలను ఢిల్లీలోని శ్యాంజీ, ధర్మేంద్ర సింగ్‌లకు చేర్చారు. వారు ఢిల్లీ కేంద్రంగా ఫేక్‌అకౌంట్లలోని డబ్బులను ఇంటర్నెట్ బ్యాంకింగ్ యాక్సెస్‌తో వివిధ అకౌంట్ల ద్వారా డబ్బును మార్పిడి చేశారు. సదరు డబ్బును తదుపరి క్రిప్టో కరెన్సీ ద్వారా దేశం దాటించేందుకు సిద్ధమైన తరుణంలో పోలీసులకు చిక్కారు. ఈ కేసుకు సంబంధించి ఇంకా దర్యాప్తు కొనసాగుతోందని ఎస్‌పి జగదీష్ తెలిపారు.

జులైలో రూ.1.96 లక్షల కోట్ల జిఎస్‌టి వసూలు

న్యూఢిల్లీ : ఈ ఏడాది జులైలో వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) వసూళ్లు 7.5 శాతం పెరిగి రూ.1.96 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. గతేడాది ఇదే నెలలో రూ.1.82 లక్షల కోట్ల పన్ను వసూళ్లు జరిగాయి. దేశంలో ఇటీవల కాలంలో జిఎస్‌టి వసూళ్లు రూ.1.80 లక్షల కోట్లకు తగ్గకుండా కేంద్ర ఖజానాను కళకళలాడేలా చేస్తోన్నాయి. ఈ స్థాయిలో వసూళ్లు సాధించడం ఇది వరుసగా ఏడోసారి కావడం విశేషం. ఈ ఏడాది ఏప్రిల్‌లో అత్యధికంగా రూ.2.37 లక్షల కోట్ల వసూళ్లు నమోదయ్యాయి.

కీర్తన్

జాతీయస్థాయి స్విమ్మింగ్ పోటీలకు 'కాకతీయ' విద్యార్థి

ప్రజాశక్తి - నందిగామ : ఈ నెల మూడు తేదీ నుండి ఏడు వరకు గుజరాత్‌లోని అహ్మదాబాద్ నరసరావుపూర్ స్పోర్ట్స్ క్లబ్‌లో నిర్వహించనున్న 51వ జూనియర్ ఛాంపియన్‌షిప్ జాతీయ స్థాయి స్విమ్మింగ్ పోటీలకు కృష్ణా జిల్లా నందిగామలోని కాకతీయ స్కూలు విద్యార్థి ఎస్. కీర్తన్ ఎంపికయ్యారు. ఈమె బ్యాక్‌స్ట్రోక్ 50 మీటర్స్ విభాగంలో తలపడనున్నారు. జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థికి కాకతీయ విద్యాసంస్థల చైర్మన్ కాపా రవీంద్రనాథ్, భారతి, కాకతీయ డైరెక్టర్ కాపా కార్తికేయ, సుష్మా, ప్రిన్సిపల్ సత్యమూర్తి, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

రూ.1కే 30 రోజుల అన్‌లిమిటెడ్ కాల్స్

- బిఎస్ఎన్ఎల్ ఫ్రీడమ్ ప్లాన్ ఆవిష్కరణ

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగ టెలికం కంపెనీ బిఎస్ఎన్ఎల్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సరికొత్త ప్లాన్‌ను ఆవిష్కరించింది. కేవలం రూ.1కే 30 రోజుల అపరిమిత సేవలను అందిస్తున్నట్లు తెలిపింది. 'బిఎస్ఎన్ఎల్ ఆజాదీ కా ప్లాన్' పేరుతో అందిస్తున్న ఈ ఆఫర్ కొత్త వినియోగదారులకు వర్తిస్తుందని వెల్లడించింది. ఈ ప్లాన్‌లో భాగంగా రూ.1కే 30 రోజుల పాటు అపరిమిత వాయిస్ కాల్స్, రోజుకు 100 ఎస్సెమ్మెస్‌లు, రోజుకు 2జిబి డేటాను ఆఫర్ చేస్తోంది. ఈ ఆఫర్ ఆగస్టు 1 నుంచి 31 వరకు అందుబాటులో ఉంటుంది. ఆసక్తి గల వినియోగదారులు ఈ ఆఫర్ కోసం సమీపంలోని బిఎస్ఎన్ఎల్ సర్వీస్ సెంటర్ సంప్రదించాలని సూచించింది.

అమెరికా సుంకాలు ఆక్వా రైతులకు పెనుభారమే

- డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు

ప్రజాశక్తి - కాళ్ల (పశ్చిమగోదావరి)

భారత్ ఎగుమతులపై అమెరికా 25 శాతం పన్ను విధించిందని, ఇది ఆక్వా రైతులకు పెనుభారమేనని ఎపి డిప్యూటీ స్పీకర్, ఉండి ఎమ్మెల్యే కనుమూరు రఘురామకృష్ణరాజు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా కాళ్ల మండలంలోని పెదఅమిరంలో ఆక్వా రైతుసంఘ నాయకులతో శుక్రవారం ఆయన సమావేశమయ్యారు. ట్రంప్ విధించిన సుంకం తగ్గించేందుకు భారత ప్రభుత్వం, ప్రధాని మోడీ, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ప్రయత్నాలు సాగిస్తున్నట్లు తెలిపారు. త్వరలో ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ ఇస్తామని, ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు విద్యుత్ శాఖ మంత్రితో మాట్లాడి ధర తగ్గేలా చూస్తామని, వీలైనంత త్వరగా ఆక్వా రైతుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అన్నదాతా సుఖీభవ సొమ్ము శనివారం నుంచి రైతుల ఖాతాల్లో జమవుంతుందని, ఈ నెల 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆక్వా రైతుల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.గజపతిరాజు, వేగేశ్న సత్యనారాయణరాజు, జికెఎఫ్.సుబ్బరాజు, ఆక్వా రైతులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ఎపి గవర్నమెంట్ పాఠ్యపుస్తకాల ప్రెస్

ఆర్‌సి.నెం.353/T1/2025, **ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు నోటీసు** తేది : 01.08.2025

వివరణ : 2025-26 విద్యా సంవత్సరం కొరకు ఆరు గిరిజన భాషల (కొండ, కోయ, కువి, శవర, సుగలి మరియు ఆదివాసీ ఓరియా) లో క్లాస్-1 వర్క్ పుస్తకాలు మరియు యాక్టివిటీ పుస్తకాల కొరకు ఎమ్‌టిబిఎమ్ఎల్ఇ (మాతృభాష ఆధారిత బహుభాషా విద్య ప్రాథమిక మూలాలు) యొక్క సప్లయి మరియు ప్రింటింగ్. సుమారు టెండర్ విలువ : రూ.75.00 లక్షలు. టెండర్ ఆన్‌లైన్ రసీదు : 02.08.2025 నుండి 11.08.2025. వివరాలకు **www.apeprocurement.gov.in** సందర్శించగలరు.

సం/- డైరెక్టర్, ఏ.పి.గవర్నమెంట్ పాఠ్యపుస్తకాల ప్రెస్, మంగళగిరి
DIPRNo.17186/CL/ADVT/1/1/2021-22

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
కమీషనర్ ఆఫ్ హ్యాండ్‌లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ : మంగళగిరి
4వ అంతస్తు, ఐహెచ్‌సి కార్పొరేట్ భవనం, ఆటోనగర్, మంగళగిరి, గుంటూరు జిల్లా, ఎ.పి.

షార్టు టెండరు నోటీసు

ఆర్ఎస్.నం.2058/2025-హెచ్/ఇంగ్లీష్, తేది : 01.08.2025

స్వాతంత్ర దినోత్సవం-2025లో పాల్గొనేందుకు పట్టిక/ ఫ్లోట్ ఒక జిల్లా ఒక ఉత్పత్తి (ఓడిఓపి) కాన్సెప్ట్ రూపకల్పన మరియు నిర్మాణం కొరకు బిడ్లను ఆహ్వానించడమైనది. టెండరు రసీదు చివరి తేదీ మరియు సమయం : 05.08.2025, మ.12.00 గం. వరకు. పని స్కోప్ కొరకు మరియు టెండర్ ఫారం కొరకు దయచేసి **https://handlooms.ap.gov.in** సందర్శించండి. వివరాలకు 8008705792, 8008705757 సంప్రదించగలరు.

సం/- ఎ.మురళీకృష్ణ, కమీషనర్ (హెచ్ అండ్ టి) తరపున
DIPRNo.4308PP/CL/ADVT/1/1/2021-22

VIJAYAWADA MUNICIPAL CORPORATION

`E' Procurement Notice
No.18/VMC/CDB/2025-26, Dt.01-08-2025

Roads, Pipe lines, Toilets, Drain, Culvert, Water supply, repairs (Total 69 works)-Est. Amount Rs.1497.11 Lakhs.

All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of

Further details and any corrigendum can be seen@ **www.tenderapeprocurementoovin.** S/d- **For COMMISSIONER**

ఫారం జి
పశ్చిమ గోదావరి జిల్లా వద్ద ఆగ్రో- ఇండస్ట్రీ లో పని చేస్తున్న మెసెర్స్.వంశీ తేజ మోడ్రన్ రైస్ మిల్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క ఆసక్తి వ్యక్తీకరణ కొరకు ఆహ్వానం
(ఇన్సాల్వెన్సీ అండ్ బాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (కార్పొరేట్ వ్యక్తుల కొకు ఇన్సాల్వెన్సీ రిసొల్యూషన్ ప్రక్రియ) యొక్క రెగ్యులేషన్ 36ఎ లోని సబ్ రెగ్యులేషన్ (1) క్రింద)

సంబంధిత వివరాలు		
1.	కార్పొరేట్ రుణగ్రస్తుని పేరు తో పాటు పాన్/ సిఐఎన్/ ఎల్ఎల్‌పి నం.	వంశీ తేజ మోడ్రన్ రైస్ మిల్ ప్రైవేట్ లిమిటెడ్ సిఐఎన్ : U15122AP2012PTC080350 పాన్ : AAECV0177C
2.	నమోదిత కార్యాలయం చిరునామా	డో.నం.3-249, కోడేరు-తాడేపల్లిగూడెం రాష్ట్ర హైవే, ఆలమూరు, పెనుమంత్ర మండలం, ఆంధ్రప్రదేశ్, ఇండియా-534126.
3.	వెబ్‌సైట్ యొక్క యుఆర్ఎల్	https://vtmrmpl.stellarinsolvency.com/
4.	స్థిర ఆస్తులలో ఎక్కువ భాగం ఉన్న ప్రదేశం యొక్క వివరాలు	2020-21 ఆర్థిక సంవత్సరంలో రైస్ మిల్లు/ఫ్యాక్టరీని మూడవ పక్షానికి విక్రయించారు. మిగిలిన నామ మాత్రమేపు ఆస్తులు డో.నం.3-249, కోడేరు-తాడేపల్లిగూడెం రాష్ట్ర హై వే, ఆలమూరు, పెనుమంత్ర మండలం, ఆంధ్రప్రదేశ్, ఇండియా-534 126 వద్ద ఉన్నవి.
5.	ప్రధాన ఉత్పత్తులు/సేవల స్థాపిత సామర్థ్యం	ఎన్/ఎ, 2020-21 ఆర్థిక సంవత్సరంలో రైస్ మిల్లు/ఫ్యాక్టరీని మూడవ పక్షానికి విక్రయించారు.
6.	గత ఆర్థిక సంవత్సరంలో అమ్ముడైన ప్రధాన ఉత్పత్తులు/ సేవల పరిమాణం మరియు విలువ	ఎన్/ఎ, 31-03-2025 నాటికి దాని చివరిగా అందుబాటులో ఉన్న ఆర్థిక నివేదికల నుండి స్పష్టంగా కనిపిస్తున్నట్లుగా కంపెనీలో కార్యకలాపాల నుండి ఎటువంటి ఆదాయం లేదు.
7.	ఉద్యోగులు/కార్మికుల సంఖ్య	ఎన్/ఎ, సమాచారం అందుబాటులో ఉన్నంత వరకు ఉద్యోగులు/ కార్మికులు లేరు.
8.	చివరిగా అందుబాటులో ఉన్న రెండు సంవత్సరాల ఆర్థిక నివేదికలు (షెడ్యూల్‌లతో సహా) తో పాటు మరిన్ని వివరాలు, రుణదాతల జాబితాలు యుఆర్ఎల్ వద్ద అందుబాటులో ఉన్నాయి:	వివరాల కొరకు, దయచేసి ip.vamseetejaricemill@gmail.com వద్ద సంప్రదించగలరు. వెబ్‌సైట్ : https://vtmrmpl.stellarinsol vency.com/ ను సందర్శించగలరు.
9.	కోడ్ యొక్క సెక్షన్ 25(2) (హెచ్) క్రింద పరిష్కార దరఖాస్తుదారులకు అర్హత యుఆర్ఎల్‌లో అందుబాటులో ఉంది :	వివరాల కొరకు, దయచేసి ip.vamseetejaricemill@gmail.com వద్ద సంప్రదించగలరు. వెబ్‌సైట్ : https://vtmrmpl.stellarinsolvency.com/ ను సందర్శించగలరు.
10.	ఆసక్తి వ్యక్తీకరణ స్వీకరణకు చివరి తేదీ	18 అగస్టు, 2025
11.	సంభావ్య పరిష్కార దరఖాస్తుదారుల తాత్కాలిక జాబితా జారీ తేదీ	27 అగస్టు, 2025
12.	తాత్కాలిక జాబితాకు అభ్యంతరాలు సమర్పించడానికి చివరి తేదీ	01 సెప్టెంబరు, 2025
13.	సంభావ్య రిజల్యూషన్ దరఖాస్తుదారుల తుది జాబితా జారీ తేదీ	11 సెప్టెంబరు, 2025
14.	సమాచార మెమోరాండం జారీ చేసిన తేదీ, మూల్యాంకన మాతృక మరియు పరిష్కార అభ్యర్థన కాబోయే పరిష్కార దరఖాస్తుదారులకు ప్రణాళికలు	16 సెప్టెంబరు, 2025
15.	పరిష్కార ప్రణాళికలను సమర్పించడానికి చివరి తేదీ	16 అక్టోబర్ 2025
16.	ఇఓఐ సమర్పించడానికి ఇమెయిల్ ఐడిని ప్రాసెస్ చేయండి	ip.vamseetejaricemill@gmail.com
17.	కార్పొరేట్ రుణగ్రహీత యొక్క వివరాలు ఎమ్ఎస్ఎమ్ఇ గా రిజిస్ట్రేషన్ స్థితి	ఎన్/ఎ

సం/-
శ్రీ.కంభంమెట్టు శ్రీవంశీ
రిసొల్యూషన్ ప్రొఫెషనల్
ఐబిబిఐ రిజి.నం.: IBBI/IPA-001/IP-P00664/2017-2018/11141
ఎఎఫ్ఎ 31.12.2025 వరకు చెల్లుతుంది
నమోదిత చిరునామా : ఫ్లాట్ నం.ఎ-85, ఫ్లాట్ నం.డిఎక్స్-4, శ్రీ వరసిద్ది నివాస్, రోడ్డు నం.11, సాయి బాబా గుడి ఎదురు, జూబ్లీ హిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500033.
వంశీ తేజ మోడ్రన్ రైస్ మిల్ ప్రైవేట్ లిమిటెడ్ కొరకు- సిఐఆర్‌పి క్రింద

ప్రదేశం:హైదరాబాద్
తేది:02.08.2025

6వ అమ్మకపు ప్రకటన

[illegible]

E-mail: rp.karuturiceramics@gmail.com, bhagabhushan@yahoo.com

ఇ-వేలం

[illegible]

https://ibbi.baanknet.com/eauction-ibbi/home

ఆస్తి వివరణ	రిజర్వు ధర (రూ.లో)	ధరావత్తు మొత్తం (రూ.లో)	బిడ్ పెంపుదల విలువ (రూ.లో)
[illegible]	5,50,54,688/-	55,05,468/-	5 లక్షలు

[illegible]	14-08-2025
[illegible]	14-08-2025
[illegible]	16-08-2025
[illegible]	03.30 P.M to 04.30 P.M of 19-08-2025

[illegible]

తేది: 01.08.2025,
ప్రదేశం: హైదరాబాద్.

ఐబిబిఐ రిజిస్ట్రేషన్ నెం: IBBI/IPA-001/IP-P00032/2016-17/10085

జీవన సౌరభం

నిద్రలో కనే కలలు ఎప్పుడూ నిజం కావు. ఏ కల కోసం నిద్రను వదులుకుంటామో అవి నిజమౌతాయి.

మీ కోసం

ఫ్రిజ్ శుభ్రం చేయడానికి బైకార్బొనేట్ సోడా వాటర్‌ని ఉపయోగిస్తే చెడు వాసనలు పోతాయి.

విద్యార్థులకు నిరంతర 'ఉపకారం'

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద, సామాన్య వ్యవసాయ కుటుంబాలకు చెందిన పిల్లలకు తమ చదువుకోసం తల్లిదండ్రులు పడే తాపత్రయం, ఆర్థిక ఇబ్బందులు బాగా తెలుసు. అలాంటి వారిని వెన్నుతట్టి ప్రోత్సహించి అద్భుతాలు సృష్టించే ఉపాధ్యాయులు చాలామంది ఉన్నారు. అలాంటి కృషి నిరంతరం సాగిస్తున్న ఉపాధ్యాయుడు బండి రాము. కేంద్ర ప్రభుత్వం అందించే జాతీయ ప్రతిభా ఉపకార వేతనాలు (నేషనల్ మీన్స్- కమ్- మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్)లను సాధించేలా ప్రోత్సహిస్తున్నారు. ఆర్థిక వెసులుబాటుతో చదువుల్లో ఉన్నతంగా రాణించేలా కృషి చేస్తున్నారు. రాముతోపాటు ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని పలువురు ఉపాధ్యాయులు ఇందులో భాగస్వాములయ్యారు.

గుంటూరు జిల్లా చిలకలూరిపేట మండలం పసుమర్రు గ్రామానికి చెందిన బండి రాము గత 23 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నారు. విద్యార్థుల్లో ఆల్‌రౌండ్ అభివృద్ధికి ఆయన కృషిచేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేసే ఉపకార వేతనాలను ఏ విధంగా సద్వినియోగం చేసుకోవచ్చో, తద్వారా తమ చదువును ఎలా కొనసాగించొచ్చో ఆయన విద్యార్థులకు వివరిస్తారు. ప్రభుత్వం ద్వారా ఉపకార వేతనాలు వస్తే తమ చదువుకు కొంత భరోసా ఉంటుందని, తల్లిదండ్రులకు ఆర్థిక భారం ఎంతోకొంత తగ్గుతుందని ఆయన పిల్లలకు ప్రబోధిస్తుంటారు. పిల్లల అభిరుచులను తెలుసుకోవటమే కాకుండా ఎంపిక చేసుకున్న రంగాల్లో స్థిరపడాలంటే భవిష్యత్తుకు భరోసా ఉండాలంటే ఎలాంటి ప్రణాళిక ఉండాలో సోదాహరణంగా చెబుతుంటారు. ప్రపంచ విజ్ఞానం, జాతీయ అంతర్జాతీయ పరిణామాలు, కెరీర్ గైడెన్స్, లక్ష్యాల ఎంపిక-వాటి సాధనకు అవసరమైన కృషి, ప్రణాళికా పద్ధతులు గురించి తెలియజేస్తుంటారు. ఆడుతూ పాడుతూ పాఠాలు బోధించటం ఆయనలో సరికొత్త శైలి. ఎక్కడ పనిచేసినా అక్కడి పిల్లలతో మమేకమై వారిలోని సృజనాత్మక శక్తులను వెలికితీసి, వారిని మరింత నిపుణులుగా తీర్చిదిద్దటానికి కృషిచేస్తుంటారు. పనిచేసిన అన్ని చోట్లా మంచి ఉత్తీర్ణతా ప్రమాణాలు సాధించటమే కాకుండా జాతీయ ప్రతిభా ఉపకార వేతనాల సాధనలో విద్యార్థులను నిపుణులుగా తయారుచేస్తారు. ఏటేటా తను పనిచేసే పాఠశాలలో కొంతమంది విద్యార్థులైనా ఈ స్కాలర్‌షిప్‌లకు ఎంపికయ్యేలా పాటుపడుతుంటారు.

బొల్లాపల్లి మండలం రావులాపురం జెడ్‌పిహెచ్‌ఎస్‌లో అక్టోబర్ 17, 2012న ఆయన సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడిగా (స్కూల్ అసిస్టెంట్)గా విధుల్లో చేరారు. ఆ తర్వాత రొంపిచర్ల మండలం విప్పర్లరెడ్డిపాలెంలో పదేళ్లపాటు పనిచేశారు. అక్కడ పనిచేసిన కాలంలో 145 మంది విద్యార్థులు ఎన్ఎంఎంఎస్‌ఎస్‌కు ఎంపికయ్యేలా కృషిచేశారు. తరువాత నర్సరావుపేట మండలం యల్లమందలో ఎనిమిదేళ్లపాటు పనిచేశారు. గత రెండేళ్లనుంచి నాదెండ్ల మండలం సాతులూరు పాఠశాలలో పనిచేస్తున్నారు.

ఒక్కో ఇంట్లో ఇద్దరు, ముగ్గురేసి...

రొంపిచర్ల మండలంలోని రెడ్డిపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏటేటా విద్యార్థులు ఘనత సాధిస్తున్నారు. 2007 నుంచి 2014 వరకూ ఒకే ఇంట్లో ఇద్దరు, ముగ్గురు చొప్పున ఉపకార వేతనాలను పొందుతూ భవిష్యత్తును తీర్చిదిద్దుకున్నారు. ఏకంగా 107 మంది ఉపకార వేతనాలను పొందారు. రెడ్డిపాలెం గ్రామానికి చెందిన ఒక ఇంటి బిడ్డలు ఎ.భారతి-సురేంద్రరెడ్డి, సందీప్‌రెడ్డి, గోవిందమ్మ,-గోవిందయ్య, అనూష-శిరీష, బల్లగిరి శ్రీను- గోపి, కుంబా గోపి- అశోక్, అమరలింగేశ్వరరావు- కళ్యాణ చక్రవర్తి, రామతులసి- సింగారావు .. ఇలా ఎందరో ఉపకార వేతనాలు సాధించిన వారిలో ఉన్నారు. కృషి, పట్టుదల ఉంటే ఫలితాలు వాటంతట అవే తలుపు తడతాయని విద్యార్థులు నిరూపిస్తున్నారు.

ప్రత్యేక తర్ఫీదు

ఉపకార వేతనాలు సాధిస్తున్న విద్యార్థుల్లో ఎక్కువమంది వ్యవసాయ కుటుంబాలకు చెందిన వారే. తమ తల్లిదండ్రులకు ఆర్థిక వెసులుబాటు కల్పించే దిశగా ఉపకార వేతనాలు సాధించాలని చిన్నారులు లక్ష్యం ఏర్పాటు చేసుకుంటున్నారు. దానికి ఉపాధ్యాయుల సహకారం తోడైంది. దీంతో విప్పర్లరెడ్డిపాలెం ఉన్నత పాఠశాలలో చదువుతూ ఉపకార వేతనాలు సాధించారు. బండి రాముతో పాటు మరికొంతమంది ఉపాధ్యాయులు ఈ కృషిలో భాగస్వాములవుతున్నారు. 2007 నుంచి ఈ పాఠశాల విద్యార్థులు ఉపకార వేతనాలను సాధిస్తూనే ఉన్నారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులకు ఆయా పాఠశాలల్లోని ఉపాధ్యాయులు ఉచితంగా ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేస్తున్నారు. 2007లో 7, 2008లో 8, 2009లో 14, 2010లో 17, 2011లో 26, 2012లో 22 మంది విద్యార్థులు అర్హత సాధించారు. 2009లో 153 మార్కులతో అల్లటిపల్లి సందీప్‌రెడ్డి జిల్లాలోనే ప్రథమస్థానంలో నిలిచాడు. 2014 నుంచి 2025 వరకూ వందలాది మంది విద్యార్థులకు తర్ఫీదును ఇస్తూనే ఉన్నారు. ఏటేటా ఎంపికలు కొనసాగుతూనే ఉన్నాయి.

సహచర మిత్రబృందం ఐక్యంగా...

ఎన్ఎంఎంఎస్ లక్ష్యంగా విద్యార్థులను తీర్చిదిద్దటం కోసం బండి రాము తన సహచర ఉపాధ్యాయబృందం 23 మందితో కృషి ప్రారంభించారు. నర్సరావుపేటకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు వెన్నపూస ఎక్కిరెడ్డి (గణిత ఉపాధ్యాయులు- శంకర భారతీపురం జెడ్పీహెచ్ఎస్), షేక్ సుబానీ (సైన్స్ ఉపాధ్యాయుడు, కుంకలగుంట జెడ్పీహెచ్ఎస్), ఇందిర, సుందరమ్మ (ఫిజిక్స్ ఉపాధ్యాయులు-నగరికల్లు), ఎస్‌కె ఫాతిమున్నీసా (సోషల్ ఉపాధ్యాయులు-జెడ్పీహెచ్ఎస్ మాదల) ఇందులో కీలక బాధ్యతలు నిర్వహించారు. నర్సరావుపేట ఉప విద్యాశాఖాధికారి ఆధ్వర్యంలో 35 మంది ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు నెలరోజులపాటు శ్రమించి 'ఎన్ఎంఎంఎస్- ఎస్ఎటి మెటీరియల్‌ను తయారుచేశారు. ఎంఎస్ఆర్‌కె ప్రసాద్, బి.రామకోటేశ్వరరావు, సాయి తిరుమల ఇంజనీరింగ్ కాలేజ్, నర్సరావుపేట ఆక్స్‌ఫర్డ్ స్కూల్ యాజమాన్యాల సహకారంతో పుస్తకాలను ప్రింట్ చేసి, విద్యార్థులకు పంపిణీ చేశారు. అప్పటి జిల్లాకలెక్టర్ ఎస్.సురేష్‌కుమార్ ఉపకార వేతనాలను పొందిన విద్యార్థులతోపాటుగా వారికి ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చిన బండి రాము, ఉపాధ్యాయులను అభినందించారు.

- యడవల్లి శ్రీనివాసరావు

ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతున్నాం

జాతీయప్రతిభా ఉపకార వేతనాలకు విద్యార్థినీ విద్యార్థులు ఎంపిక య్యేలా కృషిచేస్తున్నా. ఎంపికైన విద్యార్థులకు నెలకు రూ.1000 చొప్పున ఏడాదికి మొత్తం రూ.12 వేలు ఉపకార వేతనంగా ఇస్తుండగా 9 నుంచి ఇంటర్మీడియట్ వరకూ పూర్తిచేసే అవకాశం ఉంది. ఎంపిక పరీక్ష మెంటల్ ఎబిలిటీ టెస్ట్ (మ్యాట్)లో 90 మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలకు 90 మార్కులు, స్కాలస్టిక్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (శాట్)లో 90 మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలకు 90 మార్కులుంటాయి. 7, 8 తరగతుల స్థాయిలో సోషల్, సైన్స్, మ్యాథ్స్‌లో ప్రశ్నలు సులభంగా విద్యార్థులు రాసేలా మేము తర్ఫీదు ఇస్తున్నాం.

- బండి రాము, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు

నల్లబల్ల స్వగతం..!

నల్లబల్ల నేను
తరగతి వెలుగుదివ్వె నేను
సుద్దముక్క ఉంటే చాలు
చక్కని కబుర్లు అందిస్తాను
విజ్ఞాన కాంతులు
ప్రసరిస్తాను

నల్లబల్ల నేను
పిల్లల భవితకు దారిదీపం
నేను
కల్మషం లేని మనసును
నేను
నాపై ఏమి రాసిన అదే
అందిస్తాను
అన్ని భాషలను
నింపుకుంటాను

నల్లబల్లను నేను
బాలల నేస్తం నేను
మొదటిగా విద్యార్థులను
పలకరిస్తాను
అక్షరాలతో అలరిస్తాను
మంచి మాటలను
ప్రసరిస్తాను

నల్లబల్లను నేను
విద్యకు వరమై నేను
పిల్లలని చూస్తుంటాను
వాళ్ల కన్నులలో
నేనుంటాను
నల్లబల్లను నేను
గురువుల ఆయుధం నేను

- మొర్రి గోపి,
కవిటి,
శ్రీకాకుళం జిల్లా,
88978 82202

లెక్క చేయండి

పిల్లలూ, ఇక్కడ రంగురంగుల యాపిల్స్ కనిపిస్తున్నాయి కదా! కింద ఇచ్చిన క్లూ ఆధారంగా ఏ రంగు యాపిల్స్ ఎన్ని వున్నాయో లెక్క చేయండి చూద్దాం.



______ green apples + ______ red apples = ______

______ blue apples + ______ green apples = ______

______ red apples + ______ blue apples = ______

నేను గీసిన బొమ్మ

పి.పర్వీన్,
6వ తరగతి,
ఆదర్శ పాఠశాల,
గోస్పాడు, నంద్యాల జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

సత్యమేవ జయతే
భారత ప్రభుత్వం

సంపన్నమైన దేశాన్ని నిర్మించడానికి అన్నదాతలను గౌరవించడం

పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద

నేడు, రూ.20,500 కోట్లకు పైగా 20వ విడత 9 కోట్ల 70 లక్షల మంది రైతుల ఖాతాలోకి నేరుగా బదిలీ చేయనున్నారు

వీరి ద్వారా

శ్రీ నరేంద్ర మోడీ

ప్రధానమంత్రి

02 ఆగస్టు, 2025 | ఉ.11:00గం.లు | వారణాసి, ఉత్తరప్రదేశ్

ఇప్పటి వరకు, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద రైతులకు రూ.3.70 లక్షల కోట్ల సమ్మాన్ రాశి విడుదల చేయబడింది

ప్రపంచంలోని అతిపెద్ద ప్రత్యక్ష ప్రయోజన బదిలీ (డిబిటి) పథకాలలో ఒకటి

రైతులకు రూ.6000 వార్షిక సహాయం

85% కంటే ఎక్కువ పీఎం కిసాన్ లబ్ధిదారులు చిన్న మరియు సన్నకారు రైతులు

నలుగురు పీఎం-కిసాన్ లబ్ధిదారులలో కనీసం ఒకరు మహిళ

విత్తనం నుండి మార్కెట్ వరకు రైతులకు ప్రధానమంత్రి మోడీ మద్దతు

గత 11 సంవత్సరాలలో వ్యవసాయ బడ్జెట్ రూ.22 వేల కోట్ల నుండి 5 రెట్లు ఎక్కువ పెరుగుదల రూ.1.27 లక్షల కోట్లకు పెరిగింది

గత 11 సంవత్సరాలలో, ఆహార ధాన్యాల ఉత్పత్తి 246 మిలియన్ టన్నుల నుండి 354 మిలియన్ టన్నులకు పెరిగింది మరియు ఉద్యాన పంటల ఉత్పత్తి 280 మిలియన్ టన్నుల నుండి 362 మిలియన్ టన్నులకు పెరిగింది

सॉइल हेल्थ कार्ड
నేలసారాన్ని పెంచడానికి మరియు ఎరువులను వివేకవంతంగా ఉపయోగించడానికి రైతులకు 25 కోట్లకు పైగా సాయిల్ హెల్త్ కార్డులు పంపిణీ చేయబడ్డాయి

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద, ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టాలను భర్తీ చేయడానికి రైతులకు రూ.1.83 లక్షల కోట్లు చెల్లించబడ్డాయి

గత 11 సంవత్సరాలలో రూ.23లక్షల కోట్లకు పైగా చెల్లించిన గోధుమలు, వరి,పత్తి, పప్పుధాన్యాలు మరియు నూనెగింజల పంటలను ఎంఎస్‌పి వద్ద సేకరించడం

గత 11 సంవత్సరాలలో రూ.14 లక్షల కోట్ల ఎరువుల సబ్సిడీ మరియు రైతులకు సరసమైన ధరలకు సకాలంలో ఎరువుల సరఫరా

ఇ-నామ్ ప్లాట్‌ఫామ్‌తో అనుసంధానించబడిన 1522 వ్యవసాయ మండీలు రూ.4.20 లక్షల కోట్లకు పైగా లావాదేవీలను సులభతరం చేసింది

'ప్రతి చుక్కకు ఎక్కువ పంట'-సూక్ష్మ నీటిపారుదల కవరేజ్ 42 లక్షల హెక్టార్ల నుండి 100 లక్షల హెక్టార్లకు పెరిగింది

డిడి న్యూస్ లేదా డిడి కిసాన్ ఛానెల్‌లో కార్యక్రమం యొక్క ప్రత్యక్ష ప్రసారాన్ని చూడండి
न्यूज़ किसान
మమ్మల్ని అనుసరించండి: @AgriGoI
మరిన్ని వివరాల కోసం, క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి

CBC 01102/13/0002/2526

మైనింగ్ అనుమతులు రద్దు చేయాలని ఆందోళన

ప్రజాశక్తి-వరికుంటపాడు (నెల్లూరు జిల్లా)

నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలం జంగంరెడ్డిపల్లిలో చేపడుతున్న మైనింగ్ అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు శుక్రవారం జాతీయ రహదారిపై బైఠాయించి ఆందోళనకు దిగారు. 'మైనింగ్ వద్దు.. గ్రామమే ముద్దు, మైనింగ్ అనుమతులు రద్దు చేయాలి' అని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు గ్రామస్తులతో మాట్లాడి ఆందోళన విరమించాలని కోరారు. దీంతో, పోలీసులు, గ్రామస్తుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. మైనింగ్ కారణంగా పంచాయతీలోని దాదాపు 300 కుటుంబాలు ఊరు విడిచి వెళ్లే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. మైనింగ్ అనుమతులు రద్దు చేయాలని కోరుతూ గతంలో దేవాదాయ శాఖ మంత్రి రామనారాయణరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌లకు వినతిపత్రాలు అందజేశామని తెలిపారు. ఎంత మంది అధికారులకు మొరపెట్టుకున్నా తమ బాధను ఎవరూ అర్థం చేసుకోవడంలేదని కన్నీటి పర్యంత మయ్యారు. మైనింగ్ పనులకు సంబంధించిన అనుమతులు నిలిపి వేసే వరకు తమ నిరసనను ఏదొక విధంగా తెలియజేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. పోలీసులు సర్దిచెప్పి గ్రామస్తులను ఇళ్లకు పంపించారు.

రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

విటిపిఎస్ హాస్పటల్ ప్రయివేట్ సంస్థకు అప్పగింత ?

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం (ఎన్‌టిఆర్ జిల్లా)

విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్ (విటిపిఎస్) హాస్పటల్ నిర్వహణ ఇక నుంచి ప్రయివేట్ సంస్థల చేతుల్లోకి వెళ్లనుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని విద్యుత్ సంస్థల ఆస్పత్రులను ప్రయివేట్ సంస్థలకు అప్పగిస్తూ ఎపి జెన్ కో యాజమాన్యం తాజాగా నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ప్రస్తుతం విటిపిఎస్ ఆస్పత్రిలో వైద్య సేవలను విజయవాడ భవ్య హెల్త్ సర్వీస్ ప్రయివేట్ లిమిటెడ్‌కు అప్పగించారు.

జగన్ మాదిరి నేరస్తులను ప్రోత్సహించలేదు : పెమ్మసాని

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

అధికారంలో ఉన్నప్పుడు అరాచకాలకు పాల్పడి... అధికారం పోయిన తర్వాత గౌతమ బుద్ధుడిలాగా మాజీ సిఎం జగన్ మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరులో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. సంబంధం లేని అంశాల్లో ఎంతమంది టిడిపి నేతలను అక్రమంగా అరెస్టు చేసి జైలులో పెట్టారో ప్రజలు ఇంకా మర్చిపోలేదన్నారు. జగన్ మాదిరిగా తాము నేరస్తులను ప్రోత్సహించలేదని, తప్పు చేసిన వారిని చట్టపరిధిలోనే అరెస్టు చేస్తున్నారని తెలిపారు. ఎవ్వరు తప్పు చేసినా వదిలే ప్రసక్తేలేదన్నారు. తాము అధికారంలోకి వస్తే అట్లా చేస్తాం..ఇట్లా చేస్తాం అని బెదిరించడం, అధికారులను బ్లాక్ మెయిల్ చేయడం జగన్‌కు మాత్రమే చెల్లుబాటు అవుతుందని విమర్శించారు. చంద్రబాబు నాయుడు, లోకేష్ పర్యటనలను వైసిపి వారు ఎలా అడ్డుకున్నది ప్రజలెవ్వరూ మర్చిపోలేదన్నారు.

సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులకు అస్వస్థత

ప్రజాశక్తి - బుక్కరాయసముద్రం

అనంతపురం సెంట్రల్ యూనివర్సిటీలోని పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. తోటి విద్యార్థుల కథనం ప్రకారం... సెంట్రల్ యూనివర్సిటీలో యుజి, పిజి పిహెచ్‌డి కోర్సుల్లో చేరిన ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్ విద్యార్థులకు ఇక్కడి వాతావరణం పడకపోవడంతో జలుబు, దగ్గు, గొంతు నొప్పి, జ్వరం సంబంధిత లక్షణాలతో బాధపడుతున్నారు. ఇలా దాదాపు 30 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. విషయం తెలుసుకున్న యూనివర్సిటీ సిబ్బంది వెంటనే వైద్యాధికారులను సంప్రదించి యూనివర్సిటీలోనే వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. జ్వరం లక్షణాలు ఎక్కువగా ఉన్న వారిని అనంతపురం సర్వజన ఆస్పత్రికి తరలించారు. విద్యార్థులకు స్థానిక వాతావరణం సరిపోక అస్వస్థతకు గురయ్యారని ప్రభుత్వ వైద్యులు తెహర్నిశ తెలిపారు. ప్రస్తుతం అందరి ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు.

బీహార్‌లో ఎస్ఐఆర్‌పై ప్రత్యేక చర్చ జరపాలి

మొదటి పేజీ తరువాయి

జాబితా సవరణ, ఒడిశాలో మహిళలు, బాలికలపై నేరాలు, ఇతర రాష్ట్రాల్లో బెంగాలీ వలస కార్మికులపై వివక్ష, ఛత్తీస్‌గఢ్‌లోని దుర్గ్‌లో ఇద్దరు నన్స్‌ను అన్యాయంగా అరెస్టు, అమెరికా విధించిన 25 శాతం సుంకాలు, జరిమానా ప్రభావం, ఐటీ రంగంలో భారీ తొలగింపులు వంటి అంశాలపై చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ సభ్యులు 30 నోటీసులు సమర్పించారు. వాటిని తిరస్కరిస్తున్నట్టు డిప్యూటీ చైర్మెన్ హరివంశ్ ప్రకటించారు. దీంతో ప్రతిపక్ష సభ్యులు ఆందోళన దిగారు. వెంటనే సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. అనంతరం తిరిగి ప్రారంభమైన సభలో ప్రతిపక్షాలు ఆందోళన కొనసాగించాయి. దీంతో సభను సోమవారానికి వాయిదా వేస్తున్నట్టు ప్యానల్ చైర్మెన్ ఘనశ్యామ్ తివారీ ప్రకటించారు.

పార్లమెంట్ ఆవరణంలో ప్రతిపక్షాలు ఆందోళన

పార్లమెంట్ ఉభయ సభలు ప్రారంభానికి ముందు పెద్ద ఎత్తున ఇండియా బ్లాక్ ఎంపీలు నిరసనకు దిగారు. పార్లమెంట్ మకర ద్వారానికి ఎదురుగా చేపట్టారు. బీహార్ ఓటర్ల జాబితాల స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ (ఎస్ఐఆర్)కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. 'సర్-ప్రజాస్వామ్యంపై దాడి' అనే భారీ బ్యానర్, ఎస్ఐఆర్‌ని ఆపాలి, ఓటు లూటీ ఆపాలనే ప్లకార్డులను ప్రదర్శించారు.

'ఓటు-బందీ, 'ఓటు కీ చోరీ-ఓటు కీ లూట్ 'ఓటు-బందీ, 'ఓట్ కీ చోరీ-ఓట్ కీ లూట్' అని నినాదాల హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, ఎస్పీ నేత రామ్ గోపాల్ యాదవ్, సిపిఎం ఎంపీలు అమ్రారామ్, శివదాసన్, జాన్ బ్రిట్టాస్, టీఎంసీ ఎంపీలు డెరిక్ ఓ బ్రెయిన్, సాగరికా ఘోష్, డీఎంకే ఎంపీలు కనిమోళి, ఎ. రాజాతో పాటు ఇండియా బ్లాక్ ఎంపీలు పాల్గొన్నారు.

గోదావరి జలాలతో కరువు బలాదూర్!

మొదటి పేజీ తరువాయి

అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. గండికోటను పర్యాటకంగా అభివద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ రూపొందిస్తామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వేర్వేరు పర్యాటక ప్రాజెక్టులకు రూ.500 కోట్ల విలువైన ఒప్పందాలు చేసుకున్నామన్నారు. అనంతరం దీవెన, నాగమ్మ కుటుంబాలను ఆదుకునేందుకు ఔత్సాహికవేత్తలకు బాధ్యతలు అప్పగించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి మంత్రి సవిత, ఎమ్మెల్యేలు సి.ఆదినారాయణరెడ్డి, పుత్తా కృష్ణచైతన్యరెడ్డి, పుట్టా సుధాకర్‌యాదవ్, జమ్మలమడుగు టిడిపి ఇన్‌ఛార్జి సి.భూపేష్‌రెడ్డి, వేలాది మంది కార్యకర్తలు హాజరయ్యారు.ఆ తర్వాత టిడిపి కార్యకర్తలతో చంద్రబాబు సమావేశమయ్యారు.

అన్నదాతా.. ని'బంధనాలు'

మొదటి పేజీ తరువాయి

సాగు భూమి పరిమాణం ఒకేలా ఉంటే, ఆ రైతు కుటుంబంలోని ఆ సభ్యుల్లో పెద్ద వారి బ్యాంకు ఖాతాకు ప్రయోజనం బదిలీ చేయబడుతుంది.

- గరిష్ట హోల్డింగ్ పరిమాణంతో సంబంధం లేకుండా, ప్రతి భూ యజమాని కుటుంబంలో ఒక సాగుదారునికి మాత్రమే ప్రయోజనం అందుతుంది. అయితే వారి మధ్య పరస్పర అవగాహన ఉండాలి. కౌలు రైతులకు
- భూమి యజమానులతో పోలిస్తే కౌలు రైతులకు అదనపు నిబంధనలు విధించారు. 'రైతు భరోసా'లో ఒసి కౌలు రైతులకు సాయం అందించలేదు. అన్నదాతాలో ఒసిలకు కూడా సాయం చేస్తామన్నారు. ఇదొక్కటే కౌలు రైతులకు ఊరట.
- కేంద్రం కౌలు రైతులకు సాయం అందించనందున రాష్ట్ర ప్రభుత్వమే మొత్తం 20 వేలనూ తన బడ్జెట్ నుంచి ఇస్తుంది.
- కౌలు రైతులకు ఖరీఫ్‌లో సాయం ఇవ్వరు. రబీలో పది వేలు, వేసవిలో పది వేలు రెండు కిస్తుల్లో జమ చేస్తారు.
- భూయజమానులకు పది సెంట్ల విస్తీర్ణం ఉండాలని పరిమితి విధించగా, కౌలు రైతులు విధిగా వ్యవసాయ పంటలైతే ఒక ఎకరం, హార్టికల్చర్ పంటలైతే అరెకరం, తమలపాకులైతే పది సెంట్లకు తక్కువ కాకుండా కౌలుకు తీసుకొని ఉండాలి.
- కౌలు రైతులకు తప్పనిసరిగా సిసిఆర్‌సి ఉండాలి. ఇ-పంట పోర్టల్‌లో సాగు నమోదు చేసుకోవాలి. ఇ-కెవైసి తదితర నిబంధనలన్నీ అమలవుతాయి.
- భూమి యజమానితో పాటు ఒక కౌలుదారు/సాగుదారు మాత్రమే ప్రయోజనం పొందుతారు. ఒకే భూమి యజమానికి బహుళ అద్దెదారులు ఉన్న సందర్భంలో, ఆర్థిక ప్రయోజనం అందించడానికి, ఎస్‌టి, ఎస్‌సి, బిసి, ఒసి... ఇలా ప్రాధాన్యత ఇస్తారు.
- షెడ్యూల్డ్ ప్రాంతాలలో, చట్టం ప్రకారం, బహుళ లీజు ఒప్పందాలు కలిగిన భూమి లేని కౌలుదారు మాత్రమే అన్నదాతా కింద ప్రయోజనం పొందేందుకు అర్హులు.
- అన్నదాతా- పిఎంకిసాన్‌కు మినహాయించబడిన వారి భూములను సాగు చేస్తున్న కౌలుదారులు అన్నదాతా ప్రయోజనం పొందేందుకు అర్హులు.
- ఇనాం భూములు/ఎండోమెంట్ భూములను సాగు చేస్తున్న కౌలుదారులకు ఎండోమెంట్ శాఖ/రెవెన్యూ శాఖ వద్ద అందుబాటులో ఉన్న నమోదు చేయబడిన ఆధారాల ప్రకారం ప్రయోజనం కలుగుతుంది.

పెరుగుతున్న మతతత్వ ముప్పు

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వాలు ఏమనుకుంటున్నాయో చెప్పడానికి పరిమితం అయ్యేలా పాలకులు వాటిపై ఒత్తిడి తీసుకువస్తున్నారని చెప్పారు. స్వాతంత్ర్య పోరాటకాలంలో పత్రికా రంగం కీలకపాత్ర పోషించిందని పేర్కొన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రాలు కావాలని ఆందోళన జరుగుతున్న సమయంలోనే ప్రజల భావాలను వ్యక్తం చేయడంలో పత్రికలు ప్రముఖ పాత్ర పోషించాయన్నారు. ప్రాంతీయ భాషల్లో భావాలను ప్రజలకు వివరించడంలో పత్రికలు కీలకపాత్ర పోషించాయని, అది వివిధ సమూహాల మధ్య ఐక్యతకు బాటలువేసిందని చెప్పారు. కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా సమైక్యంగా పోరాడేందుకు దోహదపడిందని అన్నారు.ఎమర్జెన్సీ సమయంలోనూ పత్రికల ద్వారానే జనసమూహానికి సమాచారం అందేదని చెప్పారు. అలాంటి పత్రికా రంగానికి ప్రస్తుతం మతతత్వశక్తుల రూపంలో ప్రమాదం వచ్చిపడిందని వివరించారు. మరోవైపు సోషల్ మీడియాను తిరోగామి శక్తులు చేజిక్కించుకుని ప్రజల్లో విషబీజాలు నాటుతున్నాయని చెప్పారు. దీనివల్ల ప్రజల్లో ఐక్యత దెబ్బతింటోందని వివరించారు. మీడియా రంగంలోకి వచ్చి న్యూస్‌క్లిక్ ఏర్పాటు చేసిన తరువాత పత్రికా రంగం ఎంత ఒత్తిడులకు గురవుతుందో అర్థం చేసుకోగలిగామని, ఇటీవల మోడీ అనుసరిస్తున్న విధానాల ఫలితంగా ఈ ప్రమాదం మరింత తీవ్రమైందని అన్నారు. రాజ్యాంగ వ్యవస్థలను ఉపయోగించుకుని మతోన్మాదశక్తులు ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తున్నాయని, ఇది ప్రమాదకరమైన ధోరణని తెలిపారు. దీనికి వ్యతిరేకంగా పత్రికా స్వేచ్ఛ కోసం పోరాడాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రజల అభిప్రాయాన్ని సంఘటితం చేయడం, భావజాలాన్నీ నవీకరించుకోవడం ద్వారానే ఏదైనా ముందుకు వెళుతుందని పేర్కొన్నారు. అనేక పరిశోధనల వల్ల శాస్త్ర పరిజ్ఞానం పురోగమించడం వల్ల ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందుబాటులోకి వస్తుందన్నారు. దీనిని సక్రమంగా ప్రజలకు చేరవేయడం ప్రజాపత్రికల బాధ్యత అని చెప్పారు. ప్రతితరం కొత్త సవాళ్లను ఎదుర్కొంటుందని, దాన్ని తట్టుకుని ముందుకు వెళితేనే విజయం సాధ్యమవుతుందని ప్రబీర్ పురకాయస్థ వివరించారు. ప్రజాశక్తి చీఫ్ జనరల్ మేనేజర్ వై.అచ్యుతరావు అవార్డు పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రభుత్వ పథకాలకు జీవించివున్న నేతల పేర్లు వాడొద్దు

- మద్రాస్ హైకోర్టు

చెన్నయ్ : ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చే ప్రజా సంక్షేమ పథకాల్లో జీవించి వున్న నేతల పేర్లు వాడొద్దని మద్రాసు హైకోర్టు శుక్రవారం నాడు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. జాతీయ మీడియా కథనాల ప్రకారం..తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 'ఉంగదాన్ స్టాలిన్' పేరిట ఒక పథకాన్ని తీసుకొచ్చింది. దీనికి ముఖ్యమంత్రి స్టాలిన్ పేరు ఉపయోగించడాన్ని సవాలు చేస్తూ అన్నా డిఎంకె నేత, రాజ్యభ సభ్యులు సివి షణ్ముగం వేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంలో కోర్టు ఈ ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే సంక్షేమ పథకాల గురించి ప్రచారం చేసే సమయంలో మాజీ ముఖ్యమంత్రుల చిహ్నాలు, డిఎంకె పార్టీ గుర్తులు, జెండాను ఉపయోగించరాదని పేర్కొంది. అలాగే ఈ వ్యాజ్యంపై రాష్ట్ర ప్రభుత్వం, డిఎంకె పార్టీలు తమ స్పందనలు తెలియజేయాలని ఆదేశాలు ఇచ్చింది.

విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్
VISTAAR FINANCE
నమోదిత కార్యాలయం : ప్లాట్ నెం. 59 మరియు 60-23, 22వ క్రాస్, 29వ మెయిన్ బిటిఎమ్ 2వ స్టేజ్, బెంగళూరు-560076. www.vistaarfinance.com

డిమాండ్ నోటీసు

సెక్యూరిటీజైషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002, సెక్షన్ 13 (2) క్రింద నోటీసు.

మెసర్స్. విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (విఎఫ్ఎస్‌పిఎల్) నుండి ఆస్తిపై రుణం పొందిన కింది రుణగ్రహీతలు మరియు రుణం యొక్క సమాన నెలవాయిదాలు(ఇఎమ్ఐలు) చెల్లించడంలో ...

అకౌంట్ నెం.	రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతల పేరు	లోన్ బకాయి మొత్తం (బకాయిల్ ఫై)	నాటి బకాయి మొత్తం
0175SBM L01345	1. శ్రీ/శ్రీమతి మేకల జల్లాల 2. శ్రీ/శ్రీమతి మేకల నాగేశ్వరి	Rs. 20,46,371.23/-	09-07-2025

తేది : 02.08.2025 ప్రదేశం : మంగళగిరి — అధీకృత అధికారి, విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్.

కెనరా బ్యాంక్ Canara Bank — ప్రాంతీయ కార్యాలయం : విజయవాడ
డోర్ నెం. 54-15-18/6, యలమంచిలి కాంప్లెక్స్ (స్క్వేర్స్) ఎదురుగా, విజయవాడ-520008. ఫోన్: 0866-2468600
ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద REDEMPTION NOTICE
తేది: 29.07.2025, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

యూనియన్ బ్యాంక్ Union Bank of India — అసెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ
43 అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001. E-mail: arb.vijayawada@unionbankofindia.bank
ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారము (SARFAESI ACT) డిమాండ్ నోటీసు
తేది : 21-07-2025, స్థలం : విజయవాడ — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్ IKF FINANCE
హెడ్ ఆఫీసు: 40-1-144, కార్పొరేట్ సెంటర్, ఎం.జి.రోడ్, విజయవాడ-520 010.
Email ID of the Bank: auctions@ikffinapp.com, Phone No.: Ph.No.0866-2474644
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన అనుబంధం-4-ఎ (రూల్ 9(1)కు నియమాలను చూడండి)
ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(1)కు నియమాలతో చదువబడే, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
రిజర్వు ధర: రూ. 3,50,00,000/- ధరావత్తు డిపాజిట్: రూ.35,00,000/-
తేదీ: 01.08.2025, ప్రదేశం: విజయవాడ. — సం/- అధీకృత అధికారి, ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్.

HDFC BANK — We understand your world — హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్
Ref No: HDFC/3382927/SARFA Dated: 07-07-2025
తేది: 01-08-2025 — అధీకృత అధికారి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ తరఫున

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK)
40-5-19/17, 1వ అంతస్తు, సిద్ధార్థ కాలేజ్ బస్టాప్ దగ్గర, మొగల్రాజపురం, విజయవాడ, ఏపీ-520010. ఫోన్: 0866-2474781 / 2481731. సెల్: 7625079119. Email: vijayawada@canfinhomes.com. CIN:L85110KA1987PLC008699
స్థిరాస్తుల అమ్మకం కొరకు ప్రకటన
అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనలకు అధికారిక వెబ్‌సైట్ కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ www.canfinhomes.com వద్ద లభించును. (https://www.canfinhomes.com/searchAuction.aspx) ను రిఫర్ చేయండి. ఈ-వేలంలో పాల్గొనడానికి లింకు కొరకు www.bankauctionwizard.com
తేది: 01-08-2025 ప్రదేశము: విజయవాడ — సం/- అధీకృత అధికారి, కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

"మా ప్రభుత్వం సమగ్ర అనుసంధానం, వేగవంతమైన అభివృద్ధి, మెరుగైన భద్రత మరియు సమగ్ర శ్రేయస్సును సాధించే దిశగా కట్టుబాటుతో, తదుపరి తరం మౌలిక సదుపాయాల నిర్మాణం కోసం నిరంతరంగా చర్యలు తీసుకుంటోంది"

నరేంద్ర మోదీ

5,000+ కోట్ల వ్యయంతో
29 జాతీయ రహదారి ప్రాజెక్టుల శంఖుస్థాపన మరియు జాతికి అంకితం

జాతికి అంకితం

మదనపల్లి నుండి పీలేరు వరకు నాలుగు వరసల రహదారి విస్తరణ
NH-71 ప్రాజెక్టు పొడవు: 56 కి.మీ., ప్రాజెక్టు వ్యయం: రూ. 1994 కోట్లు.

కర్నూల్ నుండి మండ్లెం వరకు నాలుగు వరసల రహదారి విస్తరణ
NH-340C ప్రాజెక్టు పొడవు: 31 కి.మీ., ప్రాజెక్టు వ్యయం: రూ. 858 కోట్లు.

శంఖుస్థాపన

చిలకలూరిపేట నుంచి నెకరికల్లు సెక్షన్ వరకు విస్తరణ
NH-167A ప్రాజెక్టు పొడవు: 38 కి.మీ., ప్రాజెక్టు వ్యయం: రూ.787 కోట్లు.

లాలాచేరువు, ఐ.టి.సి. & వేమగిరి జంక్షన్ల అభివృద్ధి
NH-216A ప్రాజెక్టు పొడవు: 6 కి.మీ., ప్రాజెక్టు వ్యయం: రూ.232 కోట్లు.

నాగులఉప్పలపాడు / గ్రోత్ సెంటర్ మరియు రాజుపాలెం జంక్షన్ల వద్ద అండర్ పాస్‌లు
NH-16 ప్రాజెక్టు పొడవు: 3 కి.మీ., ప్రాజెక్టు వ్యయం: రూ. 93 కోట్లు.

రాజుపాలెం అడ్డ రోడ్డు వద్ద మరియు జోన్నతాలి అడ్డ రోడ్డు వద్ద అండర్ పాస్‌లు
NH-16 ప్రాజెక్టు పొడవు: 2 కి.మీ., ప్రాజెక్టు వ్యయం: రూ. 84 కోట్లు.

నూకాలమ్మ ఆర్చ్ జంక్షన్ వద్ద ఆరు వరుసల అండర్ పాస్, చేపూరు & ఎర్రకోనేరు జంక్షన్ల వద్ద సర్వీస్ రోడ్లు
NH-16 ప్రాజెక్టు పొడవు: 4 కి.మీ., ప్రాజెక్టు వ్యయం: రూ. 70 కోట్లు.

మంగళగిరి బైపాస్ లో మూడు వరుసల ఆర్. ఓ. బి.
NH-16 ప్రాజెక్టు పొడవు: 1 కి.మీ., ప్రాజెక్టు వ్యయం: రూ. 60 కోట్లు.

దివాన్ చెరువు – సిద్ధాంతం విభాగంలో మడికి, చెముదులంక, చొప్పెల్ల, ప్రభుత్వ కళాశాల & రావులపాలెం వద్ద సర్వీస్ రోడ్లు/జంక్షన్ మెరుగుదల మరియు సిద్ధాంతం – గుండుగొలను విభాగంలో పాత టోల్ ప్లాజా & కమ్మ కళ్యాణ మండపం వద్ద సర్వీస్ రోడ్లు/జంక్షన్ నిర్మాణం
NH-216A ప్రాజెక్టు పొడవు: 6 కి.మీ., ప్రాజెక్టు వ్యయం: రూ. 50 కోట్లు.

విజయనగరం – విశాఖపట్నం విభాగం బలోపేతం
NH-26 ప్రాజెక్టు పొడవు: 11 కి.మీ., ప్రాజెక్టు వ్యయం: రూ. 40 కోట్లు.

గుంటూరు బైపాస్ లో మూడు వరుసల ఆర్. ఓ. బి.
NH-16 ప్రాజెక్టు పొడవు: 1 కి.మీ., ప్రాజెక్టు వ్యయం: రూ. 29 కోట్లు.

మదనపల్లి – నాయుడుపేట రోడ్డు మెరుగుదల
NH-71 ప్రాజెక్టు పొడవు: 22 కి.మీ., ప్రాజెక్టు వ్యయం: రూ. 22 కోట్లు.

రాయచోటి వద్ద జాతీయ రహదారి 40 మరియు జాతీయ రహదారి 440 ల లింక్ రోడ్డు
ప్రాజెక్టు పొడవు: 2 కి.మీ., ప్రాజెక్టు వ్యయం: రూ. 17 కోట్లు.

నెల్లూరు పట్టణం విభాగం బలోపేతం
NH-67 ప్రాజెక్టు పొడవు: 9 కి.మీ., ప్రాజెక్టు వ్యయం: రూ. 15 కోట్లు.

చుండి, వోలేటివారిపాలెం, బడేవారిపాలెం, మరియు కందుకూరు పట్టణముల మెరుగుదల
NH-167B ప్రాజెక్టు పొడవు: 12 కి.మీ., ప్రాజెక్టు వ్యయం: రూ. 10 కోట్లు.

గామన్ జంక్షన్ వద్ద ఫ్లైఓవర్
NH-16 ప్రాజెక్టు పొడవు: 3 కి.మీ., ప్రాజెక్టు వ్యయం: రూ. 327 కోట్లు.

చింతూరు నుండి మోటు వరకు విస్తరణ
NH-326 ప్రాజెక్టు పొడవు: 8 కి.మీ., ప్రాజెక్టు వ్యయం: రూ. 98 కోట్లు.

తడా–నెల్లూరు విభాగంలో శ్రీ సిటీ జీరో పాయింట్ మరియు చిల్లకూరు సెంటర్ వద్ద అండర్ పాస్
NH-16 ప్రాజెక్టు పొడవు: 2 కి.మీ., ప్రాజెక్టు వ్యయం: రూ. 91 కోట్లు.

చిన్న తిప్ప సముద్రం గ్రామం వద్ద రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం
NH-71 ప్రాజెక్టు పొడవు: 2 కి.మీ., ప్రాజెక్టు వ్యయం: రూ. 79 కోట్లు.

కదిరి టౌన్ వద్ద ఆర్ ఓ బి నిర్మాణం
NH-42 ప్రాజెక్టు పొడవు: 2 కి.మీ., ప్రాజెక్టు వ్యయం: రూ. 65 కోట్లు.

మాచర్ల, రెంటచింతల మరియు గురజాల టౌన్లలో మెరుగుదల
NH-167AD ప్రాజెక్టు పొడవు: 13 కి.మీ., ప్రాజెక్టు వ్యయం: రూ. 54 కోట్లు.

పెద్దసెట్టిపల్లి గ్రామం నాలుగు వరసల రహదారి
NH-67 ప్రాజెక్టు పొడవు: 2 కి.మీ., ప్రాజెక్టు వ్యయం: రూ. 41 కోట్లు.

కొండపల్లి వద్ద రెండు వరసల ఆర్. ఓ. బి.
NH-30 ప్రాజెక్టు పొడవు: 1 కి.మీ., ప్రాజెక్టు వ్యయం: రూ. 36 కోట్లు.

ముదిగుబ్బ టౌన్ లో మెరుగుదల
NH-42 ప్రాజెక్టు పొడవు: 8 కి.మీ., ప్రాజెక్టు వ్యయం: రూ. 22 కోట్లు.

గూడవల్లి వద్ద చిన్న వంతెన
NH-216 ప్రాజెక్టు పొడవు: 1 కి.మీ., ప్రాజెక్టు వ్యయం: రూ. 18 కోట్లు.

కావలి పట్టణము విభాగం బలపరుచుట మరియు జలదంకి టౌన్ లో మెరుగుదల
NH-167BG ప్రాజెక్టు పొడవు: 6 కి.మీ., ప్రాజెక్టు వ్యయం: రూ. 17 కోట్లు.

సీతారామపురం, చిననాగంపల్లి, కొత్తపల్లి, అయ్యలూరివారి పల్లి, డి.జి.పేట మరియు సి.ఎస్. పురం పట్టణముల మెరుగుదల
NH-167B ప్రాజెక్టు పొడవు: 11 కి.మీ., ప్రాజెక్టు వ్యయం: రూ. 11 కోట్లు.

పామూరు పట్టణము విభాగం మెరుగుదల
NH-167B ప్రాజెక్టు పొడవు: 7 కి.మీ., ప్రాజెక్టు వ్యయం: రూ. 7 కోట్లు.

యెండపల్లి, పెందూరు, యాజిలి, చదలవాడ మరియు మచిలీపట్నం టౌన్ల మెరుగుదల.
NH-216 & NH-65 ప్రాజెక్టు పొడవు: 3 కి.మీ., ప్రాజెక్టు వ్యయం: రూ. 6 కోట్లు.

ప్రయోజనాలు

- తిరుపతి, శ్రీశైలం, కదిరి & కోటప్పకొండ వంటి పుణ్యక్షేత్రాలకు మరియు హార్సీ హిల్స్, తలకోన జలపాతాలు, కొండవీడు కోట & వోడరేవు బీచ్ వంటి పర్యాటక ప్రాంతాలకు మెరుగైన అనుసంధానం.
- శ్రీ సిటీ వంటి ఆర్థిక హబ్లకు, కృష్ణపట్నం పోర్ట్, తిరుపతి విమానాశ్రయం మరియు, ఇతర రైల్వే జంక్షన్లకు నిర్దేశిత మరియు నిరవధిక అనుసంధానం.
- 20కి పైగా ప్రధాన బ్లాక్ స్పాట్లు, మరియు ప్రమాదాలకు గురయ్యే ప్రదేశాలను నిర్మూలించి, రోడ్లను మరింత సురక్షితంగా మార్చడం.
- రహదారి–రైల్వే ప్రమాదాలను నివారించడానికి 5 గ్రేడ్ల వద్ద రైల్వే క్రాసింగ్‌ల నిర్మూలన.
- ప్రక్క రాష్ట్రాలతో స్వేచ్ఛాయుత మరియు నిరవధిక అనుసంధానం. ఇది రవాణా ఖర్చును తగ్గిస్తుంది.
- గిరిజన మరియు గ్రామీణ ప్రాంతాల చివరి మైలు వరకు మెరుగైన అనుసంధానం.
- తిరుపతి, నెల్లూరు, కదిరి, రాయచోటి, కందుకూరు, పామూరు మరియు అనేక ఇతర ముఖ్య నగరములకు రద్దీ ఉపసమనం కలిగించుట.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు
ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
అధ్యక్షతన

శనివారం, 2 ఆగస్టు, 2025 | సా.4.30 గం.లకు
సికె కన్వెన్షన్స్, మంగళగిరి, ఆంధ్రప్రదేశ్

శ్రీ నితిన్ గడ్కరీ
కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల శాఖ మంత్రి
వారి అమృత హస్తాల మీదుగా

వీరి ఘనమైన సమక్షంలో

శ్రీ కింజరాపు రామ్మోహన్ నాయుడు
కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి

శ్రీ అజయ్ తమ్తా
కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల శాఖ సహాయ మంత్రి

శ్రీ హర్ష్ మల్హోత్రా
కేంద్ర కార్పొరేట్ వ్యవహారాలు, రోడ్డు రవాణా మరియు రహదారుల శాఖ సహాయ మంత్రి

డా. చంద్ర శేఖర్ పెమ్మసాని
కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు సమాచార శాఖ సహాయ మంత్రి

శ్రీ భూపతి రాజు శ్రీనివాస వర్మ
కేంద్ర భారీ పరిశ్రమలు మరియు ఉక్కు శాఖ సహాయ మంత్రి

శ్రీ కె. పవన్ కళ్యాణ్
ఉప ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

శ్రీ బి. సి. జనార్ధన్ రెడ్డి
రహదారులు మరియు భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

పార్లమెంటు సభ్యులు

శ్రీ పిల్లి సుభాష్ చంద్ర బోస్ | శ్రీ ఎం. రఘునాథ రెడ్డి | శ్రీ బీదా మస్తాన్ రావు యాదవ్ | శ్రీ గొల్ల బాబురావు | శ్రీ ఆళ్ల అయోధ్య రామి రెడ్డి | శ్రీ ఎర్రం వెంకట సుబ్బా రెడ్డి | శ్రీ పాక వెంకట సత్యనారాయణ | శ్రీ సనా సతీష్ బాబు
డా. గుమ్మా తనుజ రాణి | డా. దగ్గుబాటి పురందేశ్వరి | శ్రీ బి. కె. పార్థసారథి | శ్రీ దగ్గుమళ్ల ప్రసాద్ రావు | శ్రీ మద్దిల గురుమూర్తి | శ్రీ వేమిరెడ్డి ప్రభాకర రెడ్డి | శ్రీ కలిశెట్టి అప్పలనాయుడు | శ్రీ మతుకుమిల్లి శ్రీభరత్
శ్రీ వై. యెస్. అవినాష్ రెడ్డి | శ్రీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు | శ్రీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి | శ్రీ వల్లభనేని బాలశౌరి | శ్రీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ | శ్రీ కేశినేని శివనాథ్ | శ్రీ జి. యం. హరీష్ బాలయోగి | శ్రీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్
డా. సి. యం. రమేష్ | శ్రీ బస్తిపాటి నాగరాజు | డా. బైరెడ్డి శబరి | శ్రీ పి. వి. మిధున్ రెడ్డి

सड़कें ही नहीं, राष्ट्र का निर्माण भी

FOR LIVE STREAMING : www.facebook.com/nitingadkary | https://twitter.com/nitin_gadkari | www.youtube.com/c/NitinGadkariOfficial

CBC 37107/15/0008/2526

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68